ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు,

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, ,Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 299 పేజీలు: 12 వెల: 8.00

# ఇక 3 ప్రాంతీయ జోన్లు

## రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి సమప్రాధాన్యం

## సిఆర్‌డిఎ అధికారులపై వస్తున్న ఫిర్యాదులపై తగిన చర్యలు

## గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తయ్యేలా కృషి

## మీడియాతో సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధి సమాంతర ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థికమంత్రికి వివరించామని, కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని, అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. సీఎంకు వినతులు ఇచ్చేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎవరికీ >>2



శనివారం కొలంబోలో భారీ తుఫాన్‌తో జలమయమైన ప్రధాన రహదారులు

# 3 దేశాల్లో జల కల్లోలం

## శ్రీలంకను ముంచేసిన దిత్వా తుఫాన్


## 132 మంది మృతి, 176 మంది గల్లంతు

## థాయ్‌లాండ్‌లోను పరిస్థితి ఘోరం

## ఇండోనేసియాలో 303కు పెరిగిన మృతులు

**కొలంబో,జకార్తా,బ్యాంకాక్, నవంబరు 29:** ప్రపంచంలోని మూడుదేశాలను ప్రకృతి భీభత్సం సృష్టిస్తోంది. ద్వీపకల్పదేశం అయిన శ్రీలంకలో రోజురోజుకూ మృతులసంఖ్యపెరుగుతోంది. మొత్తం 132 మంది చనిపోగా 176 మందికిపైగా ఆచూకీ గల్లంతయిందని శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే ప్రకటించారు. వీధులన్నీ నదీప్రవాహంలా మారి ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. 15వేలకుపైగా ఇళ్లు దెబ్బతినడంతో 78 వేలమందికిపైగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన షెల్టర్లలో కాలం గడుపుతున్నారు. ప్రకృతి విలయానికి శ్రీలంకలో అపారనష్టం సంభవించడంతో పరిస్థితి రోజురోజుకూ మరింత మారుతున్నందున దేశాధ్యక్షుడు అత్యవసర పరిస్థితిని విధించారు. కుంభవృష్టి వర్షాలు వారం మొత్తం శ్రీలంకను ముంచివేయడంతో జనజీవనం అస్తవ్యస్తం అయిపోయింది. అలాగే ఇండోనేసియాలో కూడా వరదలకు 303 మంది చనిపోగా 279 మంది ఆచూకీ గల్లంతయింది. ఒక్క నార్త్ సుమత్రాలోనే 166 మందిచనిపోయారు. ఇప్పటికీ 143 మంది ఆచూకీ గల్లంతయింది. పశ్చిమసుమత్రలో 90 మంది చని పోగా 85 మంది అదృశ్యం అయ్యారు. ఏస్ ప్రాంతంలోనే 47 మంది >>2

# దక్షిణ కోస్తా, సీమలో భారీ వర్షాలు



తుఫాన్ కదలికలపై వాతావరణశాఖ విడుదల చేసిన సాంకేతిక చిత్రం

## నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలోని శ్రీలంక తీరంలో ఏర్పడిన దిత్వా తుపాను ఉత్తర వాయువ్య దిశగా వేగంగా కదులుతోంది. ప్రస్తుతం త్రికోమలికి వాయువ్యంగా 80 కి.మీలు, పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 330 కి.మీలు, చెన్నైకి దక్షిణంగా 430 కి.మీల దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ప్రభావంతో రాగల 24గంటల్లో దక్షిణ కోస్తాలో నెల్లూరు, రాయలసీమలోని చిత్తూరు, కడప జిల్లాలు ఆకస్మిక వరదల హెచ్చరికలు జారీ చేశారు. తుఫాను ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని, >>2

### సిఎస్ విజయానంద్ పదవీ కాలం

## 3నెలలు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 329,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు పొడిగించారు. అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని >>2

2026 మార్చి నుంచి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్ 2లో

# 'కల్తీనెయ్యి'లో విస్తుబోయే నిజాలు!

## సూత్రధారుల్లో ఏడుగురు టిటిడి అధికారులు

## ఫిర్యాదుదారుడైన జిఎం మురళీకృష్ణ నిందితుడే!

### మాజీ జిఎంలపై, గోశాల మాజీ డైరెక్టర్‌పై కేసులు నమోదు

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగం కేసులో సిబిఐ సిట్ అధికారులు విస్తుబోయే నిజాలు రాబట్టారు. ఇప్పటికే కల్తీనెయ్యి ఉదంతంలో 24మందిని నిందితులుగా చేర్చి ఎఫ్ఐఆర్ చేశారు. వారిలో పదిమందిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు ప్రస్తుతం మరో 11మందిని నిందితులుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సంచలనం కలిగిస్తోంది. టిటిడి అధికారుల్లో రెండురోజుల క్రిందట మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ళ జిఎం సుబ్రమణ్యంను తొలిఅరెస్ట్ చేసిన విషయం విదితమే. ఆయన రిమాండ్ రిపోర్టు ఆధారంగా ఏడుగురు టిటిడి అధికారులు మాజీ జిఎంలు, సీనియర్ ,జూనియర్ అసిస్టెంట్‌లు కల్తీనెయ్యి వ్యవహారంలో కర్త,కర్మ,క్రియగా ఉన్నారనేది తేల్చారు. ఆ మేరకు 2019-24మధ్యకాలంలో టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళ విభాగం,డెయిరీ విభాగంకు సంబంధించి 28వ నిందితుడుగా ఇఒ, మాజీ జిఎం పేరూరు జగదీశ్వర్‌రెడ్డి,29వ నిందితుడుగా పి.వెంకటరామసుబ్రమణ్యం, 30వనిందితుడుగా ఫిర్యాదిదారుడు అయిన పి.మురళీకృష్ణ(2024 సెప్టెంబర్‌లో తిరుపతి పోలీసులకు ఫిర్యాది), తోబాటు ఇలా వరుసగా టిటిడి ఎస్వీగోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, డెయిరీ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ ఎం.మహేందర్, డాక్టర్ వి.వెంకటసుబ్రమణియన్, ఎం.విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ బత్తులసురేంద్రనాథ్, డాక్టర్ కె.జయరాజారావులు నిందితులుగా పేర్కొంది. ఈ అందరినీ రానున్న వారం రోజుల్లో అరెస్ట్ చేసేందుకు కూడా రంగం సిద్ధంచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. **డిసెంబర్ 15కి కేసు క్లైమాక్స్‌కు :** ఈ కేసులో డిసెంబర్ 15కి క్లైమాక్స్‌కు తీసుకురావాలని భావిస్తున్న సిట్ మరింత వేగం పెంచింది. ఇందుకు సంబంధించి నెల్లూరు ఏసిబి కోర్టులో మెమో శనివారం దాఖలు చేయడం సంచలనంగా మారింది. మరీ రానున్నరోజుల్లో జీఎం జగదీశ్వర్‌రెడ్డిని, మురళీకృష్ణ.ఎస్వీగోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డిని అరెస్ట్‌చేసే దాఖలాలు లేకపోలేదు. దేవుని ఖజానాకు గండికొట్టి అప్పనంగా కల్తీకి సహకరించినవారిని ఆ దేవదేవుడే వెలుగులోకి తీసుకువస్తున్నాడనేది భక్తుల వ్యాఖ్యలు. **లోతైన విచారణ దిశగా అడుగులు:** కోట్లాదిమంది భక్తులు నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి వినియోగించారనేది దాదాపు తేల్చేసిన సిట్ అధికారులు బృందం ఆ దిశగా ఇప్పటికే మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని ఆధారాలతో విచారణ చేసింది. అయితే వారినుండి రాబట్టిన సమాచారంతో సిట్ సంతృప్తి చెందలేదనేది ఇప్పుడు గుప్పుమంటోంది. ఈ కల్తీబాగోతంలో కీలకమైన గత టిటిడి బోర్డులోని పెద్దలు, కొనుగోళ్ళకమిటీలో ఉన్న సభ్యులు కూడా ఇప్పుడు కేసులో విచారణ ఎదుర్కోనున్నారనేది మరోవాదన. ఈ కేసులో ఇప్పటికే టిటిడి మార్కెటింగ్ అధికారులను నిందితులుగా చేర్చిన సిట్ బృందం మాజీ లను విచారణ చేయనుందనేది గుప్పుమంటోంది. అసలు నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేసినా ఎందుకు అడ్డుకోలేదనేది తెలియాల్సి సమాచారం. గత టిటిడి మాజీ ఇఒ శ్యామలరావు కూడా కల్తీనెయ్యిపై రసాయనాలు కలిపారనేది పరిశోధనశాల నివేదికలను వెల్లడించారు. 2024జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సర ఫరా జరిగిందని గుర్తించిన అప్పటి టిటిడి ఇఒ ఆ ట్యాంకర్ల నెయ్యి తీసుకో కుండా తిరుమల నుండి వెనక్కుపంపిన విషయం కూడా విదితమే. ఆ ట్యాం కర్లలో నెయ్యికల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు తిప్పిపంపారు. కల్తీ నెయ్యి సరఫరా వెనుక బలమైన కుట్ర, లాభం పొందిందెవరనేది వెలుగుచూడనున్న విషయం.

## కెజిహెచ్‌లో అగ్ని ప్రమాదం

### కార్డియాలజీ విభాగంలో షార్ట్‌సర్క్యూట్

### దగ్ధమైన కంప్యూటర్లు, టేబుళ్లు

**విశాఖపట్నం , నవంబరు 29 ప్రభాతవార్త :** కేజిహెచ్ కార్డియాలజీ విభాగం క్రిందఅంతస్తులో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. తక్షణమే అధికారులు రోగులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొని ఏసీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని వారు ప్రాథమిక అంచనాకి వచ్చారు. ఉదయం సుమారు 9.30 గంటల ప్రాంతంలో కార్డియాలజీ డిపార్టుమెంట్‌లో డేటా ఎంట్రీ గది నందు మంటలు వచ్చాయి. అక్కడ ఉన్న సిబ్బంది అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ఘటనలో ఒక ఏసీ రెండు కంప్యూటర్లు పూర్తిగా దగ్ధమైయ్యాయి. ఈ తరుణంలో అక్కడ చికిత్స పొందుతున్న 43మంది రోగులను వేరే వార్డులలోకి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. వరుస సంఘటనలపై రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపధ్యంలో కార్డియాలజీలో అగ్ని ప్రమాదం జరగడంతో రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అక్కడకి చేరుకొని పరిస్థితిని సమీక్షించి రోగులకు ధైర్యం చెప్పారు.





### మంచుతెరలో రెండు కార్లు ఢీ

# ఐదుగురు దుర్మరణం

### మృతులంతా ఒకే కుటుంబ వాసులు, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**కర్నూలు , నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ గ్రామ మలుపు వద్ద మరో భయంకర రోడ్డు ప్రమాదం సంభవించింది. తెల్లవారుజాము జరిగిన ఈ హృదయ విదారక ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరధిలోని కోటికల్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహోసహాళి చెందిన వెంకటేష్ (76) మీనాక్షి (32) సతీష్ (34) బనిత్ (5), రుత్విక్ (4)గా గుర్తించారు. చిక్కహోసహాళి చెందిన ఏడుగురు. కారులో మంత్రాలయం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. మృతుల వివరాలను తెలుసుకున్నారు.



30-11pg2exHMNWJQE_30-11pg2exHMNWJQE.qxd 11/30/2025 12:32 AM Page 1





శనివారం శ్రీలంకలో వరదబాధితులను పడవలో తరలిస్తున్న దృశ్యం

# 3 దేశాల్లో జల కల్లోలం

>> చనిపోయారు. 51 మంది ఆచూకీ తెలియడంలేదని ప్రభుత్వమే నేరుగాప్రకటించింది. ఇదిలా ఉంటే థాయిలాండ్‌లోకూడా 150మందికిపైగా చనిపోయారు. ఎనిమిది దక్షిణాది ప్రాదేశికాల్లో కూడా వరదల భీభత్సం పరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. సోంఘ్క్లా ప్రాంతంలోనే 110 మందికిపైగా చనిపోయినట్లు అదికారులు వెల్లడించారు. ఇప్పటివరకూ వరదల పీడితప్రాంతాల్లో 3.54 మిలియన్ల ప్రజానీకం దెబ్బతిన్నారని, నీటిప్రవాహాలు చాలాప్రాంతాల్లో తగ్గినప్పటికీ రాకపోకలు, విద్యుత్ సరఫరాలు నేటికీ పునరుద్ధరణ కాలేదు. గతంలో కూడా 2017లో ఏర్పడిన ప్రకృతి విలయానికి 200 మందికిపైగా చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

**చెన్నై ఎయిర్‌పోర్టులో విమానాలరద్దు:** శ్రీలంకలో ఏర్పడిన ధిత్వ తుపాను భీభత్సం ప్రభావం దక్షిణభారత్‌ను తాకింది. శ్రీలంక దిత్వ రానురాను తమిళనాడు కోస్తాదిశగా మారుతున్నట్లు గుర్తించిన అధికారులు అప్రమత్తం అయ్యారు. వాతావరణపరిస్థితులు అనుకూలించకపోవడంతో 54 విమానాలను చెన్నై ఎయిర్‌పోర్టు అధికారులు రద్దుచేసారు. శ్రీలంక పరిస్థితిని పరిశీలించిన భారత్ మానవతా సాయం అందించింది. నౌకద్వారా మొత్తంనిత్యావసరాలను సరఫరాచేసింది. ఇలాంటి విపత్కరపరిస్థితిలో శ్రీలంకకు తమవంతుగా చేయూతనిస్తామని,ఆపత్‌సమయంలో ద్వీపదేశానికి అండగా నిలుస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. **శ్రీలంకలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన సర్కారు:** శ్రీలంకలో మరోసారి అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. గతంలో ఆర్థిక మాంద్యం కారణంగా ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. తాజాగా దిత్వా తుఫాన్ కారణంగా అత్యవసర పరిస్థితిని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో దేశంలో అత్యవసర పరిస్థితిని శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమంతటా అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాన్ 123 మందికిపైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత్ తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీచాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతోమంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం (డిఎంసి) శనివారం ఓ ప్రకటనలో పలువిషయాలు వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయని తెలిపింది. 43వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డిఎంసి జనరల్ డైరెక్టర్ సంపంత్ తెలిపారు. పోలీసులు, అధికారులు రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందల మందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డిఎంసి జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.



శనివారం శ్రీలంకలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఆపత్కాల బృందాలు

## దిత్వా తుఫాను నేపథ్యంలో హోం మంత్రి అనిత సమీక్ష

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాను కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు



దిత్వా తుఫాను తాజా పరిస్థితులపై అధికారులను ఆరా తీస్తున్న హోంమంత్రి అనిత

జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## దేశానికే ఓ దిక్సూచి సంజీవని ప్రాజెక్టు

### ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి వంటిదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.మెడికల్ కాలేజీలను పీపీపీ పద్దతిన చేపడుతున్నా, పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు.కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## 3నెలలు పొడిగింపు

>> మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పోడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. వివాదాలకు తావులేని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ గుర్తింపు పొందారు.

## 2026 మార్చి నుంచి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలలు (మార్చి 28, 2026) పొడిగిస్తూ ఉత్తర్వులు ఏపీ సర్కార్.జారీ చేసింది,ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం. పదిమంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 సిఎస్ విజయానంద్ జారీ చేశారు.

### కేబినెట్‌లో తప్పుడు ప్రెజెంటేషన్

## మున్సిపల్ సెక్షన్ అధికారి సస్పెన్షన్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రిమండలి సమావేశానికి తప్పుడు సమాచారమిచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖసెక్షన్ ఆఫీసర్ కె.విజయ్‌కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. శుక్రవారం నాటి క్యాబినెట్ ఎజెండాలో నగరాలు,పట్టణాల్లో హోర్డింగ్‌ల ప్రదర్శనకు లైసెన్సులు తప్పనిసరి చేస్తూ సవరించిన నిబంధనలు చర్చకు రావాలి. ఇందుకు బదులుగా సెక్షన్ ఆఫీసర్ నిర్లక్ష్యం,భాధ్యతారాహిత్యం కారణంగా మరో ప్రెజెంటేషన్ వచ్చింది.దీనిపై సిఎంతో పాటు మంత్రుల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తప్పు జరిగిన విషయాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు సవరించిన నిబంధనల వివరాలను అప్పటికప్పుడు మళ్ళీ మంత్రిమండలి ముందు పెట్టి ఆమోదం పొందారు. విజయ్‌కుమార్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి, విధుల్లోంచి సస్పెండ్ చేస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఆదేశాలిచ్చారు.

## శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు పర్యాటకులను రప్పించేందుకు మంత్రి లోకేష్ చర్యలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంకలో దిత్వాతుపాను ప్రభావంతో చిక్కుకున్న తెలుగు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమను భారత్‌కు తీసుకురావాలంటూ ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడు రోజుల పర్యటన నిమిత్తం 25 మంది తెలుగు ప్రజలు శ్రీలంక వెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏపీ ప్రజలు లోకేశ్‌కు తెలిపారు. దీంతో కొలంబోలో చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్ కు రప్పించేందుకు విద్య, ఐటీ శాఖ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణ సమన్వయం చేసి, చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా, త్వరితగతిన స్వదేశానికి చేరు కునేలా చర్యలు తీసుకోవాలని తన కార్యాలయానికి స్పష్టం చేశారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ నుంచి 25 మంది బృందం కొలంబో వెళ్లింది. వెంటనే స్పందించిన లోకేశ్ చర్యలు చేపట్టారు.

## విజయవాడ నుంచే త్వరలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ రైల్వే శాఖ వందే భారత్ ట్రైన్ స్లీపర్ వెర్షన్‌ను విజయవాడలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టబోతుంది. ట్రయల్స్ అనంతరం సీట్లు, బోగీలకు సంబంధించి పలు మార్పులను చేశారు. ఈ రైళ్ల విజయవాడ డివిజన్ మీదుగా నడిపేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ముందుగా రద్దీ ఎక్కువగా ఉండే విజయవాడ సికింద్రాబాద్, విజయవాడ విశాఖకు తొలి రైళ్లు నడపనున్నారు. అన్నీ అనుకూలిస్తే డిసెంబర్‌లో ప్రారంభించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. చెన్నై సెంట్రల్ విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ (నంబరు 20677/20678) రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. త్వరలో ఈ సర్వీసు మొదలుకానుంది. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే వందే భారత్ రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 12.10కి చేరుతోంది. పొడిగించిన సర్వీసు 11.45 గంటలకు విజయవాడకు చేరుకొని, అక్కడి నుంచి 11.50కి బయల్దేరి మధ్యాహ్నం 12.25కుగుడివాడ, 1.30కి భీమవరం, 2.10కి నరసాపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.50 గంటలకు నరసాపురంలో బయలుదేరి 3.20కి భీమవరం, 4.10కి గుడివాడ, 4.50కి విజయవాడకు చేరుతుంది.



శనివారం ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# ఇక 3 ప్రాంతీయ జోన్లు

>>ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబుఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. అమరావతి నగర విస్తరణకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతోంది. దీని కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలనుంచి భూసమీ కరణ చేసింది. తొలిదశలో 29 గ్రామాల నుంచి భూమిని సమీకరించగా తాజాగా మరో సారి ప్రభు త్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి అమరావతికి దగ్గరగా ఉన్న 7 గ్రామాల పరిధిలో భూసమీకరణకు ప్రణాళిక రూపొందించింది. మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించ నుంది.రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధా నమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంత ర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్, రైల్వేలైన్ నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తరదక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్‌రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి. అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందు బాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపా రవేత్తలు ముందు కొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతోంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం

## సాంకేతిక లోపం వల్ల మొరాయించిన ఇండిగో విమానం




**రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** రేణిగుంట విమానాశ్రయం నుండి మధ్యాహ్నం 11.45 నిమిషాలకు హైదరాబాద్ వెళ్లవలసిన ఇండిగో విమానం శనివారం సాంకేతిక లోపం వల్ల మోరాయించడంతో టేక్ ఆఫ్ కాలేదు. హైదరాబాద్ నుండి మధ్యాహ్నం ఇండిగో విమానం రేణిగుంటకు చేరుకుంది. తిరిగి 179 మంది ప్రయాణికులను ఎక్కించుకొని టేక్ ఆఫ్ అవుతున్న సమయంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో రన్వేపై దాదాపు గంటలపాటు ఉండిపోయింది. సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని టేక్ ఆఫ్ చేయలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. మరోసారి రన్వపై ప్రయాణించి వెనుకకు వచ్చినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని విమానాశ్రయ అధికారులు ధ్రువీకరించలేదు. రాత్రి వరకు విమానం ఎయిర్పోర్ట్ లోనే ఉంది. విమానంలో వెళ్లాల్సిన ప్రయాణికులను ఇండిగో విమానయాన సంస్థ బొంబాయి నుంచి విమానాన్ని పిలిపించి కొంతమంది ప్రయాణికులను అందులో గమ్యస్థానాలకు చేర్చే ప్రయత్నాలు చేశారు. మరి కొంతమంది ప్రయాణికులు విమాన టికెట్లను రద్దు చేసుకొని వేరే విమానాల్లో వెళ్లారు. ఈ మధ్యకాలంలో తరచూ ఇండిగో విమానాల్లో సాంకేతిక లోపాలు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు భయాందోళనలు వ్యక్త పరుస్తున్నారు.

### నందిగం రాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

## సొమ్ము వసూలులో ఆమెది కీలక పాత్ర

### ముందస్తు బెయిలు ఇచ్చేందుకు నిరాకరణ

### మిగిలిన నిందితులకు షరతులతో బెయిలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** హర్షిత పాఠశాల ఏర్పాటు పేరుతో రూ.కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యవహారంలో నందిగం రాణికి ముందస్తు బెయిలివ్వడానికి హైకోర్టు నిరాకరించింది. నిందితులు దర్యాప్తునకు అడ్డంకులు సృష్టించి సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని పేర్కొంది. ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయని ఆ నేరాలతో దేశ ఆర్థిక స్థిరత్వానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని వెల్లడించింది. సొమ్ము వసూలులో నందిగం రాణి కీలకపాత్ర పోషించారనే ఆరోపణలున్నాందున ఆమెకు ముందస్తు బెయిలు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో నిందితులుగా ఉన్న నందిగం లక్ష్మిహర్షిత,గవిర్ని కృష్ణారావు,గవిర్ని రమేష్,గవిర్ని సురేష్,గవిర్ని యజ్ఞవల్లికి షరతులతో కూడిన ముందస్థు బెయిలిచ్చింది. ఒక్కొక్కరు రూ.2 లక్షల చొప్పున మూడు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అభియోగపత్రం దాఖలు చేసే వరకు నిందితులు ప్రతి శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఎస్‌హెచ్‌వో ముందు హాజరుకావాలని,సాక్షులను బెదిరించడం,ప్రలోభాలకు గురిచేయడానికి వీల్లేదంది.దర్యాప్తు అధికారి వద్ద పాస్‌పోర్టును జమచేయాలని,పాస్‌పోర్టు లేకపోతే ఆ మేరకు అఫిడవిట్ ఇవ్వాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. పాఠశాల ఏర్పాటు పేరుతో అధిక వడ్డీ చెల్లిస్తామని, లాభాల్లో వాటా ఇస్తామని ఆశ చూపి ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడిలో శ్రీ హర్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ జూనియర్ కళాశాల చైర్‌పర్సన్ నందిగం రాణి,ఆమె భర్త పలువురి నుంచి రూ.33 కోట్లకు పైగా వసూలు చేసి మోసగించారని కొర్రపాటి చంద్రశేఖర్ మంగళగిరి సీఐడీకి ఫిర్యాదు చేశారు. హర్షిత ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో భారీగా డిపాజిట్లు సేకరించారన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అధికారులు రాణితో పాటు ఆమె భర్త ధర్మరాజు,కుమార్తె లక్ష్మీ హర్షిత,ఆమె తండ్రి గవిర్ని కృష్ణారావు సోదరులు రమేష్,సురేష్,వదిన యజ్ఞవల్లిపై గతేడాది ఆగస్టులో ఏపీ డిపాజిటర్ల చట్టంతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నందిగం రాణి,తదితరులు హైకోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్ వేశారు. సీఐడీ తరపున సహాయ పీపీ నీలోత్పల్ వాదనలు వినిపిస్తూ నిందితుల కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమని బెయిలిస్తే దర్యాప్తునకు సహకరించరని చెప్పారు.ఫిర్యాదుదారుడు కొర్రపాటి చంద్రశేఖర్ తరపున న్యాయవాదులు ఉన్నం అఖిల్ చౌదరి, దండ్లమూడి రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ, నందిగం రాణి, ఆమె భర్త,కుటుంబ సభ్యులు ప్రజల ననుంచి రూ.33 కోట్లు వసూలు చేశారన్నారు. దర్యాప్తునకు సహకరించకుండా పోలీసులను అడ్డుకునేందుకు రాణి పాఠశాల విద్యార్థులను వినియోగించకునే స్థాయికి వెళ్ళారన్నారు. నేరతీవ్రతను దృష్టిలో పెట్టుకొని బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలని కోరారు. ఇటీవల జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేసిన న్యాయమూర్తి ఇటీవల నిర్ణయాన్ని ప్రకటించారు. నేరారోపణల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాణికి బెయిలివ్వడానికి నిరాకరించారు.

## వారం - వర్జ్యం

**30-11-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**మార్గశిరమాసం, దక్షిణాయణం**
**శరద్ ఋతువు, శుక్లపక్షం**
దశమి రా.9.29
ఉత్తరాభాద్ర రా.1.11, అనూరాధ కార్తె
వర్జ్యం : రా.2.24-తె.5.10
దు.సా.4.00-4.45
శుభసమయం: ఉ.6.30-7.30, సా.7.15-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం:** తండ్రి తరపు నుండి ఆస్తి లాభం పొందుతారు. కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి.శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**వృషభం:** వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ఆటంకాలు తొలగుతాయి.

**మిథునం:** ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆర్థికపరమైన సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు.అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** మిమ్మల్ని మాయమాటలతో మోసగించాలనుకునే వారు భంగపడతారు, సహనాన్ని, ఓర్పును కలిగి ఉండండి.

**సింహం:** ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. ముఖానికి చిరునవ్వు ఇచ్చిన అందం చికాకు ఇవ్వదు.

**కన్య :** సాంప్రదాయ కార్యక్రమాలను ఉపసాగిస్తారు. అర్థం లేని రాజకీయాలు చోటు చేసుకుంటాయి. పని ఒత్తిడి పెరుగుతుంది.

**తుల :** విరుద్ధమైన ఆలోచనలు మానసిక సంతోషానికి గురి చేస్తాయి. వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి.

**వృశ్చికం:** ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఏర్పడినా అధిగమిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** మీరు చేసే ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. వివాదాలు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కుంభం:** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** సభలు, సమావేశాలు నిర్వహిస్తారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు

## రాజధాని రైతుల లేఖ

**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** రాజధానికి భూములు ఇచ్చిన తమకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన మూలధనంపై పన్ను మినహాయింపును పొడిగించాలని రాజధాని రైతులు కోరుతున్నారు. ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం భూములు ఇచ్చిన రైతులకు సిఆర్డీఏ అభివృద్ధి చేసి తిరిగి ఇచ్చిన ప్లాట్లను అమ్ముకునే సమయంలో వచ్చే మూలధనంపై పన్ను భారం పడకుండా 2017లో కేంద్ర ప్రభుత్వం రెండేళ్ళపాటు మినహాయింపు లభించింది. వైకాపా ప్రభుత్వం రైతుల ప్లాట్ల కేటాయింపులో ఆలస్యం చేయడం,అభివృద్ధి పనులు నిల్చిపోవడంతో ప్లాట్లు పొందని రైతులు మూలధన పన్ను మినహాయింపును వినియోగించుకోలేక పోయారు. ఈ నేపథ్యంలో ఆ రాయితీని మరో 3 సంవత్సరాల పాటు కొనసాగించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు నిన్న ఆమె అమరావతి పర్యటన సందర్భంగా రైతులు లేఖ అందించారు.

## మంత్రి సంధ్యారాణి అనధికార పిఎ సతీష్ తొలగింపు

### ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించిన సిఎంఓ

**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** గిరిజనసంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అనధికార పీఎ సతీష్ ఓ మహిళను వేధించారనే ఆరోపణలు రావడంతో అతడిని తక్షణమే విధుల్లోంచి తొలగించాలని ముఖ్యమంత్రి కార్యాలయం(సిఎంఓ) ఆదేశించింది. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ భాధ్యతల్లో కొనసాగేందుకు వీల్లేదని పేర్కొంది. అలాగే అతనిపై కేసు నమోదు చేయాలని కూడా ఆదేశించింది. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరుకు చెందిన ఓ మహిళ సతీష్ తనను వేధిస్తున్నారని ఆరోపించడంతో సిఎంఓ తీవ్రంగా స్పందించింది. మరోవైపు, ఆ మహిళ ఆరోపణలు ఎంత వరకు వాస్తవమనేది కూడా విచారణ జరపాలని, వాటిలో వాస్తవం లేకపోతే ఆమె పైనా చర్యలు తీసుకోవాలని సీఎంఓ ఆదేశించింది.

# దక్షిణ కోస్తా, సీమలో భారీ వర్షాలు

>> అందువలన ముందస్తుగా అప్రమత్తం చేస్తున్నట్లుఅమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా తుపాను ప్రభావం చూపే అవకాశమున్న ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని ఈ సందర్భంగా వెల్లడించింది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని అన్ని ఓడరేవుల్లో 2వ నంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈనెల 30వ తేదీన ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ రోజు మధ్యాహ్నం నుంచి కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 50 కి.మీల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. దిత్వా తుపాను శ్రీలంకలో బీభత్సం సృష్టిస్తోంది. దీని ప్రభావంతో అక్కడ భారీ నుంచి అత్యంత భారీవర్షాలు కురుస్తున్నాయి. తుపాను శుక్రవారం సాయంత్రానికి ట్రింకోమాలి(శ్రీలంక)కి 40 కి.మీ., బట్టికాలోవా (శ్రీలంక)కు 140 కిలోమీటర్లు, కరైకల్ (భారత్)కు 270, పుదుచ్చేరికి 380, చెన్నైకి 490 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ఉత్తరవాయవ్య దిశగా కదులుతూ శనివారం అర్ధరాత్రి నాటికి లేదా ఆదివారం తెల్లవారుజాములోపు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా (ఏపీ) తీరాలను సమీపించే అవకాశముంది.తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అంతేకాకుండా ఆయా జిల్లాల్లో సైతం 20సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

30-11Pg3exHMNWJQET_30-11Pg3exHMNWJQET.qxd 11/30/2025 12:35 AM Page 1





## నేరచరితులపై పిడి యాక్టు

**తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు**

**తిరువతి,నవంబర్29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాను డ్రగ్స్,గంజాయి రహితంగా తీర్చిదిద్దడంలో భాగంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పనితీరు సాగిస్తున్నారు. జిల్లాలో పలు రకాల నేరాలకు పాల్పడిన వారిపై పిడియాక్టు క్రింద కేసులు నమోదు చేస్తున్నారు. వారిపై మరింత కఠినంగా నిఘా ఉంటుందని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహర చారి తెలిపారు. శనివారం ఆరుమందిపై పిడియాక్టు కేసు వివరాలు వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ నేరాలకు వరుసగా పాల్పడుతున్న తిరుచానూరు, శ్రీకాళహస్తిటౌన్, తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను పరిశీలించి నిందితుల నేరచరిత్రను పరగణనలోనికి తీసుకుని పిఐటి-ఎన్‌డిపిఎస్,పిడి యాక్టు అమలు చేయడం జరిగిందన్నారు. వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. శ్రీకాళహస్తి శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కరణి సాయికుమార్అనే స్పార్కిల్‌సాయి, బృందమ్మకాలనీకి చెందిన చెరుకుర్తి వంశీ, విఎంపల్లికి చెందిన వైపూరి వేణుగోపాల్, పి.పరంధాము, తిరుపతి పద్మావతిపురంకు చెందిన హరి, తడకు చెందిన ఎన్.మురళిలపై ఈ పిడి యాక్టు నమోదైంది.

## సైన్స్‌ఫేర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మల స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డిమెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్ , క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్‌ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ అభినందించారు.

## ఇ స్టాంప్ కుంభకోణంపై పిల్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇ స్టాంప్ కుంభకోణంపై పిల్‌ను విచారణకుహైకోర్టు స్వీకరించింది.ఈ కేసులో హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం అమిలినేని సురేంద్రబాబు ఇ'స్కాంచేశారంటూ పిల్ హైకోర్టులో దాఖలైంది ఈకేసును సీబీఐకి అప్పగించాలంటూ ఫిర్యాది దారులు దాఖలు చేసిన పిల్‌లో కోరారు,

ఈ క్రమంలో విచారణకు హాజరైన ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేస్తామని వెల్లడి పిల్ దాఖలు చేసిన అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య పిటిషనర్ తరఫున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

## కర్లంలో స్క్రబ్ వైరస్‌తో మహిళ మృతి

**భయాందోళనలో మండల ప్రజలు**

**చీపురుపల్లి (విజయనగరం) నవంబర్ 29 ప్రభాతవార్త** విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో రాష్ట్రంలో సంచలనం రేపుతున్న స్క్రబ్ టైపస్ వైరస్ గురై చందక రాజేశ్వరి 36 అనే మహిళ రెండు రోజుల క్రితం మృతి చెందడంతో చీపురుపల్లి మండలంలో పలు ప్రాంతవాసులు ఆందోళన గురవుతున్నారు. మృతురాలి భర్త కథనం మేరకుక కర్లాం గ్రామానికి చెందిన చందక రాజేశ్వరి మెడ పైన ఇటీవల ఓ పురుగు కొట్టడంతో ఆ భాగంలో దురద ఏర్పడడంతో ఆ ప్రాంతంలో చేతితో గోకారు, అనంతరం ఆమెకు జ్వరం రావడంతో చీపురుపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు అందజేశారు, స్థానిక వైద్యులు టైఫాయిడ్ జ్వరముగా భావించి వైద్యం అందజేసినప్పటికీ జ్వరం తగ్గిన తర్వాత వాంతులు ప్రారంభమయ్యాయి, తరువాత అదే ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందజేసినప్పటికీ ఆమెకు నయం కాకపోగా ఆయాసం ప్రారంభం కావడంతో స్థానిక ప్రైవేటు వైద్యుల సలహా మేరకు విజయనగరంలోని కశ్వి ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స పొందుతున్న ఆమెకు ఇటీవల ఏవైనా పురుగులు కరిసాయని ప్రశ్నించారన్నారు.

# రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి

**రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో సిఎస్ విజయానంద్ టెలికాన్ఫరెన్స్**

**విజయవాడ,29 నవంబరు, ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ కారణంగా పంట నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులకు సూచించారు. బాపట్ల,పల్నాడు, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య,శ్రీసత్య సాయి,నెల్లూరు, బాపట్ల,ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రం లోనికి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అదే విధంగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండే విధంగా విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్ ద్వారా తుఫాను సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు ద్వారా తెలియజేయాలని చెప్పారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. శిధిలా వస్థలో ఉండే ఇళ్ళల్లోని వారిని గుర్తించి ముందుగానే సురక్షి త ప్రాంతాలకు తరలిం చాలని అన్నారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి తగిన ముందుస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుఫాను వల్ల ఎక్కడైనా చెట్లు విరిగితే వెంటనే తొలగించడం, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్తు అంతరా యం జరిగితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షి తంగా ఉండేలా ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని సూచించారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు,హోర్డింగ్స్ వద్ద ఉండకుండా ముందుస్తు హెచ్చరికలు జారీ చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీ రావు, అమరావతి భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా, ఎన్డిఆర్ఎఫ్ డైరెక్టర్,జలవనరులు, రక్షి త మంచినీటి సరఫరా శాఖల ఇఎన్సిలు, ఎస్పిడ 'సిఎల్, సిపిడిసిఎల్

## పరకామణి చోరీ కేసు లబ్ధి యవ్వారం ఎందరి మెడకో?

**- టిటిడి, పోలీస్, విజిలెన్స్ వర్గాల్లో అంతర్మథనం**

**తిరుపతి,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం ఇప్పుడు తుదిదశలో ఎవరికి గుదిబండగా మారనుందనే ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్,గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి కేసును లోక్అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్ల రూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వర స్వామికివిరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి ఇప్పుడు సిఐడి వివరాలు రాబట్టింది. అయితే 2023లో తిరుమలలో విజిలెన్స్ విభాగం కూడా అప్పటి చోరీ కేసు సిసిపుటేజీలు మాయం చేశారనేది ఇప్పుడు గుప్పుమంటోంది. అంతేగాక ఇప్పటికే మాజీ ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని,మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని, మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్‌ను, మాజీ విజిఒ గిరిధర్‌ను సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ లోతైన విచారణ చేసి వివరాలు రాబట్టారు. నిందితుడు రవికుమార్‌ను విచారణ చేసి కీలక సమాచారం సేకరించారు. ఈ నేపథ్యంలో తిరుమల మాజీ పోలీసు అధికారులను కూడా విచారణ చేసిన సిఐడి డిసెంబర్ 2వతేదీ హైకోర్టుకు నివేదించే నివేదికల తరువాత ఎలాంటి ఆదేశాలు వెలువడనుందనేది సర్వత్రా సంచనం కలిగిస్తోంది. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. నిజంగా దేవుని సొమ్ము కాజేసిన రవికుమార్‌కు చట్టప్రకారం శిక్షించాల్సిన పోలీసులు వత్తాసు పలికిన టిటిడి వర్గాలు, అధికారులపై వేటు తప్పదనేది తెలుస్తోంది.

పలురకాలుగా విభిన్న వాదనలు వినిపించిన ప్రముఖులు వారి పాత్ర తేల్చేసేందుకు సిఐడి హైకోర్టు ఆదేశాల తరువాత ఎంతవరకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కాలమే నిర్ణయించనుంది.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టండి

**- మానవ హక్కుల కమిషన్**

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల స్లీపరు బస్సులు ఎక్కువగా వరుస ప్రమాదాలకు గురవుతున్నాయి.దాంతో భారీగా ప్రయాణికులు మరణిస్తున్నారు.కొన్ని ఘటనల్లో ఒకే కుటంబానికి చెందిన అక్కచెల్లుళ్లు, మొత్తం కుటుంబ సభ్యులు,ముక్కపచ్చలారని బిడ్డలను దిక్కులేని వారిని చేస్తూ ప్రమాదాల్లో మరణించారు.హృదయ విధారకమైన ఈ ప్రమాదాల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్పందించింది.ఇష్టానుసారంగా బస్సులకు మార్పులు, చేర్పులు చేసి నడపడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అత్యవసర ద్వారాలు మూసివేయడం, తనిఖీలు చేయకపోవడం, అగ్నిప్రమాదం నియంత్రించే పరికరాలు లేకుండా నడవడం వల్లే బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫిర్యాదులను కమీషన్ అందుకంది. దీంతో ఇటువంటి బస్సులను వెంటనే పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసిన మానవ హక్కుల కమిషన్.

## ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి ట్రాన్స్‌కో డిఇఇ నుంచి రూ.34.66 లక్షలు దోచుకున్న సైబర్ నేరగాళ్లు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి విజయవాడ నగర శివారులకు చెందిన ఓ ప్రభుత్వ అధికారిని సైబర్ నేరగాళ్లు బెదిరించి రూ. 34.65 లక్షలు కాజేశారు. ఎనికేపాడుకు చెందిన ట్రాన్స్‌కో డీఈఈ విషయంలో జరిగిన ఈ ఘటన నగరంలో సంచలనం సృష్టిస్తుంది.పోలీసులు వర్గాలు అందించిన వివరాలను అనుసరించి బాధితుడు విజయవాడ గుణదలలోని విద్యుత్ సౌధలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డీఈఈ)గా పని చేస్తున్నారు. ఈ నెల 20న ఆయనకు ఒక ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తులు తాము ఖఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ఖి అధికారులమని పరిచయం చేసుకున్నారు.మీ పేరుతో ఉన్న సిమ్ కార్డు నుంచి యువతులు, మహిళల నగ్న చిత్రాలు వెళ్లాయి. దీనిపై బెంగళూరులో 18 మంది ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది. మీరు అర్జంటుగా రెండు గంటల్లో బెంగళూరు రావాలిఖి అని హుకుం జారీ చేశారు. భయంకరమైన కట్టుకథలు: ఈ మాటలతో డీఈఈ కంగారుపడ్డారు. ఇదే అదనుగా నేరగాళ్ల కథను రక్తి కట్టించారు. మీ ఆధార్ నంబరును పరిశీలిస్తే, ముంబయిలో మానవ అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులు ఉన్నట్లు తేలింది అని బాంబు పేల్చారు. కెనరా బ్యాంకులో మీ పేరుతో ఉన్న ఖాతాలో రూ. 3 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ డబ్బుతో ఫిలిప్పైన్స్, కంబోడియా, మయన్మార్ దేశాలకు విమాన టిక్కెట్లు బుక్ అయ్యాయి. రూ. 600 కోట్ల భారీ కుంభకోణంలో మీరు ఇరుక్కున్నారు. ఇందులో బడా నాయకులు, బ్యాంకు మేనేజర్ల పాత్ర ఉంది. ఇప్పటికే అరెస్టయిన సదాఖాన్ అనే నేరస్తుడితో మీకు సంబంధాలున్నాయిఖి అంటూ హడలెత్తించారు. సుప్రీంకోర్టు పేరుతో గ్యాగ్ ఆర్డర్: బాధితుడు ఎవరినీ సంప్రదించకుండా ఉండేందుకు నేరగాళ్లు పక్కా ప్లాన్ వేశారు. ఈ నెల 20 నుంచి 23 వరకు నిత్యం డీఈఈతో మాట్లాడుతూనే ఉన్నారు. ప్రతి రెండు గంటలకు తమకు అప్‌డేట్ ఇవ్వాలని ఆదేశించారు. 24న ఫోన్ చేసి కేసు సీబీఐకి బదిలీ అయ్యింది. అరెస్టు వారెంట్ కూడా వచ్చేసిందిఖి అని చెప్పారు. ఖిఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఈ విషయం మీ కుటుంబ సభ్యులకు గానీ, మిత్రులకు గానీ చెబితే సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా పడుతుందిఖి అని తీవ్రంగా భయపెట్టారు. అప్పు చేయించి మరీ దోపిడీ: బాధితుడు పూర్తిగా లొంగిపోయాక అసలు విషయం బయటపెట్టారు. ఖమీ ఖాతాలో జరిగిన రూ. 3 కోట్ల లావాదేవీల్లో పది శాతం, అంటే రూ. 30 లక్షలు వెంటనే డిపాజిట్ చేయాలి. విచారణ పూర్తయ్యాక తిరిగి ఇచ్చేస్తాంఖి అని నమ్మించారు. తన దగ్గర అంత డబ్బు లేదని డీఈఈ ప్రాధేయపడ్డారు. అయితే బ్యాంకు లోన్ తీసుకోండి అని ఉచిత సలహా ఇచ్చారు. భయంతో వణికిపోయిన డీఈఈ, వెంటనే ఎస్బీఐకి వెళ్లి రూ. 35 లక్షలు వ్యక్తిగత రుణం తీసుకున్నారు. ఈ నెల 26న నేరగాళ్లు సూచించిన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంకు ఖాతాకు ఆర్టీజీఎస్ ద్వారా రూ. 34.65 లక్షలు బదిలీ చేశారు. నకిలీ రసీదుతో నమ్మకం: డబ్బు పంపిన తర్వాత డీఈఈ రసీదు అడిగారు. నేరగాళ్లు ఏమాత్రం తడబడకుండా ఆదాయపు పన్ను శాఖ పేరుతో నకిలీ రసీదును వాట్సాప్‌లో పంపించారు.

ఆ తర్వాత వారి ఫోన్లు పని చేయకపోవడంతో తాను మోసపోయానని డీఈఈ గ్రహించారు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరకామణి దోపిడీ కేసులో భూమన, వై వి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి జైలుకు పోవడం ఖాయం

**- మాజీ ఎవిఎస్ఒ సతీష్ కుమార్‌ని చంపింది వైసిపినే - త్వరలో అందరి బండారు బయట పెడతాం**

**- మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి**

**తిరుపతి హెల్త్, నవంబర్ 29, ప్రభాతవార్త :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తులు భక్తితో సమర్పించే కానుకలు లెక్కించే పరకామణిలో జరిగిన డాలర్ల చోరీ కేసుకు మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలకు సంబంధం ఉందని, బోర్డు తీర్మానం లేకుండా డాలర్లను దొంగలించిన రవికుమార్ ఆస్తులను ఎస్టేట్ కమిటీ సిఫార్సు లేకుండానే రాయించుకున్నారని ఇందుకు సంబంధించిన బోర్డు తీర్మాన ప్రతులను మీడియాకు చూపించారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మన్నూరు సుగుణమ్మలతో కలిసి పట్టాభిరామ్ మాట్లాడారు. 2023 ఏప్రిల్ 29వ తేదీన శ్రీవారి పరకామణిలో రవికుమార్ డాలర్లు దొంగతనం చేయడం, అక్కడి విధుల్లో ఉన్న ఏవీఎస్ఓ సతీష్ కుమార్ దీనిని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే సతీష్ కుమార్ టిటిడి ఈవోకు, బోర్డు చైర్మన్ కు ఎటువంటి రిపోర్టు ఇవ్వకుండా అప్పటి తిరుమల వన్ టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారా?, కరుణాకర్ రెడ్డికి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, వైవి సుబ్బారెడ్డికి పరమ భక్తుడైన సీఐ జగన్మోహన్ రెడ్డి చోరీ కేసులో నిందితుడిగా గుర్తింపబడిన రవికుమార్ పై కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2023 జూన్ 19న బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల జప్తు అంశాన్ని టేబుల్ అజెండాగా తీసుకువచ్చారని, కానీ మే 12వ తారీకునే రవికుమార్ కు సంబంధించిన స్థిర ఆస్తులను గిఫ్ట్ డీడ్‌గా తీసుకున్నారన్నారు. టీటీడీ నిబంధనల ప్రకారం టీటీడీకి ఒక ఆస్తిని ఇవ్వాలంటే ఎస్టేట్ కమిటీ ఉంటుందని, ఆ ఎస్టేట్ కమిటీకి ఏదైతే ఆస్తి ఇవ్వదలుచుకున్నారో ఆ ఆస్తికి సంబంధించి 30 రోజుల ముందే పత్రికా ప్రకటన ఇవ్వాల్సి ఉందన్నారు. ఎస్టేట్ కమిటీలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడైన పోకల అశోక్ కుమార్ అప్పుడు సభ్యుడుగా ఉండి, పరకామణి చోరీ కేసును పగడ్బందీ ప్రణాళికతో ముగింపు చెయ్యాలని ఓవైపు సిఐ జగన్మోహన్ రెడ్డి కేసును నీరుగార్చడానికి సెక్షన్లు మార్పు చేయడం, మరోవైపు టీటీడీ బోర్డు ముందుకు సభ్యులందరికీ తెలియకుండా టేబుల్ అజెండాగా రవికుమార్ ఆస్తుల గిఫ్ట్ డిడ్ విషయాలను చేర్చి అంతా ముగిసిపోయిందని, అందిన కాడికి దోచుకున్నారు కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు. మళ్ళీ రవికుమార్ ఆస్తుల గిఫ్ట్ డీడ్ విషయాన్ని చర్చించడానికి 2023 ఆగస్టు 7వ తేదీన జరిగిన బోర్డు సమావేశంలో, అటు తర్వాత భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ అయిన తర్వాత 2023 సెప్టెంబర్ 5వ తేదీన బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల గిఫ్ట్‌డిడ్ అంశాన్ని చర్చలు ఉంచారన్నారు.




# తిరుమల సమాచారం

## శ్రీవారి దర్శనం చాలా సంతోషం: టిడిపి నేత వర్మ



**తిరుమల,నవంబర్29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని పిఠాపురం టిడిపి నేత ఎస్‌విఎస్ఎన్ వర్మ తెలిపారు.శనివారం ఉదయం వర్మ దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అది కారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## సామాన్యునికి అందనంత ఎత్తున సినిమా!

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము**




డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చర్చ గోష్టిలో ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా ఇప్పుడు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉందని, సినిమాను అందరికీ అందుబాటులోకి తీసుకోరావాల్సిన అవసరం ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి. కళింగ అన్నారు. శనివారం సినిమా - పైరసీ - ప్రేక్షకుల పై భారాలు అనే అంశంపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చర్చ గోష్టి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సామాన్యుడు నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర అనేక సమస్యలతో సతమతమవుతూ వినోదం కోసం రెండు గంటల సినిమాకు వేళ్ళితే అక్కడ ఉన్న సినిమా టికెట్ ధరలు, తినిబండరాల ధరలు చూసి విషాధమే మిగుతుందని అన్నారు. సినిమా అంటే హీరో కోసమే అన్నట్టు తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బెనిఫిట్ షో పేరుతో చేస్తున్న దోపిడీ అంత ఇంత కాదన్నారు. దేశానికి అన్నం రైతుకు మద్దతు ధర ఇవ్వని ప్రభుత్వాలు సినీ నిర్మాతలకు మాత్రం టికెట్ పెంచుకునే వెసులుబాటు, బెనిఫిట్ షో పేరుతో డబ్బులు దండుకునే వెసులుబాటు ఎందుకు ఇస్తుందని నిలదీశారు. కుటుంబంతో కలిసి సినిమా చూసే పరిస్థితి లేకుండా చేశారని అన్నారు. సినిమాకు సమాజం పట్ల బాధ్యత ఉండాలన్నారు. పైరసీని ఆరికట్టాలని డిమాండ్ చేశారు. సినిమా ప్రజలకు అందుబాటులో లేని కారణంగానే పైరసీలు పుట్టుకొస్తాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఇండస్ట్రీ పెద్దలు దాని పై దృష్టి పెట్టాలని కోరారు. సినిమా ప్రొడక్షన్ ధర పెంచడానికి కారణం కేవలం హీరోల పారితోషికం కోసం అన్నారు. ప్రజల్లో ఐ బొమ్మ రవికి మద్దతు పెరగడానికి కారణం ప్రజలకు సినిమా అందుబాటులో లేకపోవడం, ఇండస్ట్రీ మొత్తం ఐదుగురి చేతిలో ఉండటం వారి గుత్తాధిపత్యం ప్రధాన కారణం అన్నారు. చిన్న సినిమాల పరిస్థితి అధ్వానంగా ఉందని, చిన్న సినిమా బ్రతికే పరిస్థితి లేదన్నారు. కొత్త హీరోలకు అవకాశం రాకుండా కొన్ని కుటుంబాలు వారసులు మాత్రమే వస్తున్న పరిస్థితి ఉందన్నారు. సినిమా థియేటర్లలో పార్కింగ్ చార్జీలు వసూలు చేయరాదని, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు . రాజేష్, గోళ్ల నారాయణరావు, షార్ట్ ఫిల్మ్ డైరక్టర్స్ తేజ, భార్గవ్, కిరణ్, విఠల్, లక్ష్మణ్, వి. నాగరాజు, జాషువా సంస్కృతి వేదిక నాయకులు గుండు నారాయణ, మహిళ నాయకులు రెహ్మత్ నూషియా, సుభాషిని, శ్రీ విద్య, క్రీడా సంఘం నాయకులు కె.స్వామి, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.సూర్యారావు, సిఐటియు నాయకులు డి.రమాదేవి, సోమేశ్వర్రావు, గిరిజన సంఘం నాయకులు అశోక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శోభన్ కుమార్ పాల్గొన్నారు.

## రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ?

**- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**




:మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతి నిధి:** అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ లూటీ జరుగుతుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.విజయవాడలో శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అమరావతికి రెండో విడుత భూసేకరణకు తాము వ్యతిరేకమని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధిస్తూ మాట్లాడారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉ 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు.. 217 చదరపు కి.మీ విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు ఆకాశ హర్మ్యాల్లో ఒక్క భవనం కట్టలేదు 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారు మొత్తం అభివృద్ధి జరిగి విశ్వనగరం అయినట్లు చెప్తున్నారు బెస్ట్ లెవెబుల్ సిటీ అయినట్లు కలరింగ్ ఇస్తున్నారు అంతా అభివృద్ధి జరిగి ఇప్పుడు మళ్ళీ భూములు కావాలని స్కెచ్ వేశారు ఇది ఎంతవరకు న్యాయమో చంద్రబాబు సమాధానం చెప్పాలి. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకు ? రెండో విడతలో 44 వేల ఎకరాలు ఏం అవసరం వచ్చింది ? అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నార అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం అయ్యా చంద్రబాబు మొదటి విడతలో 54 వేల ఎకరాలు సేకరించినప్పుడు అమరావతి మున్సిపాలిటీ అని తెలియదా ? 54 వేల ఎకరాల్లో అద్భుత నగరం అన్నప్పుడు మున్సిపాలిటీ అని తెలియదా ? 54 వేల ఎకరాలు దగ్గర పెట్టుకున్నప్పుడు సింగపూర్,జర్మనీ,

న్యూ డిల్లీ అవ్వదు అని తెలియదా ? 54 వేల ఎకరాల్లోనే అమరావతి అన్ని రంగాలకు హబ్ చేస్తా అన్నారు.

ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా ? 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు.

## ఆపరేషన్ చేశారు..సర్జరీ బ్లేడ్ లోపల మరిచారు

**తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్వాకం**

**తుని, నవంబర్ 29, (ప్రభాతవార్త ) :** సర్జరీ కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ యువకుడి కాలిలో సర్జికల్ బ్లేడు మర్చిపోయి కుట్లు వేసిన సంఘటన తునిలో వెలుగు చూసింది.వైద్యులు ఆపరేషన్ అనంతరం యువకుడికి కాలినొప్పి రావడంతో ఎక్స్ రే తీయించగా కాలి లోపల బ్లేడు కనిపించడంతో అంతా అవాక్కయ్యారు.మళ్లీ ఇంకోసారి సర్జరీ చేసి వైద్యులు ఆ బ్లేడు తొలగించారు.తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తుని మండలం ఎస్.అన్నవరం పంచాయతీ రామకృష్ణ నగర్ ప్రాంతానికి చెందిన కొప్పిరెడ్డి చిన్న రెండేళ్ల క్రితం ప్రమాదానికి గురి కావడంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. అయితే సర్జరీ సమయంలో వేసిన ప్లేట్లకు సంబంధించిన బోల్ట్ ను తీసివేయాలని వైద్యులు సూచించడంతో రెండు రోజుల క్రితం తుని ఏరియా ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. తుని ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ గా విధులు నిర్వహించే మహేష్ కుమార్ పదోన్నతి పై కాకినాడ వెళ్లడంతో ఆయన స్థానంలో ప్రత్తిపాడు నుంచి వచ్చిన ఆర్థోపెడిక్ సర్జన్ ఆధ్వర్యంలో చిన్నాకు ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత చిన్నాను వార్డుకు తరలించారు. అయితే కొద్దిపాటి నొప్పి రావడంతో చిన్న ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశాడు. దీంతో వైద్యులు సూచన మేరకు కాలికి మళ్లీ ఎక్స్ రే తీయించారు. ఎక్స్ రేలో కాలు లోపల బ్లేడ్ కనిపించడంతో సిబ్బంది భయపడ్డారు.

30-11pg4_30-11pg4.qxd 11/29/2025 10:23 PM Page 1



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రబీ(యాసంగి) సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు.ఈసీజను మార్చి లేదా ఏప్రిల్ వరకూ కొనసాగనుంది. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు,ఇసుక మేటలకుగురై రైతులు నష్టాలపాలయ్యారు.దీనికి తగినట్లుగా ఎరువుల కొరతప్రధానంగా యూరియా కోసం రైతులు పడరానిపాట్లు పడ్డారు. ఈ విధంగా ఖరీఫ్‌లో వర్షాభావం, అప్పుడప్పుడూ కురిసిన భారీ వర్షాలతో పంట నష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీసీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతం చివరి దశకు చేరుకోవడం, అలాగే ఏ పంటా వేయకుండా ఖాళీగాఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతి ఉంటే రబీ పంటలుగా పప్పు దినుసులు,నూనెగింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది.గత కొంతకాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్ ధరలు,సంప్రదాయ పంటలకన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు.మరోపక్క రబీ పంట దిగుబడులకు సకాలంలో, తగినంత వర్షాలు కీలకంగా ఉంటాయి. రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. అయితే బోర్ల కింద కూడా వరి సాగుచేపట్టడంవల్ల నీటి వినియోగంతో పాటు, విద్యుత్ వినియోగం పెరిగి యాసంగి పంట చివరిదశలో వివిధ ప్రాంతాల్లో సాగు నీరు అందక ఎండిపోవడం గత కొన్ని సంవత్సరాలుగా పరిపాటిగా మారింది. మొత్తానికి రబీపంటలకు సరియైనవర్షపాతం, నిరంతరం విద్యుత్, ఎరువుల కొరత లేకుండా ఉండటం, అకాల వర్షాలు లేకపోతే రైతులకు ఈ సీజన్ మేలు చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# రబీ రైతులకు ఎరువులు వచ్చేదెప్పుడు?

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశవ్యాప్తంగా రబీ సీజను ప్రారంభమైంది. వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు రబీకి సిద్ధమయ్యారు. ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 68.67లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నారు. అయితే గత యాసంగి కన్నా ఈసారి 16.50 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గడం విశేషం. ఇక ప్రస్తుత సీజను అంచనా విస్తీర్ణంలో వరి 51.48లక్షల ఎకరాల్లో వేస్తారని అంచనా. యాసంగిలో సాగు చేసే విస్తీర్ణంలో ప్రధానంగా వరికి అత్యంత ప్రాధాన్యత కల్పించింది. అలాగే మొక్కజొన్న 6.45 లక్షల ఎకరాలు, శనగలు 3.04 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.60 లక్షల ఎకరాల్లో వేసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో కేంద్రం 20.10లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రానికి కేటాయించింది. ఇందులో 10.40 లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డిఎపి, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 65 వేల టన్నుల ఎమ్ఓపి, 60 వేల టన్నుల ఎస్ఎస్పి ఎరువులు ఉన్నాయి. గత ఖరీఫ్‌లో యూరియా కొరత, రైతుల కష్టాలు పడిన నేపథ్యంతో రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల టన్నుల యూరియాలో 6 లక్షల టన్నులను అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని సర్కార్ కోరింది.రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల్లో 70 శాతం వరకు ముందస్తుగా తెప్పించుకున్నట్టయితే, ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయవచ్చని భావిస్తోంది. గత నెల నుండి ఇప్పటి వరకూ 1.88 లక్షల టన్నుల యూరియా సరఫరా అయింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేట టన్నుల డిఎపి, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ బఫర్ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో యూరియా వినియోగం ప్రధానంగా డిసెంబర్ మూడో వారం నుండి ఉంటుంది. కాగా పంటలకు సకాలంలో యూరియా వేస్తే పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. లేదంటే సమస్యలు తప్పవని రైతుల్లో ఆందోళన ఉంది. యూరియా కొరతతో ఒకవైపు దిగుబడి తగ్గడంతోపాటు, పైరుఎర్రబారడం, చీడపీడలు వాటి నివారణ ఖర్చు పెరగనుంది. రెండురాష్ట్రాల్లో ఎకరానికి 23 నుంచి 25 క్వింటాళ్ల ధాన్యం ఉత్పత్తి అవుతున్నది. యూరియా కొరత కారణంగా దిగుబడి 30 శాతం



తగ్గితే దాదాపు ఏడు క్వింటాళ్ల దిగుబడి తగ్గే అవకాశంఉంది. అదే జరిగితే ఒక్కోరైతు ఎకరాకు సగటున రూ. 17వేలవరకు నష్టపోతాడు. ఈఏడాది ఖరీఫ్ సేద్యానికి 9.80లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్రం 9.8 లక్షల యూరియా కేటాయించింది. ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32లక్షల టన్నులు రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అలాగే ఏప్రిల్ 1.70లక్షల టన్నులు,మే 1.60లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60లక్షలు,ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది.

దీంతో ఆగస్టువరకు 1.69లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. ఈ నేపథ్యంలో యూరియా కోసం రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. రాత్రి, పగలుబేధం లేకుండా, తిండి తిప్పలు కూడా లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకూ కుటుంబ సభ్యులు యూరియా కోసం లైన్లలో నిలబడి వేచిఉన్నా దొరకని పరిస్థితి ఏర్పడడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లుపచ్చగా, ఏపుగా పెరిగి అధికదిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం రసాయనాలను వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు గుర్తించారు. తెలంగాణలో ప్రతీఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో ఒక్క యూరియానే 20లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నట్లు అంచనా. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది.ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డిఎపి వినియోగం పెరిగింది. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో ఏటా 5 లక్షల టన్నులకు పైగా డిఎపిని వినియోగిస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో రైతులు రబీ తమ పొలాలను సిద్ధం చేసుకుంటుండగా, వ్యవసాయశాఖ అధికారులు వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ రబీ సీజనులో 11.91 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా. ఇందుకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలు, ఏపీసీడ్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యాపారులు కలిసి విత్తనాలు, ఎరువులను సిద్ధం చేశారు. ప్రధానంగా వరి, మినుము, శనగలు, పప్పుధాన్యాల సాగుఎక్కువగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తోంది. జీలుగ, జనుము వంటి విత్తనాలను రైతులకు 50 శాతం రాయితీతో అందిస్తోంది. వరి పండించే రైతులకు ప్రభుత్వం ఎకరానికి మూడు బస్తాల యూరియా అందజేయనుంది. మినుము, ఉద్యాన పంటల సాగు చేసే రైతులకు ఒక్కోబస్తా యూరియా ఇవ్వనున్నారు. అయితే కాంప్లెక్స్ ఎరువుల వినియోగంపై ఎలాంటి పరిమితులు విధించలేదు. రైతుసేవా కేంద్రాల్లో విత్తనాల నాణ్యతను పరీక్షించి మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. చిరుధాన్యాల విత్తనాలను రాయితీపై అందిస్తున్నారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజనుకు రాష్ట్రానికి 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. ఇది అంతకు ముందు సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. గత సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297టన్నులు సరఫరా కాగా, ఈ ఏడాది 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండివచ్చింది.రాష్ట్రానికియూరియా కోత 96 వేల టన్నులకు పైగా ఏర్పడింది. ఆగస్టుకి 1 లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది మాత్రం 49,485 టన్నులు మాత్రమే. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53వేల టన్నులు విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ఈ రబీ సీజనులో ఎరువులు సకాలంలో ఏ మేరకు అందుబాటులో ఉంటాయనేది రెండు రాష్ట్రాల రైతాంగంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ●

---

పంజాబ్

# ‘చండీ’ రగడ!

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అదిగో పులి అంటే ఇదిగో తోక అనేవారు ఎక్కువే ఉంటారు. అక్కడ పులి నిజంగా ఉండొచ్చు.. ఉండకపోవచ్చు కానీ తోకపట్టుకు ఊరేగేవారు మాత్రం తరచుగా కనిపిస్తూనే ఉంటారు. చండీగఢ్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం రాష్ట్రపతి పరిధిలోకి తేవడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లుగా వార్తలు బయటకు రావడంతో గత వారం రోజులుగా పంజాబ్ అంతా భగ్గుమంటోంది. పంజాబ్, హర్యానాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న చండీగఢ్‌పై హక్కు తమకే ఉన్నదని ఆప్ ప్రభుత్వం వాదన. గతం లో జరిగిన ఒప్పందాల ప్రకారం చూసినా అది సబబే అనిపిస్తుంది. తమ హక్కులను హరించడానికి కేంద్రం యత్నిస్తున్నదనీ, దానిని తాము సహించబోమనీ అంటూ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ యుద్ధాన్ని ప్రకటించారు. కేంద్రం ప్రతిపాదనకు వ్యతిరేకంగా, అనుకూలంగా రెండు వర్గాలు బయల్దేరాయి. పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉండడంతో ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ కూడా వెంటనే రంగంలోకి దిగి తాను పెద్ద ఉద్యమాన్నే నిర్వహిస్తాననీ, అవసరమైతే ఇతర రాష్ట్రాల మద్దతును కూడగడతాననీ ప్రకటించడంతో చండీగఢ్ వివాదం ఉధృత రూపం దాల్చింది. చాలాకాలం నుంచి రాజకీయ ప్రకటనలకు దూరంగా ఉంటున్న కేజ్రీవాల్‌కు చండీగఢ్ వివాదం ఊతమిచ్చినట్లయింది. ఢిల్లీలో అధికారం పోయిన తర్వాత, లిక్కర్ కుంభకోణం లో చిక్కుకొన్నప్పటి నుంచి కేంద్రానికి, బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడడం ఆయన చాలావరకు తగ్గించారు. ఆయనపై నమోదైన కేసులు కావచ్చు, ఆప్‌కు ఆదరణ తగ్గుతూండడం కావచ్చు. మొత్తానికి నిశ్శబ్దంగా ఉంటున్నారు. అయితే చండీగఢ్ వివాదం మొదలు కాగానే దానిని జాతీయ సమస్యగా చేసి దాని నుంచి లబ్ధి పొందాలనుకున్నారు. కానీ కేంద్రమే కొంత వెనక్కి తగ్గినట్లు కనిపించడంతో కేజ్రీవాల్ కూడా మళ్లీ నిశ్శబ్దంగా ఉన్నారు. అయితే జరగ వలసిన నష్టం ఈలోగా జరిగిపోయింది. చండీగఢ్ కేంద్రంగా సెంటిమెంట్ రాజకీయాలు మొదలయ్యాయి. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానాగర్ హవేలీ తరహాలో చండీగఢ్‌ను కూడా రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి తేవడానికి కేంద్రం యోచిస్తున్నట్లుగా ప్రచారంలోకి వచ్చింది. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లు ప్రవేశపెట్టనున్నదని కూడా ప్రచారమైంది.ఒకవేళ అటువంటి బిల్లును ప్రవేశపెట్టి, అది పార్లమెంటు ఆమోదం పొందితే పంజాబ్ గవర్నర్ పర్యవేక్షణలో ఉన్న చండీగఢ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి స్వతంత్ర పాలకుడుగా నియమితుల వుతారు. ఆ బిల్లు వల్ల చండీగఢ్‌పై నియంత్రణ తోపాటు నేరుగా చట్టాలు చేసే



భగవంత్ మాన్

అధికారం రాష్ట్రపతికి లభిస్తుంది. ఆ కారణంగా రాష్ట్రపతి కేంద్రానికి అనుగుణమైన నిర్ణయాలు తీసుకొంటారనీ, ఫలితంగా రాష్ట్రానికి నష్టం చేకూరుతుందనీ భావిస్తూ ఆప్ సహా పలు రాజకీయ పార్టీలు వ్యతిరేకించడం ప్రారంభించాయి. ఆప్‌కు కాంగ్రెస్ కూడా వంత పాడింది. చండీగఢ్ కోసంచేసే చట్టాల ప్రక్రియను సరళం చేయడానికే తాము ఆ ప్రతిపాదన చేశామని కేంద్రం వివరణ ఇచ్చినా ఆప్ వ్యతిరేకిస్తూనే ఉంది. రాష్ట్రంలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించింది కూడా. ఆ ప్రతిపాదనపై ముందుకు వెళ్లడం లేదని కేంద్రం కూడా ప్రకటించింది. అయినా అటు ఆప్, ఇటు కాంగ్రెస్ రాష్ట్రంలో ఆందోళనలు జరుపుతూనే ఉన్నాయి. 1966లో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను ఏర్పాటు చేసినప్పుడు చండీగఢ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఉమ్మడి రాజధాని చేశారు. ఇది ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పాలనలో ఉంది. 1984కు ముందు చండీగఢ్‌కు చీఫ్ సెక్రటరీ స్వతంత్ర హోదాలో అడ్మినిస్ట్రేటర్‌గా ఉండేవారు. అయితే కొన్ని సందర్భాల్లో చండీగఢ్ పై పంజాబ్ ఎలాంటి పెత్తనం చలాయించలేక పోవడంతో ఆ ప్రాంతాన్ని రాష్ట్రంలో కలిపేయాలనే డిమాండ్ వచ్చింది. శీతాకాల సమావేశాల్లో కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే తాము దానిని అడ్డుకొంటామని శిరోమణి అకాలీ దళ్ కూడా ప్రకటించింది. చండీగఢ్‌ను 240వ అధికరణం పరిధిలోకి తెస్తే దానిపై సర్వాధికారాలు రాష్ట్రపతి చేతిలోకి వెళ్తాయి. దానివల్ల తాము రాజకీయంగా నష్టపోతామని పార్టీలు భావిస్తున్నాయి. ముఖ్యంగా భగవంత్ మాన్ చేస్తున్న ప్రచారం అలాగే ఉంది. చండీగఢ్‌ను కేంద్రం స్వాధీనం చేసుకొంటోందనీ, అలా జరిగితే పంజాబ్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుందనీ ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రజల్లోని కొన్ని వర్గాల నుండి తగిన స్పందనే లభిస్తోంది. నిజంగా కేంద్రం తమ హక్కులను హరించి వేస్తుందనే భయం కొందరిలో ఎక్కువైంది. దీనితో ఆప్ పిలుపుమేరకు వారు రకరకాల ఆందోళనలు కొనసాగిస్తున్నారు. నిజానికి చండీగఢ్‌లో కొన్ని పాత సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. చండీగఢ్‌ను పూర్తిగా పంజాబ్‌కు ఇచ్చివేసి, అక్కడి కొన్నిప్రాంతాలను హర్యానాకు బదలీ చేసే విధంగా 1986 లోనే రాజీవ్ గాంధీ లోంగోవాల్ ఒప్పందం కుదిరింది.అయితే నేటికీ అది అమలు లోకి రాలేదు. ఆ ఒప్పందం అమలు జరిగి ఉంటే ఇప్పుడీ సమస్యలు వచ్చి ఉండేవి కాదు. ఉద్యోగ నియామకాలు, ఇతర పాలనా విధానాలు పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. ఆ ఒప్పందం అమలు జరిగితే ప్రధానంగా ఉద్యోగ నియామకాల సమస్య పెరిగి ఉండేది కాదు. చండీగఢ్ ను 240వ అధికరణం లోకి తేవడానికి బదులుగా గతంలోని లోంగోవాల్ ఒప్పందం ప్రకారం పంజాబ్ లో కలిపివేస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయి. కేంద్రం ఈ దిశగా ఆలోచించడం అవసరం. ●

---

పాకిస్థాన్

# చిక్కుతెచ్చిన ‘ఇమ్రాన్’ భద్రత!

**గన్ని మోహన్**

అంతర్గత సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పొరుగుదేశం పాకిస్థాన్‌లో మరో చిక్కువీడని సమస్య షరీఫ్ సర్కారుకు వచ్చిపడింది. అదే తన ప్రధాన ప్రత్యర్థి పిటీఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ మృతి చెందారన్న ప్రచారం. ఈ ప్రచారం నుంచి బయటపడేందుకు పాక్ సర్కారు ఆపసోపాలు పడుతోంది. మిలిటరీచీఫ్ ఆసిమ్ మునీర్‌కు విశేషాధికారాలు సంక్రమించిన తర్వాతనే పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రాణహాని ఉందన్న భయాందోళనలు కుటుంబ సభ్యులు వ్యక్తంచేసూనే ఉన్నారు. దీనికితోడు గడచిన వారం రోజులుగా ఎవ్వరినీ జైలు అధికారులు అనుమతించకపోవడంతో ఈభయాలకు మరింత ఊతం లభించినట్లయింది. దీనికితోడు పక్కలో బల్లెంగా ఉన్న బలూచిస్తాన్ విదేశాంగశాఖ తమ అధికారిక సోషల్ మీడియాలోనే పాక్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్, నిఘావిభాగం ఐఎస్ఐలు కలిసి ఆయన్ను చంపేసారని వార్తలు వస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఈ వార్తలకు తోడు ఈవారంలోనే ఇమ్రాన్ సోదరీమణులను జైలులో కలిసేందుకు నిరాకరించడం, పిటిఐ పార్టీ సీనియర్ నేతలను కూడా జైలు అధికారులు అనుమతించకపోవడంపై పార్టీలోను, ఇమ్రాన్ అభిమానుల్లోను తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రాజకీయ ఖైదీగా తన తండ్రిని 865 రోజులుగా నిర్బంధించారని, ఇప్పటికీ కేసులపేరుతో విచారణలని చెప్పి జైలుకే పరిమితం చేస్తున్నారని ఇమ్రాన్ కుమారుడు ఖాసింఖాన్ వాపోయారు. అయినా కూడా షరీఫ్ సర్కారుఇప్పటికీ క్లుప్తంగా మాత్రమే జవాబిచ్చి ఊరుకుంది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ)స్థాపించిన తిరుగులేని మెజార్టీతో ఎన్నికైన మాజీ క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ తదనంతర పరిణామాల్లో పదవిని కోల్పోయారు. 13పార్టీలు కలిసి ఆయనకు మద్దతు ఉపసంహరించి పదవి నుంచి దింపేయడం ఆపైషరీఫ్‌ప్రభుత్వం పగ్గాలు చేపట్టడం, అప్పటినుంచి ఇమ్రాన్‌కు గడ్డురోజులు దాపురించడం జరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. షరీఫ్‌ప్రభుత్వం తనపై సుమారు 125కి పైగా కేసులు నమోదు చేసిందని, వీటిలో ఏ ఒక్కటి కూడా ఆధారాలు చూపించలేకపోయిందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ఖాన్‌కు తోషాఖానా కేసులోను, మరో రెండుకేసుల్లో జైలుశిక్షలు అనుభవించాల్సివచ్చింది. రావల్పిండిలో ఉన్న ఆడియాల జైలు నుంచి తన తండ్రిని తరలించారని భయం కూడా వ్యక్తంచేసిన వారసుడు తన తండ్రి భద్రతపై సర్కారు సమగ్ర స్పష్టత ఇవ్వా లని ఆయన డిమాండ్‌చేసారు. 2023 నుంచి జైలులోనే కొనసాగుతున్న పాక్ మాజీ ప్రధానికి విఐపి సౌకర్యాలు కల్పిస్తున్నామని, అయనకు సకల సౌకర్యాలు అందుతున్నాయని జైలు అధికారులు చెపుతున్నారు. రెండువేల కోట్ల రూపాయల అవినీతి కేసులోనే ఇమ్రాన్ జైలుశిక్ష అనుభవిస్తున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం మూడు వారాలుగా ఇమ్రాన్‌ను కలిసేందుకు ఎవ్వరినీ అనుమతించడంలేదు. కుటుంబ సభ్యులు,



ఇమ్రాన్‌ఖాన్

న్యాయ సలహాదారులను కూడా తిరస్కరించారు. దీనితో ఇమ్రాన్ అసలు బతికే ఉన్నారా అన్న భయాలు అటు పార్టీకేడర్‌లోను, కుటుంబ సభ్యుల్లోను వ్యక్తం అయింది. వారం రోజులుగా పాక్ సోషల్ మీడియాలో వేరేస్ ఇమ్రాన్‌ఖాన్ అన్న హ్యాష్‌ట్యాగ్ వైరల్‌అవుతోంది. నిజానికి ఆడియాలా జైలులో వారానికి ఒకరోజు మాత్రమే ఖైదీలను సందర్శించేందుకు అనుమతిస్తారు. అయితే ఇమ్రాన్‌ను కలిసేందుకు భారీ సంఖ్యలో పిటిఐ కార్యకర్తలు, నాయకులు జైలు ముందుకు రావడంతో జైలు అధికారులు అనుమతించలేదని, పైగా ఇమ్రాన్ జైలులో తనను కలిసేందుకు వచ్చినవారిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని, దాడులు చేయాలని ఆందోళనలు కొనసాగించాలని నూరిపోస్తున్నారని అందుకే అనుమతులపైఆంక్షలు ఉన్నాయని జైలు అధికారులు స్పష్టం చేయడాన్ని చూస్తుంటే జైలు జీవితంలో కూడా ఇమ్రాన్‌కు ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులు తప్పడంలేదనిపిస్తోంది. పిటిఐ సీనియర్‌నేత జుల్ఫీ బుఖారీ తాను కొన్నివారాలుగా ఆయన్ను కలవలేదని, ఆయన పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని ప్రకటించడం పైగా ఇమ్రాన్‌కూడా జైలులో తనకేదయినా ప్రాణహాని జరిగితే అందుకు ఆర్మీచీఫ్ ఆసిమ్‌మునీర్‌దే కీలక పాత్ర అవుతుందని, ఇందుకు షరీఫ్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని కూడా స్పష్టం చేయడం వంటివి పిటిఐలో ఆయన భద్రతపట్ల సవాలక్ష అనుమానాలను రేకెత్తించాయి. ఇమ్రాన్ ఆరోగ్యంపై వస్తున్న సోషల్‌మీడియా పోస్టులన్నీ కూడా భారత్, ఆఫ్ఘనిస్తాన్ నుంచే వస్తున్నాయని విదేశీ సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్ ఖాతాల ద్వారానే తమ నాయకుడి భద్రతపై అనుమానాలు పోస్టు చేసారని, దీనిపై సంకీర్ణ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలంటూ పిటిఐ నాయకులు,ఇమ్రాన్ అక్కచెల్లెళ్లు డిమాండ్ చేసినా పాక్ సర్కారు మాత్రం మౌనముద్రలోనే ఉండిపోయింది. ఫోన్ కాల్స్ లేవని, విజిటర్స్‌ను కలుసుకోనీయడం లేదని, తన తండ్రి ఆరోగ్యం పైనా స్పష్ట మైన సమాచారం లేదన్న వారసుడి ఆందోళనకుకూడా పాక్ సర్కారు నోరుమెదప లేదు. అయితే పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వం మాత్రంఇమ్రాన్‌ను తరలించడం అవాస్తవమని, ఆయన రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారని, ప్రదర్శనలు, అల్లర్లకు సూచనలిస్తున్నారని అటు జైలు పర్యవేక్షకుడు, పాక్ సమాచార మంత్రి అజ్మాబుఖారి చెప్పడాన్ని చూస్తుంటే పాక్ జైలులో నిర్బంధ ఖైదీగా ఇమ్రాన్‌ను కొనసాగించాలన్న లక్ష్యం కనిపిస్తోంది. క్రికెటర్‌గా ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన ఇమ్రాన్‌కు భద్రత కొరవడిందన్న వార్త మాత్రం ఇప్పుడు ముస్లింలీగ్ దేశాల్లోనే కాకుండా ఇతర ప్రపంచ దేశాల్లోను, అందులోను క్రికెట్ ప్రపంచంలో కలకలంరేకెత్తించే అంశమే. మొత్తంగా చూస్తే ఖైదీపేరిట ఇమ్రాన్‌ను మానసిక క్షోభకు గురిచేసి తీవ్ర అనారోగ్యానికి గురి చేయాలనే ఆర్మీ చీఫ్, పాక్ సర్కారులు కుట్రలు చేస్తున్నాయని కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలపై ఇపుడు షరీఫ్ జవాబుదారీ కావాల్సివస్తోంది. ●

---

# ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రకృతి విపత్తులు

**బైరబోయిన వేంకటేశ్వర్లు**

ఈ భూమ్మీద ఉన్న అన్ని జీవులలో మనిషి జన్మ ప్రత్యేకమైనది. ఏ జీవికి లేనట్టుగా ఒక తరం నిర్మించిన వారధిపై మరో తరం జీవనం సాగిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని వందల కోట్ల ప్రజల అవసరాలను తీర్చడానికి మొదటగా బలి అవుతుంది ప్రకృతే అన్నది మనిషి గమనించాలి. పారిశ్రామిక విప్లవం మొదలవక ముందు భూమి మీద వంట చెరుకుని మండించడం తప్ప కర్బన ఉద్గరాలు వెలువడేవి కావు. పారిశ్రామిక విప్లవ ప్రభావంతో యాంత్రీకరణ పెరిగి ఇంధనంగా శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజవాయువు వాడడం మొదలైంది. అప్పటినుండి శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా కర్బన ఉద్గారాల వ్యాప్తి పర్యావరణంలోకి విడుదలై విషతుల్యం చేయడం మొదలు పెట్టాయి. తాజా నివేదికల ప్రకారం 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా 42 బిలియన్ టన్నుల సిఒ2 వాతావరణంలో కలిసింది. అందులో చైనా 32 శాతం ఉద్గారాలను విడుదల చేస్తూ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానాలలో అమెరికా(13శాతం), ఇండియా(8శాతం),యూరప్ దేశాలు(6 శాతం), జపాన్, ఇండోనేషియాలున్నాయి. ఈ ఉద్గారాల వలన భూతాపం పెరిగి వరదలు, కరువు, తుఫానులు, మంచు కరిగి సముద్రమట్టలు పెరగడం వంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. గత పక్షం రోజుల క్రితం ఫంగ్ వాంగ్, కల్మాగి అనే టైఫూన్లు ఫిలిప్పైన్స్ దేశానికి అపార నష్టాన్ని చేసాయి. గత నెలలో కరేబియన్ దీవుల్లో సంభవించిన మెలిస్సా హరికేన్ తీరప్రాంతంలోనీ ఇళ్లను, విద్యుత్ లైన్లను, పంటలను, ఫిషింగ్ బోర్డ్స్, పరిశ్రమలను టూరిజం స్పాట్లను సర్వనాశనం చేసింది. ఈ ప్రకృతి విపత్తు చేసిన నష్టం సుమారుగా ఒక జమైకా దీవిలోనే 7 బిలియన్

దీవుల జి.డి.పిలో 30శాతంగా ఉందని అంచనా వేశారు. ఈ ఒక్క సంఘటన ప్రకృతి విపత్తులు రాబోయే రోజులలో జీవజాలాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థంచేసుకోవచ్చు. ఇది ఇలాగే కొనసాగితే భూమి మీద మానవాళి ఉనికికే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలతో అభివృద్ధిలో పోటీపడుతూ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనీ లక్ష్యంగా పెట్టు కొన్న మన దేశం, కర్బన ఉద్గారాల వ్యాప్తి చేసి వాతావరణ మార్పు లకు కారణమవుతున్న దేశాలలో ముడో స్థానంలోఉంది. దేశంలో ఈ కర్బణ ఉద్గారాలు ఇంధన శాఖ(75శాతం), వ్యవసాయ రంగం(14 శాతం), పారిశ్రామిక రంగం (8శాతం) రవాణా, వ్యర్థాల (3శాతం) నుండి వెలువడుతు న్నాయి. దేశంలో వెలువడే ఉద్గరాలలో ఎక్కువ శాతం ఇంధన రంగంనుండే వస్తున్నాయి. జనాభా పరంగా మనదేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. దేశం లోని 140 కోట్ల ప్రజల విద్యుత్ అవసరాలు తీర్చడానికి, విద్యుత్ ఉత్పత్తికి జెనరేటింగ్ స్టేషన్లు ప్రధానంగా బొగ్గుపై ఆధారపడుతున్నాయి. శిలాజ ఇంధనమైన బొగ్గును మండించడం వల్ల కర్బన ఉద్గరాలు వాతావరణంలో కలుస్తున్నాయి. ప్రధానంగా వేగంగా వృద్ధి చెందుతున్న పట్టణీకరణ, చెట్లను నరకడం, రసాయన ఎరువులు వాడడం, పంట వ్యర్థలను కాల్చడం, వాహనాల నుంచి వెలువడే పొగ, అడవుల నరికివేత, భూమిలో కలవని ప్లాస్టిక్ వ్యర్థాలను వాడడంవల్ల పర్యావరణం సమతుల్యత లోపించి వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. గ్రీన్‌హౌస్ గ్యాస్ కారణంగా భూతాపం పెరగడం వల్ల మంచు కరగి సముద్ర మట్టాలు పెరగడం, వరదలు, కరువు, తుఫానులు వంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. కొవిడ్ కాలం నుండి వరదలు సంభవిస్తు వస్తున్నాయి. గడిచిన సంవత్సరం 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. పేద ధనిక అని తేడా లేకుండా విచ్చలవిడిగా చేస్తున్న కాలుష్యానికి వాతావరణ మార్పులతో ఋతువుల గమనం మారి మొదటగా బలవుతుంది రైతులే అని చెప్పా లి.



దేశానికి వెన్నుముక రైతని అంటాము కానీ ఆ రైతు వెన్నుముకను విరుస్తున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు. దేశంలో గత ఐదేళ్లలో ఫని(2020), అంఫాన్ (2021), టౌక్తే(2022), బిపోర్జాయ్(2023), రెమోల్ (2024), మోంత(2025) తుఫానులు సంభవించి అపార ధన, ప్రాణ, పంటనష్టాలను కలిగించాయి. వాతావరణ మార్పులలో నియంత్రణ రాకుంటే 140 కోట్ల ప్రజలకు అన్నం పెడుతున్న వ్యవసాయ రంగం కుంటుపడే అవకాశం ఉంది. అలాగే పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణించి

సంపదగా భావించే భార తీయులు భవిష్యత్ తరాలకు మాత్రం కలుషితమైన పర్యా వరణాన్ని అందిస్తున్నారు. మనషి సృష్టించే సంపద భవి ష్యత్ తరాల జీవన ప్రమాణాలు పెంచేదై ఉండాలి కానీ కనీసం బ్రతకడానికి కావలసిన ప్రాణవాయువును భవి ష్యత్ తరాలకు దూరం చేసేలా ఉండకూడదు. పెరుగుతున్న భుతాపాన్ని తగ్గించడానికి, వాతా వరణంలో విడుదలయ్యే కర్బన ఉద్గారాల నియం త్రణకు, భూమిని కలుష్యరహితంగా మార్చడానికి ప్రపంచ దేశాలు ఐకమత్యం, దేశాల మధ్య సమన్వ యం కోసం దేశాలన్నీ ప్రతి సంవత్సరం కాప్ శిఖ రాగ్ర సమావేశాలు నిర్వహిస్తున్నాయి.వీటిలో క్యోటో ప్రోటోకాల్(1997), ప్యారిస్ ఒప్పందం (2015) అత్యంత ప్రాధా న్యత సంతరించుకున్నా సమావేశాలు.ప్యారిస్ ఒప్పందానికి పదేండ్లు గడిచిన సందర్భంగా అమెజాన్ నదిపరివాహక వర్షారణ్య ముఖ ద్వారం అయినా బ్రెజిల్ దేశంలోని బెలం నగరంలో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ శిఖరాగ్ర సదస్సు కాప్-30 ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవనే చెప్పాలి. వాతావరణ మార్పులకు కారణమవుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించడానికిధనిక దేశాలు అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు ఆర్థిక సహాయం చేయాలనే భావనాతోగత ఏడాది వాతావరణ ఆర్థిక నిధిని ఏర్పాటు చేస్తూ, ధనిక దేశాలన్నీ ఏడాదికి 100బిలియన్ డాలర్లను సమకూర్చే విధంగా నిర్ణయం తీసుకున్నాయి. ప్రస్తుత సమావేశంలో ఆ లక్ష్యాన్ని మూడు రేట్లకు పెంచుతూ 300బిలియన్ డాలర్లు గా నిర్ణయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా 1.3 ట్రిలియన్ డాలర్లు 2035 వరకు సేకరించాలని లక్ష్యంగా

భూమి ఉష్ణోగ్రతను ఆధారంగా చేసుకొని ప్రస్తుత భూ ఉష్ణో గ్రతను పోల్చి భుతాపన్ని కొలుస్తారు. దీని పరిమితి 2015 ప్యారిస్ ఒప్పందంప్రకారం 1.5దాటకుండా ఉండాలని ప్రపంచ దేశాలునిర్ణయించాయి. దీనినే ఈసమావేశాలలో అన్నిదేశాలు బలపరిచాయి. ప్రస్తుత పరిస్థితుల నుండి తమ ఆశయాల(వాతావరణ మార్పునకు సంబంధించిన) సాధనకు తీసుకున్న జాతీయ నిర్ణీత విధానాల ప్రకటన, ఉష్ణమండల అరణ్యాల పరిరక్షణ,శిలాజ ఇంధనాల వాడకం నుండి దశలవారీగా పరివర్తన, ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గుర్తింపువంటి సూక్ష్మ విషయాలకే ఈ సదస్సు పరిమితమైంది.అతిపెద్ద కర్బన ఉద్గార దేశంగా ఉన్న చైనా ఈ సమావేశాల్లో సంయమనం పాటిస్తే రెండవ స్థానంలో ఉన్నఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రంప్యారిస్ ఒప్పందం నుండి వైదొలుగుతాం అనేప్రకటన చేస్తూవచ్చాడు.ఉక్రెయిన్ రష్యా యుద్ధాలు, గాజాలోపరిస్థితులు, కొన్ని దేశాలు తమ సౌభ్రాతృత్వం దెబ్బతీసేలా ఉంటే అణుదాడులకు సిద్ధమనే ప్రకటనల నేపథ్యంలో కాప్30సదస్సు కొద్దిపాటి విషయాలకే పరిమితమై విప్లవాత్మక నిర్ణయలేవితీసుకోలేదు అనడంలో సందేహంలేదు.ధనిక దేశాలసాయం ఎంతవరకు చేస్తాయనేది ప్రశ్నార్థకమే.అభివృద్ధి చెందిన దేశాలే పర్యావరణాన్ని ఎక్కువ విషతుల్యం చేస్తున్నాయి.ఉన్నవాడి విలాసానికి లేనివాడి జీవితం బలిఅన్నట్టు ధనిక దేశాలు శిలాజ ఇంధనాలను వాడుకుంటూ ఆర్థికంగా బలపడుతుంటే వాటి పర్యవసనాలు మాత్రంపేదదేశాలు అనుభవిస్తున్నాయి.మానవాళి అభివృద్ధిపరంగా సౌకర్యాలపరంగా ఎంత పరిగెత్తిన భావి తరాలకు కనీసప్రాణవాయువునియ్యని అభివృద్ధిదండగెఅన్నది తెలుసుకోవాలి.ఇప్పటికైనా అన్ని దేశాలు సమిష్టిగా వాతావరణాన్ని కలుష్యరహితం చేయాడానికి కృషిచేయాలి. ●

దాలర్లుగా, మెలిస్సా హరికేన్ చేసిన నష్టం కరేబియన్

గమనిస్తే ప్రతి సంవత్సరం అతివృష్టితో దేశమంతా

జనజీవనం స్తంభించిన సందర్భాలున్నాయి. వారసత్వమే

పెట్టుకున్నాయి.పారిశ్రామిక విప్లవానికి ముందు ఉన్నసగటు

Main tab page 111_Main tab page 111.qxd 11/30/2025 1:16 AM Page 1



## ఉల్లాసంగా విభిన్న ప్రతిభావంతులు ఆటల పోటీలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



విభిన్న ప్రతిభావంతుల అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని దివ్యాంగులకు ఆటల పోటీలు, క్రీడలు ఒంగోలు డీఆర్ఆర్ఎం హైస్కూల్ గ్రౌండ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 పైన దివ్యాంగులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులను ప్రోత్సాహిస్తూ దివ్యాంగులకు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగేందుకు క్రీడలు ఉత్తమ మార్గం ప్రభుత్వం ఎల్లప్పుడూ దివ్యాంగులకు అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఆటల పోటలను ప్రారంభించారు. ఇంకనూ ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీశిరిపురం వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహణాధికారి, శాఖ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ సీహెచ్ సువార్త, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, డీఎస్‌డీఓ రాజేశ్వరి, అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష కార్యక్రమంలో పాల్గొన్ని ఆటలో పాల్గొనే దివ్యాంగులను



అభినందించారు. ఈ క్రీడోత్సవాలకు జిల్లాలోని ప్రభుత్వ ప్రత్యేక పాఠశాలలు, ప్రభుత్వ బాలుర వసతి గృహ విద్యార్థులతో పాటు వివిధ ప్రైవేటు ప్రత్యేక పాఠశాలలు పాల్గొన్నారు. వీరిలో ప్రభుత్వ బదిరుల పాఠశాల, ఒంగోలు దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల, చీమకుర్తి, ఎస్‌కేఆర్ ప్రత్యేక మానసిక బదిరుల పాఠశాల, కనిగిరి మనోవికాస మానసిక, ప్రత్యేక అవసరాల పాఠశాల, ఒంగోలు స్ఫూర్తి మానసిక, ప్రత్యేక అవసరాల పాఠశాల, మార్కాపురం చైతన్య బదిరుల ప్రత్యేక పాఠశాల, సారా కవెనంట్ హోం, గుడ్ డే అంధుల ప్రత్యేక పాఠశాల, దివ్యాంగులు సంఘాలు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సందడిగా ఉల్లాసంగా ముగిసింది.

## పాఠశాల విద్యార్థులకు శుద్ధిచేసిన జలాలు

**చీమకుర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేయడానికి దాతలు ముందుకు వచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో గోనుగుంట పంచాయతీ మాజీ ప్రెసిడెంట్ అన్నం శ్రీరామమూర్తి వర్ధంతి సందర్భంగా వారి పెద్ద కుమారుడు మరియు రోటరీ సభ్యులు అయినటువంటి అన్నం రామాంజనేయులు, చిన్న కుమారుడు రామకృష్ణ గోనుగుంట ఉన్నత పాఠశాల నందు బాల బాలికల అందరి దాహర్తి కోసం ఒక సంవత్సరం పాటు మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందు నిమిత్తం 17 వేల రూపాయలు పాఠశాల హెడ్ మాస్టర్ బండి శ్రీనివాసరావు అందచేశారు. ఈ కార్యక్రమానికి గోనుగుంట ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ బండి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ చీమకుర్తి అధ్యక్షులు తోగటి శ్రీను మాట్లాడుతూ రోటరీ మిత్రులైనటువంటి అన్నం రామాంజనేయులు వారి తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం గోనుగుంట ఉన్నత పాఠశాలకు ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలు ముందు రోజుల్లో మా రోటరీ క్లబ్ అఫ్ చీమకుర్తి తరఫున ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కడవా రామకృష్ణ, గ్రామ పెద్దలు ఉప్పలపాటి గురవయ్య, మలినేని ప్రసాద్, ఎంపరాల రమేష్, కోర్సపాటి శ్రీను మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.50లక్షలతో ఉప్పుగుండూరు మార్కెట్ కమిటీ యార్డులో భవన నిర్మాణాలు, గూడెం మరమ్మత్తులకు సమావేశంలో తీర్మానం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ వెల్లడి**

**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు మార్కెట్ కమిటీ యార్డులో నూతన భవనాలు, గూడెం మరమ్మత్తులకు 50 లక్షల రూపాయలు వ్యయంపై ఈ మేరకు సమావేశంలో తీర్మానించినట్లు మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ వెల్లడించారు. సంతనూతలపాడు లోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం జరిగిన పాలకవర్గ సభ్యుల సమావేశంలో ఈమేరకు ఆయా పనుల వ్యయానికి సంబంధించి తీర్మానించారు. ఈ సమావేశానికి మద్దిపాడు వ్యవసాయ ఆర్కెట్ కమిటీ కార్యదర్శి పి.దానమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్యంగా ఉప్పుగుండూరు యార్డులో నూతన భవన నిర్మాణాలకు 43 లక్షల రూపాయలను గూడెం మరమ్మత్తులకు 7లక్షల రూపాయల వ్యయంకు సంబంధించి సమావేశంలో తీర్మానించినట్లు కమిటీ చైర్మన్ రాజేశ్వరి ప్రసాద్ పేర్కొన్నారు. ఆయా తీర్మానాల ప్రతిపాదనలను మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మార్కెట్ కమిటీ కమీషనర్‌కు పంపనున్నట్లు చైర్మన్ రాజేశ్వరి ప్రసాద్ పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ మార్కెట్ కమిటీకి నాలుగు కోట్ల 52 లక్షల కూపాయలు టార్గెట్ ఉండగా నవంబర్ నెల వరకు కోటి 64 లక్షల 48 వేల రూపాయలు ఈ మేకు చెస్సు తదితర రంగాలపై రాబడి వచ్చినట్టు ఆమె పేర్కొన్నారు. అదే విధంగా మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామ పరిసరాలలో మార్కెట్ కమిటీ స్థలంను కోల్డ్ స్టోరేజీకి లీజుకు ఇవ్వడానికి సమావేశంలో తీర్మానం చేసినట్లు మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ వెల్లడించారు. సభ్యుల ఫిర్యాదు మేరకు మార్కెట్ కమిటీకి గుర్రై హాజరయ్యే సిబ్బందికపై చర్యలకు సిఫార్సులు తమ కమిటీ చేయనున్నట్లు చైర్మన్ రాజేశ్వరి ప్రసాద్ హెచ్చరించారు. మార్కెట్ కమిటీ అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పశువుల సంత పునరుద్ధరణ, మార్కెట్ కమిటీ ఆదాయం పంపుకు నడుం బిగిస్తున్నట్లు చైర్మన్ రాజేశ్వరి ప్రసాద్ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ కార్యదర్శి ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ ఖాజావలి, కమిటీ సూపర్‌వైజర్ పి.కపిల్, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు డి.శ్రీనివాసరావు, జి.రమణయ్య, మార్కెట్ కమిటీ డైరక్టర్లు కేవీ శ్రీలత, ఎనికపాటి లక్ష్మీనరసయ్య, పి.నాగేశ్వరరావు, పఠాన్ పర్వీన్, కొంజేటి ధనుష్, మద్ది వెంకటరావు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, వి.సుశీల, తెళ్ళ వరమ్మ, బి.వెంకాయమ్మ, ఎం.రమణమ్మ, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ పట్ల సంతృప్తి

**కొత్తపట్నం నవంబర్ 29 ప్రభాతవార్త**



కస్తూరిబా బాలికల విద్యాలయంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ పట్ల సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని మోటుమర్రి గ్రామ పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించా.రు. విద్యార్థులు తయారుచేసిన ఆహార పదార్థాలు రుచులను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పథకం పనితీరు స్టాక్ రూమ్ నన్ను పరిశీలించడం జరిగింది. కేజీబీవీ ఆవరణలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఒక కోటి 20 లక్షల రూపాయలు భవనాన్ని పనుల వేగవంతం చేయాలని కాంట్రాక్టు సూచించారు. కేజీబీవీ లో వసతులు,ఆహారం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ హేమలత కేజీబీవీ ఎస్ఓ మీరున్నీసా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం వార్త

తెలుగు జాతీయ దినపత్రిక



## పీవీఆర్ గ్రౌండ్స్‌లో సుబ్బారామరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు కీ.శే.మాగుంట సుబ్బారామరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా పీవీఆర్ గ్రౌండ్స్ లో కార్యక్రమ ఏర్పాట్లను నాగారెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, బెజవాడ సురేష్ రెడ్డి, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, బెల్లం సత్య, కుప్ప రంగ సాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, పాలపర్తి శీనా రెడ్డి, అయినా బత్తిన కృష్ణారావు, ప్రసాద్ పలువురు నాయకులు కార్యకర్తలు పరిశీలించరు.

# క్రమబద్ధీకరణకు కాలయాపనే

**- ముందుకు రాని రియల్టర్లు, స్థలాల యజమానులు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

నగర, పట్టణాల్లో అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి అందులోని స్థలాలను విక్రయించడం, రియల్టర్లు ముందు నుంచి చేస్తున్న పనే. అనధికారిక లేఅవుట్లలో స్థలాలు కొన్న వారు, భవన నిర్మాణాలకు అనుమతులు రాక అనేక ఇబ్బందులు పడుతుంటారు. వీటిని గుర్తించి ప్రభుత్వాలు లేఅవుట్ల క్రమబద్దీకరణ(ఎల్ఆర్ఎస్)ను తీసుకొచ్చిన ఉపయోగపడటం లేదు. అనుమతి తీసుకోకుండా లేఅవుట్లు వేసి ప్లాట్లను విక్రయించిన నగర పురపాలక సంఘాలు వివిధ కారణాలతో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో క్రమబద్దీకరణకు రియల్టర్లు మొగ్గు చూపడం లేదు. అక్రమ లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన యజమానులకు అవగాహన లేక సరైన పత్రాలు లేకపోవడం, తదితర కారణాలతో ముందుకు రావడం లేదు. ఇలాంటి లేఅవుట్లలోని ప్లాట్ల క్రయవిక్రయాలపై నిషేధం లేకపోవడం మరో కారణం. అనుమతి లేని లేఅవుట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగం



అధికారులు పట్టించుకోకపోవడం మరొక కారణం. అనుమతులు లేని లేఅవుట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు పట్టించుకోకపోవడం మరో కారణం. అక్రమ లేఅవుట్లు ఉంటే వాటి పేరుతో తాము భయపెట్టి వసూళ్లు చేసుకునే దందా కొనసాగించవచ్చు. ప్రతి పట్టణంలోనూ అనుమతి లేని లేఅవుట్ల లేని వివరాలు వారికి తెలిసిన చర్యలు తీసుకునే అధికారం ఉన్నా దరఖాస్తులు రాలేదంటే వారి నిర్లక్ష్యం అర్థం చేసుకోవచ్చు. ప్రతి పట్టణంలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి అసిస్టెంట్ సిటీ ప్లానర్ డీపీవోలు, టీపీఎస్‌లు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు ప్రతి వార్డు ప్లానింగ్ కార్యదర్శి ఉన్నా ప్రయోజనం కనిపించడం లేదు. లేఅవుట్లు ప్లాట్లను క్రమబద్దీకరణకు కూటమి ప్రభుత్వం అనేక రాయితీలు ప్రకటించింది. మొత్తం ఫీజులో 10శాతం రాయితీ ఇచ్చింది. బెటర్‌మెంట్ ఛార్జీని 14 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. స్థల యజమాని నిబంధనల ప్రకారం నిర్మాణం చుట్టూ సెట్‌బ్యాక్ పేరుతో ఖాళీగా ఉంచాల్సిన స్థలంలోనూ మినహాయింపు కల్పించింది. ఒక సారి క్రమబద్ధీకరించుకుంటే ఎప్పుడైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణాలకు తక్కువ రుసుముతో అనుమతులు వస్తాయి.

# ఏఎంఆర్‌పై దాడి.. చెక్‌పోస్టు బాక్సుల ధ్వంసం





**- సిబ్బందిపై బూతుపురాణం చేస్తూ దాడులు**

**బల్లికురవ, నవంబర్ 29, ప్రభాతవార్త**

ప్రభుత్వం నుండి సీజనరేజ్ వసూళ్ల హక్కులను సొంతం చేసుకుని నిర్ధేశిత ప్రాంతాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీనరేజ్ వసూళ్ల చేస్తున్న ఏఎంఆర్ చెకు పోస్టులు, సిబ్బందిపై శనివారం గ్రానైట్ ఫాక్యక్టరీ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య ఆధ్వర్యంలో అక్రమ దందాలు ఎత్తివేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తూ దాడులకు పాల్పడ్డారు. ప్రభుత్వం నుండి హక్కులు పొందిన, ఏఎంఆర్ సీనరీ వసూళ్ల అక్రమదందా ఎలా అవుతుంది అంటూ ప్రశ్నిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, పరోక్షంగా హెచ్చరికలు చేశామని సంబరపడుతున్నారు. వేమవరం నాలుగు రోడ్ల కూడలిలోని రెండు చెక్ పోస్ట్ బాక్సులను, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ఏఎంఆర్ ప్రతినిధి అంజయ్యపై పరుష పదజాలం వాడుతూ దూషిస్తూ దాడి చేశారు. చెక్ పోస్టుల ఏర్పాటు సమయంలోను గుర్తు తెలియని వ్యక్తులు బాక్సులను పలు ప్రాంతాలలో ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళ్తే..ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో గ్రానైట్, కంకర, ఇసుక, గ్రావెల్ క్వారీల నుండి సీనరీ వసూళ్ల చేసే హక్కులను ఏఎంఆర్ సంస్థ సొంతం చేసుకుంది. ఇందుకుగాను రెండేళ్ల కాలపరిమితిలో రూ.1128 కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఈ సంస్థ చెల్లించనుంది. ఇందులో భాగంగానే బల్లికురవ, అద్దంకి, మార్టూరు ప్రాంతాలలో 54 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసే సమయంలో గత మాసంలో బల్లికురవ, ధర్మవరం, మార్టూరు, రాజుపాలెం తదితర ప్రాంతాలలో బాక్సులను ధ్వంసం చేశారు. చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా గ్రానైట్, కంకర, ఇసుక అక్రమంగా తరలించే వ్యాపారులకు తమ ఆటలు సాగవని అర్థం కావడంతో, ఏకంగా సొంత పార్టీ నేతలే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఒక వైపు పోలీసు పర్యవేక్షణ కొనసాగుతూ ఉండగానే ఏఎంఆర్ సిబ్బందిపై దాడులు కొనసాగాయి. తమపై దాడి వ్యవహారాన్ని, ఏఎంఆర్ ప్రతినిధులు బల్లికురవ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## జడ్పీటీసి వేమా నివాసంలో చోరీ

**రూ.10 లక్షల విలువైన బంగారం నగదు అపహరణ**

**చీమకుర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త**



చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు నివాసంలో దొంగలు పడి సుమారు పది లక్షల రూపాయలు విలువైన బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. వారి కుమారుడు ఎల్లయ్య వివాహం జరుగుతున్న సమయంల, 27వ తేదీ గురువారం అర్ధరాత్రి సమయంలో దొంగలు ముందస్తు ప్రాణాలికతో ఈ చోరీకి పాల్పడ్డారు. సుమారు 7 సబర్ల బంగారు ఆభరణాలు, 4.73 లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనకు చెందిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చీమకుర్తి మండలం కె.వి పాలెం లోని శ్రీనివాసరావు వారి కుమారుడు వివాహం సందర్భంగా ఇంటికి తాళాలు వేసుకొని చీమకుర్తిలోని బూచేపల్లి కళ్యాణమండపమునకు సాయంత్రం ఏడు గంటలకు సమయంలో చేరుకున్నారు. వివాహం అయిన తర్వాత శుక్రవారం తెల్లవారు జామున ఇంటికి చేరుకుని తలుపులు తీయడానికి ప్రయత్నించగా తాళం పని చేయనట్టుగా గుర్తించారు. అనుమానం వచ్చి దొడ్డిదారి వైపుకి వెళ్లి చూడగా తలుపులు పగలగొట్టి దొంగలు లోనికి ప్రవేశించినట్టుగా గమనించారు. బీరువా తలుపులు కూడా పగలగొట్టి ఉండటంతో, మొత్తం వెదికారు. ఏడు సవర్ల తూకం కలిగిన సుమారు 5.50 లక్షల రూపాయల విలువైన రెండు బంగారు ఆభరణములు, 4.73 లక్షల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. వేమ శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెదకినప్పటికీ ఎవరూ కనిపించలేదు. ఆ వస్తువుల జాడ తెలియలేదు. దీంతో వారు చీమకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీమకుర్తి సీఐ దాసరి ప్రసాద్ నాయకత్వంలో పోలీసులు చోరీకి గురికాబడ్డ ఇంటిని పరిసరాలను పరిశీలించారు. క్లోస్టిమోను రప్పించారు కేసు దర్యాప్తు జరుగుతోంది.

## సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు అల్పాహారం

**ఒంగోలు, ప్రభాతవార్త**



అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఒంగోలు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు ప్రారంభోత్సవ సందర్భంగా సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష, షహనాజ్ ఆధ్వర్యంలో 500 మంది క్రీడాకారులకు అల్పాహారం (టిఫిన్) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరగాలని ఈ సందర్భంగా నిర్వహించు క్రీడల పోటీల్లో విభిన్న ప్రతిభావంతులు పాల్గొని చూపాలని ప్రతిభ చూపాలని తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయోవృద్ధుల ప్రకాశం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే విభిన్న ప్రతిభవంతుల క్రీడా పోటీలు జయప్రదం కావాలని సూర్య శ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో ఇడ్లీ పొంగల్ వడ తదితర అల్పాహారం అందించి మానవత్వం చాటారని తెలిపారు. ఈ సేవ క్రమంలో చిక్కాల కిరణ్ కుమార్, జనసేవ శ్రీనివాస్ రావు ట్రస్ట్ లోని దివ్యాంగులు పాల్గొన్నారు.



### వైకాపా హయాంలో

# పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యం..

**- ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు ఎందుకు పెట్టారు**

**- జిల్లా ప్రదాత చంద్రన్న పేరు పెడితే విమర్శలెందుకు**



**మార్కాపురం,ప్రభాతవార్త**

వైకాపా ప్రభుత్వ హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విమర్శించారు. మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పురపాలక సంఘంలోని 20వ బ్లాక్లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజల నుద్దేశించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా కాలంలో పశ్చిమ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన వైకాపా పూర్తి చేయకుండానే అంకితం చేశామంటూ మోసం చేశారన్నారు. వైకాపా హయాంలో 29 ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు పెట్టి అమలు చేశారని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంత వెనుకబాటును గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రన్న పేరును మార్కాపురం జిల్లాకు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. జీవించి ఉన్న జగన్ పేరు పెట్టినప్పుడు, చంద్రన్న పేరుకు అభ్యంతరం ఏంటని విమర్శించారు. మార్కాపురం జిల్లా ప్రకటనతో పశ్చిమ ప్రాంతంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయాన్ని ఓరవలేకనే విమర్శలు చేస్తున్నారనారు త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లా ను అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వైకాపా హయాములో రాష్ట్రము దివాలా తీసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంద అన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికలు ఇచ్చిన వాగ్దాన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోయారన్నారు. దోచుకోవడం దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.





## కుందేరు వాగును పరిశీలించిన కలెక్టర్ వినోద్ కుమార్

**చీరాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

నీటి ప్రవాహ తగ్గిన తర్వాత కుందేరు వాగు డ్రైనేజీ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి చీరాల- బాపట్ల మధ్యలో ఉన్న కుందేరు వాగును చీరాల ఆర్డీవో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కుందేరు వాగులో నీటి ప్రవాహం తగ్గిన తర్వాత డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాల మురుగునీటి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కువ నీరు రావడంతో నీరు సక్రమంగా వెళ్ళకపోవడంతో గట్టు తెగిపోవడం వల్ల నీరు పొలాలలోకి వెళ్లడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. నీటి ప్రవాహం తగ్గిన వెంటనే డ్రైన్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గోపికృష్ణ, జలవనరుల శాఖ అధికారులు ఉన్నారు.

Main tab page 6_Main tab page 6.qxd 11/30/2025 1:17 AM Page 1



## చదువు ద్వారానే చైతన్యం

**- యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**

**పెద్దదోర్నాల, నవంబర్ 29, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూరగాని సావిత్రి శనివారం పదవీ విరమణ చేసింది. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన సభకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని పదవి విరమణ చేసిన ప్రిన్సిపాల్ సూరగాని సావిత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చదువు ద్వారానే చైతన్యం కలుగుతుందని, అధ్యాపకవృత్తి ద్వారా అనేక మందిని ప్రయోజకులను చేసి సేవాభాగ్యం లభిస్తుందన్నారు. అలాగే ప్రిన్సిపాల్ సావిత్రి విద్యార్థుల పురోగతికి సేవలందించి పదవి విరమణ చేయడం శుభ పరిణామం అని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పేద విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని, వలస కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని వారి విద్యాభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపుతోందన్నారు. పదవీ విరమణ చేసిన ప్రిన్సిపాల్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ తన సర్వీస్ కాలంలో సహకరించిన అధ్యాపకులు ఉద్యోగులు విద్యార్థినీ, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దోర్నాల మండల కన్వీనర్ షేక్ మాబు, మాజీ కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రావిక్రింది సుబ్బరత్నం, వేమా దాసయ్య, ఇరుకసాని దేవయ్య, జడి లక్ష్మయ్య, దొడ్డ శేషాద్రి, షేక్ మౌలాలి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి టీచర్ల ఆటల పోటీలకు ఎంపిక

**పెద్దదోర్నాల, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండల స్థాయి పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్ మహిళా ఉపాధ్యాయినీలకు త్రోబాల్ ఆటల పోటీలు ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రీడా నైపుణ్యతను బట్టి అద్భుతమైన ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు డివిజన్ స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ తెలిపారు. దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం మండల స్థాయి క్రికెట్(మెన్ టీచర్స్), త్రోబాల్(ఉమెన్ టీచర్స్) నవంబర్ 29వ తేదీన దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, కొండలరావుల ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్ రామానాయక్, పి.తులసి నాయక్, డి.సిద్దు మధుసూదన్, సరస్వతి, అన్నపూర్ణ, సుష్మ బాయిల పర్యవేక్షణలో సెలక్షన్స్ కమిటీ ద్వారా ఎంపిక జరిగింది.

## ఉపాధ్యాయుల క్రీడలను ప్రారంభించిన ఎస్సై చౌడయ్య

**యర్రగొండపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త**



నేటి విద్యాబోధనలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠ్యాంశ బోధనలో నిమగ్నమై మానసిక ఉల్లాసానికి దూరంగా ఉంటున్నారని వారిలో విశ్రాంతి కలిగించడమే కాక మానసిక ఆనందాన్ని పొందడానికి ప్రభుత్వం తొలిసారిగా క్రీడా పోటీలను నిర్వహిస్తుందని మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలు 2025 పేరుతో ప్రభుత్వం ఉపాధ్యాయులందరికి కూడా క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉత్సాహవంతులైన ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను యర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య ముఖ్య అతిధిఆ పాల్గొని ప్రారంభించారు. ఆ తరువాత కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని అందుకు గాని వారికి కొంత మానసిక ఉల్లాసం, విరామం కోసం ప్రభుత్వం క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లునాయక్, ఇన్‌చార్జి హెచ్‌ఎం బాదరయ్య, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ శ్రీను, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శామ్యూల్, శ్యామ్ రాజు, తిరుపతి నాయక్, రవి, ప్రభాకర్, పీడీలు త్రినాధ్, మల్లీశ్వరి చెన్నకృష్ణయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- తాళం వేసి ఉన్న ఓ ఇంటిలో చెలరేగిన మంటలు**

**యర్రగొండపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం దాపులో శనివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు అగ్నిమాపక సిబ్బంది రావడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. యర్రగొండపాలెం పట్టణంలోని సాయిబాబా గుడి వీధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం దాపులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న జ్ఞానేశ్వర తాను అద్దెకు ఉంటున్న ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పొంగ మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. హుటాహుటిన ప్రజలు అగ్ని మాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది క్షణాల మీద చేరుకొని ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోని గ్యాస్ సిలిండర్‌ను తప్పించడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంటిలో ఉన్న పెద్ద సైజు టీవీ షార్ట్ సర్క్యూట్‌తో పేలిపోవడం ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. టీవీ షార్ట్ సర్క్యూట్ కారణంతో మంగలు ఇంటి మొత్తం వ్యాపించడం లోపలి కబోర్డు, ఇంటి కిటికీలు, అద్దాలు మొత్తం కాలిపోయాయి. ఇంట్లో మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తప్పిందని ఆ వీధి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**ఆరా తీసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్:**

తన క్యాంపు కార్యాలయం పరిసరాల్లో జరిగిన ఈ ప్రమాదం ఘటన గురించి తెలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వారి పార్టీ కార్యాలయం సిబ్బందితో చరవాణి ద్వారా విషయం ఆరా తీసినట్లు తెలుస్తుంది.

## ఆపదలో ఉన్న వారికి వైసీపీ అండ

**- బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కన్వీనర్ దోమకాల**

**పుల్లలచెరువు, నవంబర్ 29, ప్రభాతవార్త**



పుల్లలచెరువు మండలం గారపెంట గ్రామ వైసీపీ పార్టీకి చెందిన బొజ్జ శ్రీనివాసులు(చిన్న) ఇంటికి శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని దుండగులు నిప్పంటించడం జరిగిందని, తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సూచనల మేరకు శనివారం తమ నాయకులతో కలిసి చిన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా అనేక విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుల కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా నిలుస్తుందని వారికి ధైర్యం చెప్పారు. ఆ తరువాత నిత్యవసర సరుకులు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర వస్తువుల అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జానకి రఘు, గ్రామ సర్పంచ్ తాటి శ్రీనివాసులు, యూత్ అధ్యక్షులు కంచర్ల దినేష్, కాశిం వలి, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరంగస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**రాచర్ల, నవంబరు 29 ప్రభాతవార్త :**



మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలో గల శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. శనివారం ప్రత్యేక పూజల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల దర్శనానికి ఎటువంటి ఆటంకం కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య అవసరమైన ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక పూజల సందర్భంగా ఆలయంలోని శ్రీవైష్ణవిరావు కాపు బలిజ, శ్రీ గోపాలకృష్ణ యాదవ సత్రాల్లో భక్తులకు ఉచిత అన్నదాన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఉపాధ్యాయుల ఆటల పోటీలు

**త్రిపురాంతకం, నవంబర్ 29, ప్రభాతావార్త :**



మండల స్థాయి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆటల పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు (పురుషులకు క్రికెట్ మరియు మహిళలకు త్రో బాల్)ఆటల పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్‌లో భాగంగా ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ కృష్ణమోహన్, విద్యాశాఖ అధికారులు కేటి మల్లికార్జున నాయక్, టి రాజశేఖర్ రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, వెల్లంపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఏ గోపవనితలు పాల్గొని ప్రారంభించారు. ఈ క్రీడల్లో భాగంగా మహిళలకు త్రోబాల్ గేమ్‌ను, పురుషులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. స్థానిక తహశిల్దార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో త్రిపురాంతకం మండల టీం మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి   ంచారు. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ విధంగా పోటీలు ప్రారంభించడం ఒక శుభ పరిణామమని ఉపాధ్యాయులకు ఆటవిడుపుగా ఉంటుందని, అందరిలో ఒక ఐక్యత భావం కనబడుతుందని అన్నారు. మండలం నుంచి దాదాపు 50మంది పైన ఉపాధ్యాయులు, 50మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఇదే క్రీడా స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జరిగే గేమ్స్ లో కూడా మన మండలం ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షి   ంచారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరూ పాల్గొని ఉపాధ్యాయ క్రీడా పోటీలను చక్కగా నిర్వహించడంలో తమ యొక్క సహాయ సహకారాలు అందించారు.

## గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

**ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు, నవంబరు 29 ప్రభాతవార్త :**



గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజల తమ సమస్యలు తెలుసుకుని వారి నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ప్రజలు తమకు ఎటువంటి సమస్యలు ఉన్న టీడీపీ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ తనకు తెలియచేయవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు.

## కంభం వైన్‌షాప్‌లో చోరీ..

**రూ.1.50లక్షల నగదు, మద్యం బాటిళ్ళు అపహరణ**

**కంభం, నంవంబరు 29 ప్రభాతవార్త :**



కంభం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ విజయ దుర్గ వైన్ షాప్‌లో దొంగలు పడి వైన్ షాప్ క్యాష్ కౌంటర్లో దాచిన 1.50 లక్షల నగదు, కొన్ని మద్యం బాటిల్లును ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే కంభం ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఉన్న విజయదుర్గ వైన్ షాప్‌లో షాపు యజమానులు శుక్రవారం అమ్మిన మద్యం బాటిళ్లసొమ్ము రూ.1.50లక్షల కౌంటర్లో ఉంచి షెట్టర్ వేసి ఇళ్ళకి వెళ్లారు. శనివారం ఉదయం వైన్‌షాప్ యజమానులు షట్టర్ తెరిచి షాపులోకి వెళ్ళగా క్యాష్ కౌంటర్ తెరచి ఉండడం అందులో ఉంచిన నగదు లేకపోవడంతో దొంగతనం జరిగిందని నిర్ధారణకు వచ్చి వెంటనే కంభం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంభం సీఐ మల్లికార్జున సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. దొంగలు వైన్ షాప్ వెనుక వైపు నుంచి లోపలికి వచ్చి వైన్ షాప్ లోఅమర్చిన సీసీ కెమెరాలు, మానిటర్, హార్డ్ డిస్క్ మొత్తం పీకి వేసి సమీపంలోని ఇరిగేషన్ మురుగు కాలువలో పడేశారు. అనంతరం తాపీగా నగదు, మద్యం బాటిళ్ళను తీసుకెళ్లినట్టు తెలిసింది. కంభం సిఐ మల్లికార్జున షాప్‌లో దొంగతనం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం సాయంత్రం ఒంగోలు నుంచి క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వరికోత వారం రోజుల పాటు వాయిదా వేసుకోండి

**మార్కాపురం, నవంబరు 29, ప్రభాతవార్త :**



దిత్వ తుఫాను రాబోవు నేపథ్యంలో మార్కాపురం మండలంలోని భూపతి పల్లి, మాల్యవంతునిపాడు, వేముల కోట, కొండేపల్లి, కోలభీమునిపాడు, పెద్ద నాగులవరం గ్రామాలలో పండించిన వరి పంటను వెంటనే కోయకుండా వారం రోజుల తరువాత కోయవలసిందిగా తహశిల్దార్ చిరంజీవి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి బుజ్జిభాయిలు రైతులకు తెలియజేశారు. దండోరా ద్వారా కూడా గ్రామాలోని రైతులకు ఈ సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయిలు మాట్లాడుతూ ఈ వారం రోజులు వరి పంటను కోయకూడదని, పొలాల్లో ఉన్న ఇతర పంటలు (ప్రత్తి) రెండు రోజుల్లో వర్షం పడక ముందే కోసిపెట్టాలని రైతులకుకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రం మార్కెట్ యార్డ్‌లో సోమవారం నుంచి ప్రారంభమవుతోందని, పత్తి కొనుగోలు కోసం రిజిస్ట్రేషన్లు రైతుల నుంచి చేయబడతాయని వివరించారు. భూపతిపల్లి గ్రామంలో రైతులతో మాట్లాడి, తుఫానును దృష్టిలో ఉంచుకుని రైతులు ఇన్ని రోజుల వరకూ వరి పంటను కోయకుండా ఉండాలని తహశిల్దారు చిరంజీవి, మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి నోటీసులు జారీ చేశారు.

## ఎమ్మెల్యే ముత్తుములని ఘనంగా సన్మానించిన టీడీపీ నాయకులు

**గిద్దలూరు, నవంబరు 29 ప్రభాతవార్త :**



మార్కాపురం జిల్లా ప్రకటించడంతో గిద్దలూరు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం సందడి వాతావరణంతో మార్మోగింది. కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. శనివారం ఉదయం స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. మార్కాపురం జిల్లా సాధనలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాత్ర ఎంతో విశేషమైందని, వెనుకబడిన గిద్దలూరును అభివృద్ధి పట్టాలపై నడపటమే ఎమ్మెల్యే లక్ష   ్యమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేపట్టబోయే పనులు గ్రామాలకు ప్రయోజనకరంగా ఉండాలి

**రాచర్ల, నవంబర్ 29, ప్రభాతవార్త**




2026 - 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ కింద చేపట్టబోయే పనులు ప్రజలకు, గ్రామాలకు ప్రయోజనకరంగా ఉండాలని మండల ఇన్చార్జి ఎంపీడీవో ఐ వెంకటేష్ అన్నారు. మండలంలోని రాచర్ల చిన్నగానిపల్లి, అనుములపల్లి గ్రామాల్లో శనివారం ఉపాధి పనులకు సంబంధించి పిఆర్‌ఏ, గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన చిత్రపటాన్ని సిద్ధం చేసి చేసిన పనులు, పని దినాలు, కూలీల వివరాలను సంబంధిత అధికారులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ ఆర్ మహాలక్ష్మి   ్మ దేవి, ఈసీ జే నాగేశ్వరరావు, కార్యదర్శులు ఎంవి నాయక్, ఎం శిరీష దేవి, ఏవి సురేష్, ఉపాధి సిబ్బంది, టిడిపి నాయకులు డి కాశిరెడ్డి, ఎస్ కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండ దేవస్థానానికి పూజా సామాగ్రి అందజేత

**అద్దంకి, నవంబరు 29, ప్రభాతవార్త :**



సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి నైవేద్యం, అన్నప్రసాదాల ఏర్పాటుల కోసం అవసరమైన పూజాసామగ్రిని సాహితీ కౌముది సంస్థ సభ్యులు అంకితభావంతో విరాళంగా అందజేశారు. సాహితీ కౌముది సంస్థ సభ్యులు వారణాసి రఘురామశర్మ స్వామివారి నైవేద్య ప్రసాదం తయారికోసం 15 వేల రూపాయల విలువ చేసే ఇత్తడి పాత్రలను దేవస్థానానికి సమకూర్చగా, చప్పిడి వీరయ్య 10 వేల రూపాయల విలువ గల కూర బక్కెట్లు, 150 స్టీల్ గ్లాసులు, జగ్గులు వాటర్ పైపులను విరాళంగా అందిచేశారు. దేవాలయ కార్యకలాపాలకు అవసరమైన ఈ వస్తు సామాగ్రిని సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు వారి కమీటీ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, నూతి ప్రసాదు,మద్దా ఆంజనేయులు స్వీకరించి దాతలకు ధన్యవాదాలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి, అన్నప్రసాదాల నిర్వహణలో ఇలాంటి సేవా కార్యాలు ఎంతో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు.

## అద్దంకి పట్టణంలో మినీ బైపాస్ ఏర్పాటుకు కొలతలు ప్రారంభం

**అద్దంకి , నవంబరు 29, ప్రభాతవార్త :**





అద్దంకి పట్టణంలో రేణింగవరం రోడ్డు నుండి మేదరమెట్ల రోడ్డు వరకు మినీ బైపాస్ ఏర్పాటు కొరకు అద్దంకి మున్సిపల్ అధికారులు కాలువ కట్ట ఇరురోడ్లపై హద్దు ఏర్పాటు చేసేందుకు శనివారం కొలతలు ప్రారంభించారు. రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అదేశాలమేరకు ఎన్ఎస్‌పి కాలువ కట్ట ఇరువైపులా బైసాస్ రోడ్డు నిర్మాణం కొరకు ఈ కొలతలను ప్రారంభించారు. రేణింగవరం, అద్దంకి రోడ్డు గరటయ్య కాలనీ సమీపం నుండి అద్దంకి-మేదరమెట్ల రోడ్డు పల్లా శ్రీరాములు నివాస గృహం వరకు కాలువ కట్ట రెండు వైపులా 1.5 కిలోమీటర్ల నిడివి కలిగిన రోడ్డు నిర్మాణం కొరకు 17కోట్ల రూపాయలతో ఈ పనులను ప్రారంభించనున్నారు. అందు కొరకు హద్దులు ఏర్పాటు చేసే కొలతలను మున్సిపల్ అధికారులు ప్రారంభించారు.

## టీచర్స్ గేమ్స్ 2025లో డివిజన్ పోటీలకు టీంలు ఎంపిక

**అద్దంకి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త,**





సంతమాగులూరు మండలంలో శనివారం సంతమాగులూరు ప్రభుత్వ ఉననత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన టీచర్స్ గేమ్స్ 2025 లో చీరాల డివిజనల్ స్థాయి పోటీల ఎంపిక కుగాను మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు రెండు విభాగాలుగా నాలుగు టీం లుగా ఏర్పడి ఉపాధ్యాయులు క్రికెట్ ఫర్ మెన్ టీచర్స్‌గాను , ఉపాధ్యాయనిలుత్రోబాల్ ఫర్ ఉమెన్స్ లో ఆటల్లో పోటీ పడ్డారు.పోటీలలో పాలొనగన్న వారిలో ఉత్తమ త్రిభావంతులను గుర్తించి డివిజన్ స్థాయి పోటీలకు ఒక్కో టీం సభ్యులను ఎంపిక చేశారు. క్రికెట్‌కు ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు డి దినేష్ కుమార్, ఎంఈఓ, కెప్టెన్ పి వెంకట్రావు (పీడీ),(స్కూల్ అసిస్టెంట్, నాన్ లాంగ్వేజెస్)బూరగ వాసు మహిమ కుమార్ ఎండి జహీరుద్దీన్,స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజెస్‌డివి రమణారావు ఏ నాగ సుబ్బారావు ఎండి అమీర్ జానీ మసనం శ్రీనివాసరావు,సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ఎస్ కే అమీర్ భాష బాలాజీశ్వర రావు జి శౌరయ్య పెద్ద ఆదం బాబు తుమ్మ రామాంజనేయులు పివి రమణ కొండ నాయక్ వీరేంద్ర లు ఎంపిక కాగా త్రో బాల్ ఫర్ ఉమెన్ టీచర్స్ కు ఎం అరుణ, జె దాక్షాయని, డి తబిత, డి లీలారాణి, ఎస్.కె షహనాజ్ బేగం, సిహెచ్ శ్రీదేవి, వి ఏసమ్మ ఎస్‌నాగేంద్రమ్మ, సిహెచ్ స్వాతి, సిహెచ్ విజయ లక్ష్మి   ్మ, కె పద్మ, కే మోహన్ అంజలి, ఆర్ శ్యామల లు ఎంపిక అయినట్లు మండల విద్యాశాఖ అధికారి వేమవరపుకోటేవ్వరరావు తెలిపారు. చీరాలలో డివిజన్‌స్థాయి పోటీలు డిశంబరు 13న జరుగుతాయిన ఆ ఆటల్లో ఎంపికకాబడి ఉపాధ్యాయులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## జరుగుమల్లిలో స్వామిత్వ గ్రామ సభ

**జరుగుమల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త**





జిల్లా పంచాయతీ అధికారి ఒంగోలు వారి సూచనల మేరకు జరుగుమల్లి పంచాయతీ నందు శనివారం స్వామిత్వ ఫేస్-2 సంబంధించిన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా నుంచి వచ్చిన 2351 పీపీఎంఎస్ గానూ 1281 పీపీఎంఎస్ జీటీ, వెక్టొరైజేషన్ పూర్తి అయిన తరువాత క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో 1281 పీపీఎంలు జనరేట్ కాబడిన వాటిని ఆస్తులు యజమానులుకు గ్రామసభలో వినిపించారు. ఎనెగ్జర్-1 నందు తీర్మానం చేసి సర్పంచ్ కసుకుర్తి పున్నారావు అనధ్యక్షతన ఎనెగ్జర్-2 నందు 279 మంది యజమానుల అంగీకారం తీసుకోవడం జరిగిందన్నారు. ఎనెగ్జరీ-3 నందు గ్రీవెన్స్( 4 అభ్యంతరాలు) లు నమోదు చేయడమైంది. మిగిలిన 998 పీపీఎంల వారు మైగ్రేషన్ కారణంగా అందుబాటులో లేరు. వారికి వాట్సప్ ద్వారా సర్వే చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, డిప్యూటీ ఎంపీడీవో, పీడీవో, పాక్స్‌అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన

**మార్టూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**




రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో మార్టూరు గవర్నమెంట్ హాస్పిటల్ నుండి కొణిదెన సెంటర్ వరకు ఎయిడ్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు ముద్దుమాల కోటేశ్వర రావు, రొటేరియన్స్ మోటుపల్లి అంకయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ విష్ణు తేజ, డాక్టర్ గార్గేయ, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ సాయి ప్రసాద్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ షారుక్, జోసఫ్, వసంత, హాస్పిటల్ స్టాఫ్, శ్రీనివాస స్కూల్ రోట్రాక్ట్ క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ కోడూరి శేష బ్రహ్మచారి**

**మార్టూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**



రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ కోడూరి శేష బ్రహ్మచారి మార్టూరు పర్యటన సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో మార్టూరు మండల విశ్వబ్రాహ్మణులందరూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేష బ్రహ్మచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం ద్వారా మీకు సహాయం అందించడానికి ప్రయత్నం చేస్తానని అలాగే మీరందరూ అడుగుతున్న కమిటీ హాల్ గురించి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి మార్టూరులో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మార్టూరు విశ్వబ్రాహ్మణులందరూ కోడూరి శేష బ్రహ్మచారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కదలి జగదీష్, ట్రెజరర్ బచ్చా సుధాకర్, కొండిపర్తి నాగు, కొండముది రఘుబాబు, యూత్ నాయకుడు కొండపర్తి వినయ్, ఉండవల్లి కృష్ణమూర్తి, నవులూరి మల్లిఖార్జున, మచ్చా శేషాచారి, గుంటుపల్లి చందు సాయి తదితరులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/30/2025 1:18 AM Page 1



## అన్నదాతకు కొండంత అండగా కూటమి ప్రభుత్వం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ముండ్లమూరు, ప్రభాతవార్త**

రైతుల కోసం రూపొందించిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం ముండ్లమూరు మండలం ,శింగన్నపాలెం గ్రామంలో రైతులతో కలిసి పాల్గొన్న దర్శిటీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ పోడపాటి తేజస్విని, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, స్థానిక నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా పంచసూత్రాలు, కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి. పంట వేసినప్పటి నుండి మార్కెటింగ్ చేసుకునే వరకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. రైతులతో సాగిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న చేసిన ప్రయోజనాలను, రైతులకు మేలు చేసి పంచ సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, శింగన్నపాలెం గ్రామ టీడీపీ నాయకులు వ్యవసాయశాఖ ఏడీ బాలాజీ నాయక్, రైతులు, ప్రజా ప్రతినిధులు, నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సాధారణ సమావేశం



**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**

దర్శి పురపాలక సంఘ పరిధిలోని పురపాలక సంఘ కార్యాలయం నందు చైర్మన్ ఛాంబర్ నందు కౌన్సిల్ సాధారణ సమావేశం జరగడం జరిగింది. సదరు సమావేశం నందు పురపాలక సంఘ పరిధిలోని 1 నుండి 20 వార్డుల నందు ప్రజా ప్రయోజనార్థం అద్దంకి రోడ్డు జొమ్ము కాలువ నందు నూతన వంతెన నిర్మాణం, పొదిలి రోడ్డు నందిలి కటేడు వాగు నందు వంతెన ఎత్తు పెంచడం గురించి చర్చించడం జరిగింది. నూతనంగా జిల్లాల పునర్విభజనలో దర్శిని ప్రకాశం జిల్లా నందు కొనసాగించుట ప్రజలు స్వాగతిస్తున్నారు అని అందుకు కారకులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, అణగాని సత్య ప్రసాద్‌కి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన భవన క్రమబద్ధీకరణ పథకం 2025, అనధికార లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం 2025 లపై చర్చించి క్షేత్ర స్థాయిలో ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేస్తూ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తగు సూచనలు చేయడం జరిగింది.

## ఉపాధ్యాయులకు అట్టహాసంగా ఆటల పోటీలు



**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ ఉత్తర్వులు ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు నిర్వహించే ఆటల పోటీలు మండల స్థాయిలో దర్శి మండలంలో నవంబర్ 29న అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహిళా ఉపాధ్యాయులకు జడ్పీ గర్ల్స్ హైస్కూల్ దర్శి నందు త్రోబాల్ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు కే.మాలకొండయ్య, బి.రమాదేవి ప్రారంభించారు. మండల రెవెన్యూ డివిజన్ జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పోటీలు ఉపాధ్యాయులకు వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక, శారీరక ప్రశాంతత కొరకు, క్రీడలను ప్రోత్సహించుటకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు స్రవంతి, అనసూయ, అరుణ, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన టీడీపీ నాయకులు దిరిశాల



**ముండ్లమూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని వేములబండ గ్రామానికి చెందిన వరగాని గురవయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని, అదే గ్రామానికి చెందిన దార్ల అంజయ్య మరణించగా వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించిన వేములబండ గ్రామ టీడీపీ నాయకుడు దిరిశాల శ్రీనివాస్ (పాలశ్రీను), ఈ సందర్భంగా పాల శ్రీను మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్నగా ఉంటామని ఓటమి ప్రభుత్వం నుండి వచ్చేటువంటి పథకాలని అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాల శ్రీనుకి ఇరు కుటుంబాలు , ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములబండ గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో కవలలు జననం



**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**

దర్శి మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన పి.తిరుపతమ్మ(25)కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారమివ్వగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంకటరెడ్డి, గౌస్ బాషా సంఘటనా స్థలానికి చేరుకొని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన అనంతరం అక్కడి వైద్యులు తిరుపతమ్మకు తరలించిన అనంతరం అక్కడి వైద్యులు తిరుపతమ్మకు కేవల పిల్లలు గర్భంలో ఉండటం, రక్తహీనత కల్లి ఉండటంతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలను రిఫర్ చేయడం జరిగింది. మరలా 108 వాహనంలో ఒంగోలు వెళ్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికంగా అవ్వడం వలన వెల్లంపల్లి సమీపంలో వాహనంను పక్కగా ఆపి 15-20 నిమిషాల వ్యవధిలో ఇద్దరు కవల పిల్లలు 108 వాహనంలోనే 3 జన్మించడం జరిగింది. ఇద్దరిని 108 సిబ్బంది ఈఎంటీ గౌసభాషా, ఫైలెట్ వెంకటరెడ్డి ఒఈ మహేష్ అభినందించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### - ఏఐసీసీ కార్యదర్శి జావిద్ నవీన్



**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి జావిద్ నవీన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కార్యక్రమంలో భాగంగా దర్శి పట్టణంలోని పీజీఎన్ కాంప్లెక్స్‌లో శనివారం దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర అసంఘటిత కార్మికుల చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. గడియారస్తంభం సెంటర్లో ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి పీజీఎన్ కాంప్లెక్స్ వరకు జరిగింది. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి జావిద్ నవీన్ మాట్లాడుతూ బీజేపీ దేశంలో దుర్మార్గమైన పాలన చేస్తుందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ వైసీపీ రెండు రెండేనని ఎద్దేవ చేశారు. తెలంగాణాలో రేవంత్‌రెడ్డి పరిపాలన బాగుందని తెలిపారు. కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం వెనుకబడి ఉందని, కొత్త జిల్లాలు చేస్తున్న క్రమంలో కురిచేడు, దొనకొండ మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు కలిసి రావాలని, నేను దేనికైనా త్యాగం చేస్తానని ఆమరణ దీక్షకు సైతం వెనుకాడేది లేదని కైపు స్పష్టం చేశారు. బూచేపల్లి, గొట్టిపాటి లక్ష్మీ తీరుపై ఆయన విమర్శించారు. దొనకొండను పారిశ్రామిక కేంద్రంగా చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదా, గుంటూరు కాంగ్రెస్ ఇన్‌చార్జి జాన్, ఇరిగినేని వివిధ మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఘాట్ చింతల సమీపంలో రోడ్డు ప్రమాదం



**పెద్దదోర్నాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం శ్రీశైలం ఘాట్ రోడ్డు చింతల - తుమ్మలబయలు మార్గమధ్యంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగం అదుపు తప్పి ఆర్టీసీ బస్సు కారు ఢీ కొట్టుకున్నాయి. దీంతో కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వారికి అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది. కారులో ప్రయాణిస్తున్న ఏలూరుకి చెందిన ముగ్గురికి ప్రాణాపాయం తప్పింది. కారు ముందు బాగం దెబ్బతింది. పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిద్దలూరులో ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం

**గిద్దలూరు, నవంబరు 29 ప్రభాతవార్త :**



గిద్దలూరు పట్టణంలోని స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో శనివారం ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి నెల ఆర్ఓ ఆధ్వర్యంలో జరిగే ఈ ఎన్నికల సమీక్షా సమావేశంలో అన్ని పార్టీలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ, టీడీపీ, జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రతి రాజకీయ పార్టీ బూత్ ఏజెంట్‌ల జాబితాను సమర్పించాలని, సూచనలు 2025 తాజా ఓటర్ లిస్ట్ మ్యాపింగ్‌పై సమీక్ష, ఎన్నికల విధానాల్లో పారదర్శకత, సమన్వయంపై చర్చించారు. ఈ సమావేశంలో తహశిల్దార్ ఆంజనేయ రెడ్డి, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి విగ్రహ ప్రతిష్టకు త్వరితగతిన స్థల పరిశీలన చేయాలి

### 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్

**గిద్దలూరు, నవంబరు 29 ప్రభాతవార్త :**

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహ ఏర్పాటుకు తగిన స్టలపరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఒంగోలు ఆఫీస్‌లో సీనియర్ నాయకులు రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథిగా, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్టకు స్థలాన్ని సేకరించిన వెంటనే విగ్రహ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ, మీడియా ఇంచార్జి ధనిశెట్టి రాము పాల్గొన్నారు.

## అనుములవీడులో రైతన్న మీకోసం

**రాచర్ల, నవంబర్ 29 ప్రభాతవార్త :**



మండలంలోని అనుములవీడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శనివారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులు సమస్యలు తెలియజేయాలని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో సుమారు5700 మంది రైతుల అవసరతలు, సమస్యలకు సంబంధించి సమాచారాన్ని సేకరించామని ఆ సమస్యలను గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్‌లో పొందుపరిచి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, సర్పంచ్ లతీఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించవచ్చు

**అద్దంకి, నవంబరు 29, ప్రభాతవార్త :**

అద్దంకి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఆదివారం విద్యుత్ రెవెన్యూ కార్యాలయములో బిల్లులు చెల్లించుటకు కౌంటరు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ విద్యుత్ బిల్లులను సమయానికి చెల్లించవలసినదిగా అద్దంకి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. విద్యుత్ బిల్లులు అద్దంకి, మార్టూరు రెవెన్యూ కార్యాలయములలో చెల్లించవచ్చు.

## పిఎంఏవై గృహ నిర్మాణ దరఖాస్తుల గడువు డిసెంబర్ వరకు పొడిగించాలి

### సిపిఎం జిల్లా నాయకులు బాలకోటయ్య

**గిద్దలూరు, నవంబరు 29 ప్రభాతవార్త :**




పిఎంఏవై (ప్రధానమంత్రి ఆవాజ్ యోజన)గృహ నిర్మాణాల దరఖాస్తుల గడువును డిసెంబర్ వరకు పొడిగించాలని సిపిఎం జిల్లా నాయకులు వి బాలకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం పార్టీ సభ్యుల సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం నందు టి ఆవులయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న బాలకోటయ్య మాట్లాడుతూ గ్రామాలలో చాలామంది ప్రజలకు అవగాహనలేమి కారణంచేత, సర్వర్ సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో పీఎంఏవై పథకానికి నిరుపేదలు చాలామంది దరఖాస్తు నమోదు చేసుకోలేదని అన్నారు. దరఖాస్తు గడువు తేదీని డిసెంబర్ వరకు పొడిగించాలని కోరారు. ఈ పథకం కింద చాలామంది నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని ఈ సొంత ఇంటి కల నెరవేరాలంటే గడువును పొడిగించాలని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు డి తామస్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్‌రికార్డ్స్‌లో చిన్నారి దేసు కిషన్ దత్తా

**అద్దంకి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం ఏల్చూరుకు చెందిన చీతిరాల శ్రీనివాసరావు కుమార్తె అద్దంకి వాస్తవ్యులు దేసు ప్రమోద్ లక్ష్మిసుకన్యల కుమారుడు దేసు కిషన్ దత్తాను వయస్సు 4 సంవత్సరముల 15రోజులు. అయితేనేం కిషన్ దత్తా తన తల్లి గర్భంనుండే గణితం పై పట్టు సాదించినట్లు అందులోనూ ఆంగ్లభాషలో చెప్పే సంఖ్యలను ఒకటి నుండి కోట్ల వరకు ఎటు వంటి తడబాటు లేకుండా లక్షరం తప్పులేకుండా 30 సెకన్లలో 30 అంకెలు నాల్గవ ఎక్కం వేసి ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు చేసుకున్నాండు. అంతర్జాలం లో ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రంచ వ్యాపితంగా 4 సంవత్సరాల 15 రోజుల వయస్సులో ప్రత్యేక ప్రతిభకు గుర్తింపు , మేధస్సు జ్ఞాపక శక్తిపై చేసిన పోటీలో కిషన్ దత్తా తన సత్తా చాటాడు. ఒకటి నుండి 13 కోట్ల వరకు నిర్వాహకులు అంగ్లంలో చెప్పగా ఒక్క తప్పులేకుండా అంకెల్లో వేసి తన విజ్ఞానాన్ని జ్ఞాపక



శక్తిని నిరూపించుకున్నాడు. 2021 సెప్టెంబర్ 3న ఆంధ్రప్రదేశ్‌లోని అద్దంకిలో జన్మించిన దేసు కిషన్ దత్తాను గర్వంగా అభినందిస్తున్నారుదేసు ప్రమోద్, లక్ష్మీ ్మ సుకన్య (ఏల్చూరు అమ్మాయి)దంపతుల కుమారుడు, చాలా చిన్న వయస్సులోనే అతను తనతో మాట్లాడే ఏ సంఖ్యనైనా వ్రాయగలడు, గణిత పట్టికలను నమ్మకంగా పఠించగలడు, ఇది అతని పదునైన జ్ఞాపకశక్తి మరియు ప్రారంభ అభ్యాస సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. సెప్టెంబర్ 18, 2025న అతని పేరు అధికారికంగా 4 సంవత్సరాల మరియు 15 రోజుల వయస్సులో ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయబడింది. ఈ గుర్తింపు అతని నైపుణ్యాలకు మరియు భవిష్యత్తు కోసం అతని ప్రకాశవంతమైన సామర్థ్యానికి ప్రశంసగా నిలుస్తుంది. ఈమేరకు దేసు కిషన్ దత్తా కు ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు ప్రంచ రికారునడ దృవీకరణ సర్టిఫికేట్ ను కోరియర్ చేసి అద్దంకిలోని దేసు కిషన్ దత్తా ఇంటికి అందజేశారు. చిన్న వయస్సులోనే విశేష ప్రతిబ కనబరిచిన చిన్నారిని అభినందనలతో ముచెత్తుతున్నారు.

## నేడు ఉచిత వైద్యశిబిరం

**రాచర్ల, నవంబరు 29 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన రాచర్ల స్పందన ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని స్పందన విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణానికి చెందిన ఉదయానంద వైద్యశాల సిబ్బంది ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని, గుండె, క్యాన్సర్, కళ్ళు, ఎముకలు, కీళ్లు, తదితర వ్యాధులకు ఉచితంగా చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు.

## అనిల్- తేజశ్రీ రిసెప్షన్ వేడుకకు హాజరైన సత్యనారాయణరెడ్డి

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మండాది కృష్ణారెడ్డి కుమారుడైన అనిల్ కుమార్‌రెడ్డి- తేజశ్రీల వివాహ రిసెప్షన్ శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకలో కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(సీఈసీ) సభ్యుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, బంధువులు, స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థులు

**వేటపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త**



69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు కడప జిల్లాలో డిసెంబర్ 7వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపధ్యంలో మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థి కే.వినయ్ కుమార్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ నహీదా తెలిపారు. నవంబర్ 28న రోటరీ క్లబ్ ఒంగోలు వారు చీరాలలో నిర్వహించిన చెస్ పోటీలలో అండర్-17 విభాగంలో సంపత్ కుమార్ ప్రథమ స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో టి.జైకృష్ణ, ఎం.హే మంత్‌లు పిలిచారు. అండర్-14 విభాగంలో పి.దేవరాజు, పి.అనిల్ ప్రథమ స్థానం కైవసం చేసు కోగా కే.రఘు ద్వితీయ స్థానంలో నిలిచి జనవరి 14, 2026న ఒంగోలు రోటరీ క్లబ్ నిర్వహించ నున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందనసభలో పీఈటీ కే.మమత,పాఠశాల ఇతర బోధన సిబ్బంది,విద్యార్థులను అభినందించారు.

## పలు ఆశ్రమాలకు బియ్యం బహుకరించిన అమరా

**చీరాల, నవంబర్ 29, ప్రభాతవార్త**



చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ నందు అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ అమరా వీరాంజనేయులు పెండ్లి రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి ఒక బస్తా బియ్యం, చైతన్య మనో వికాస కేంద్రంనకు ఒక బస్తా బియ్యం, శ్రీకృష్ణ గోశాల ప్రెసిడెంట్ దేవకి సుబ్బారావుకి గోవుల పోషణ నిమిత్తం రూ.2,500లు నగదు అందజేశారు. సభ్యులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, నారాయణమూర్తి, రవి, శివాంజనేయ ప్రసాద్, మధు, చలపతి, రమేష్, నరసింహారావు, చెంగలరాయుడు, నాగ వీరభద్రాచారి, దరియా సాహెబ్, సాంబశివరావు, మురళి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూళ్లు, కాలేజీలు ఉన్న ప్రాంతాల్లో స్పీడ్ లిమిట్‌ను పాటించాలి

**పెద్దదోర్నాల, నవంబర్ 29, ప్రభాతవార్త**



దోర్నాలలో రహదారిభద్రతపై పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీలు ఉన్న ప్రాంతాల్లో వాహనదారులు తప్పనిసరిగా స్పీడ్ లిమిడ్ లో పాటించాలని విజ్ఞప్తి చేశారు. అదే క్రమంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని దోర్నాల ఎస్సై వి.మహేష్ హెచ్చరించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల విద్యార్థులకు ప్రాణాలకు ప్రమాదం ఏర్పడేఅవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యాసంస్థల పరిసరాల్లో వేగం అదుపు చేసుకోవాలన్నారు. విద్యార్థుల రక్షణ అత్యంత ముఖ్య మని, సురక్షిత వేగం సురక్షిత ప్రయాణం అన్న సూత్రాన్ని ప్రతి ఒక్క డ్రైవర్ పాటించాలని ఎస్సై మహేష్ కోరారు. తల్లిదండ్రులు, బస్సు డ్రైవర్లు ఆటో డ్రైవర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, స్కూల్ ప్రారంభం ముగింపు సమయాల్లో అదనపు జాగ్రత్తలు మరిచిపోవద్దన్నారు. ప్రమాదాలను ముందుగా నివారించడమే ప్రధాన బాధ్యతని అన్నారు. ఇందుకు సహకరించాలని ఎస్సై కోరారు. వేగం కన్నా పిల్లల ప్రాణం ముఖ్యమని, పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు మీ వాహనాన్ని స్లో చేయండి, పిల్లలు అకస్మాత్తుగా రోడ్లపైకి వచ్చే ప్రమాదం ఉంది. స్కూల్ కాలేజీ జోన్‌లో హారన్ వాడడం నిషేధం. మొబైల్ చూస్తూ డ్రైవ్ చేయకండి, తల్లిదండ్రులు పిల్లలకు రోడ్డు సేఫ్టి గురించి అవగాహన కల్పించండి. స్కూల్స్/ కాలేజీ యాజమాన్యం పిల్లలు రోడ్డు దాటేటప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని, అందరూ మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ పాటించాలని ఎస్సై మహేష్ కోరారు.

## గుడిపాడు, ఏరువారిపల్లిలో స్వామిత్వ గ్రామ సభలు నిర్వహణ

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



కనిగిరి మండల పరిధిలోని గుడిపాడు, ఏరువారిపల్లి గ్రామాల్లో శనివారం స్వామిత్వ గ్రామ సభలతో పాటు సామాజిక తనిఖీ గ్రామ సభలు కూడా నిర్వహించారు. ఈ గ్రామసభల్లో గ్రామ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు, భూ స్వామిత్వ హక్కులు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు సమగ్ర వివరాలు అందించారు. ఎంపీడీవో అబ్దుల్ ఖాదర్ సంబంధిత అధికారులు గ్రామ ప్రజలకు స్వామిత్వ యోజనల వివరాలు, భూ సర్వే పక్రియ, సామాజిక తనిఖీ లక్ష్యం, పారదర్శకతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామిత్వ పట్టాలు గ్రామ ప్రజలకు చట్టబద్ధ హక్కు పొందేందుకు ఎంతగా ఉపకరిస్తాయో వివరించారు. సామాజిక తనిఖీ గ్రామ సభల ద్వారా గ్రామంలోని సమస్యలు, సేవల నాణ్యత పథకాల లబ్దిదారులపై పారదర్శకంగా సమీక్ష జరగడం ప్రజలకు ప్రయోజనకరమని చెప్పారు. గ్రామ సభలకు ప్రజలు మంచి స్పందన చూపించారు.

## పాలకేంద్రాలపై ఫుడ్ సేఫ్టి అధికారులు దాడులు

**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**



దర్శి మండలంలోని చలివేంద్రం గ్రామంలో శనివారం ఫుడ్ సేఫ్టి అధికారులు పాల కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలలో ఆయిల్ కల్తీ కలుపుతు న్నారనే సందేహం తోటి పలు పాల కేంద్రాల ను, పాల సెంటర్లపై తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కలుపుతున్న కొన్ని ప్యాకెట్లు దొరికాయని వాటిని పంచనామ చేసి తదుపరి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## నేడు,రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎంపీ మాగుంట

**చీరాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

నేడు, రేపు ఒంగోలు నగరంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులు పాల్గొననున్నారు. 30న సాయంత్రం 4గంటలకు ఒంగోలు ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 4.30 గంటలకు ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న మాగుంట సుబ్బారామిరెడ్డి వర్ధంతిలో పాల్గొంటారు. 6గంటలకు స్థానిక ఆర్డీఓ ఆఫీసు ఆరణంలోని ఎన్టీఆర్ కళా క్షేత్రంలో జరుగు ఒంగోలు ఒంగోలు కళామిత్ర మండలి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. 6.30గంటలకు ఒంగోలులో ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 1వ తేదీ ఉదయం 8గంటలకు ఒంగోలులో ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు ఒంగోలు పట్టణంలో వివిధ ప్రాంతాలలో అభిమానులు ఏర్పాటు చేయుకి.శే మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటాలకు విగ్రహాలకు పుష్పమాలంకరణ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 9.30గంటలకు ఒంగోలు ప్రకాశం భవనం వద్ద నుండి జిల్లా యంత్రాంగం నిర్వహించు ఎయిడ్స్ ర్యాలీలో పాల్గొననున్నారు. 10గంటలకు ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగు కి.శే మాగుంట సుబ్బరామిరెడ్డి వర్థంతి సభలో టీడీపీ యువ నాయకులు, మాగుంట రాఘవరెడ్డితో కలిసి పాల్గొంటారు. సాయంత్రం 3గంటలకు ఒంగోలు ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## ఉపాధ్యాయులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తాయి

### ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు



**కొమరోలు, నవంబర్ 29 ప్రభాతవార్త :**

విద్యార్థులకు క్రీడలు ఎంత ముఖ్యమో అలాగే ఉపాధ్యాయులకు కూడా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగించి, ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు దోహదపడతాయని స్థానిక మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడల పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక మండల విద్యాశాఖధికారి కావడి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి ఎంపీడీఓ సానికొమ్ము సత్యం మాట్లాడుతూ మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడల పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని, అలాగే జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు. ఎంఈఓ 2 బొర్రా వెంకట రత్నం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని చేకూరుస్తాయని, అంతే కాకుండా క్రీడలు విద్యా భోదన చేసేందుకు ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తాటిచర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ సానికొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపీడీఓ జె. సి. చెన్నారావు,ఎంఈఓలు కావడి వెంకటేశ్వర్లు, బొర్రా వెంకట రత్నం, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ మహబూబ్ సుభాని, మండల పరిధిలో క్రీడల పోటీల్లో పాల్గొనేందుకు హాజరైన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 10_Main tab page 10.qxd 11/30/2025 1:17 AM Page 1



## 'రైతన్న మీ కోసం'తో వ్యవసాయాభివృద్ధికి మరింత తోడ్పాటు

### - కూటగుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి

**హనుమంతునిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి సూచనల మేరకు శనివారం మండల పరిధిలోని కూటగుండ్ల గ్రామ పంచాయతీలో సచివాలయ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాల ద్వారా రైతులకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీ కోసం కార్యక్రమం రైతులకు మరింత తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సందేహాలను నివృత్తి చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి కూడా తోడ్పాడుతుందని, రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దూబగుంటలో ట్రిబుల్ ఐటీ కాలేజీ నిర్మించాలి

**సీఎస్‌పురం, నవంబర్ 29, ప్రభాతవార్త**




వెనుకబడిన ప్రాంతమైన సీఎస్‌పురం, పామూరు మండలాల అభివృద్ధి కోసం ట్రిబుల్ ఐటీ కళాశాలను దూబగుంట వద్దనే నిర్మించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూబగుంట వద్ద ట్రిబుల్ ఐటీ కళాశాలను నిర్మించాలని భావించారని అందుకోసం 2018లో దూబగుంట వద్ద భూమిపూజ కూడా చేశారని గుర్తు చేశారు. భూమి పూజ చేసేందుకు రూ.3 కోటన లమేర ధనం ఖర్చు చేశావు. భూమి పూజ అయితే చేశారు కానీ కళాశాల నిర్మాణం పనులు మొదలు కాలేదన్నారు. ఆపై 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు భూమి పూజ చేసిన చోట కళాశాలను నిర్మించడం ఇష్టం లేక కళాశాలను వేరే చోటకు మార్చారు. అయితే ఐదు సంవత్సరాల కాలంలో కళాశాల నిర్మాణం గురించి పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఈ సమయంలోనైనా ఆయన శిలాఫలకం వేసిన దూబగుంట ప్రాంతంలోనే ట్రిబుల్ ఐటీ కళాశాలను నిర్మించి వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ట్రిబుల్ ఐటీ కళాశాలను దూబగుంట వద్దనే నిర్మించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటో తేదీన పామూరు నుంచి దూబగుంట వరకు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. పామూరు, సీఎస్‌పురం మండలాలకు చెందిన యువతీ, యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు.

## నిజాయితీని చాటుకున్న సుభాని

**పామూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలో అబ్దుల్ కలాం సెంటర్‌లో నివాసం ఉంటున్న షేక్ దిల్దర్ అనే వ్యక్తి ఆటోలో ప్రయాణిస్తూ ఫోన్ మర్చిపోయి వెళ్ళిపోవడంతో ఆటోవాలా సుభాని ప్రయాణికుడిని గుర్తించి వారి ఇంటి వద్దకు వెళ్లి ఫోన్ వారికి అందజేశారు. సుభాని నిజాయితీని మెచ్చుకుని ప్రజలు అభినందించారు.

## వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడిగా సూరసాని చిన్న కాశిరెడ్డి నియామకం

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



కనిగిరి స్థానిక వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ 6వ వార్డు మాచవరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వార్డు పార్టీ బలపరచడం, గ్రామీణ స్థాయి కార్యకలాపాలు, ప్రజా సమస్యలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అందరి ఏకాభిప్రాయంతో మాచవరం వైఎస్సార్ సీపీ నూతన వార్డు అధ్యక్షుడిగా సూరసాని చిన్న కాశిరెడ్డి(రాజబాబు) ను డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రకటించారు. ఆయనకు దుశ్శాలువా వేసి ఘన సన్మానం నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఇన్‌చార్జి సూచించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడు చిన్న కాశిరెడ్డి మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి రుణపడి ఉంటాను. మాచవరం వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం నిబద్ధతతో పని చేస్తాను అని తెలిపారు. అవకాశాన్ని కల్పించిన ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, వార్డు నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమీక్ష సమావేశంలో సూరసాని నర్సా రెడ్డి, బాపట్ల కొండలరావు, సూరసాని చంద్రశేఖర్‌రెడ్డి, కాసుల బాలగురవయ్య, అడపా కోటయ్య, పోతిరెడ్డి శేఖర్‌రెడ్డి, పోతిరెడ్డి సుబ్బయ్య, నాలి శ్రీకాంత్, చీమలదిన్నె రమేష్, వేముల చిన్న కొండలయ్య, సూరసాని కాశిరెడ్డి(బాలకాశి), సూరసాని వెంకటరామయ్య, సూరసాని తిరుపతయ్య, జెన్నిపోగు రూబెన్, ఒంటిపెంట కిషోర్, భూంపల్లి నారాయణ, అడక నాగేశ్వరరావు, నాలి సరేష్, జడ్డు రమణయ్య, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవాక్త**



కనిగిరి మండలం మండాదివారిపాలెం గ్రామానికి చెందిన మండాది కృష్ణారెడ్డి కుమారుడు అనిల్ కుమార్‌రెడ్డి, ఈదుళ్ల రంగారెడ్డి కుమార్తె తేజశ్రీల వివాహ రిసెప్షన్ శుక్రవారం రాత్రి సికింద్రాబాద్‌లోని పిన్ కోడ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ రిసెప్షన్ వేడుకకు కనిగిఱ మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తురకపల్లి సర్పంచ్ రవీంద్రరెడ్డి, సహా బంధువులు ఆత్మీయులు పాల్గొన్నారు.

## అందరికీ సమానంగా జీవించే హక్కు ఉంది

**చీమకుర్తి, నవంబరు 29, ప్రభాతవార్త**

దేశంలో ప్రతి ఒక్కరికి సమానంగా జీవించే హక్కును రాజ్యాంగం ప్రసాదించిందని తహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు. చీమకుర్తి మండలం బండ్లమూడి ఎస్సీ కాలనీ లో మండల తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ పౌరుల యొక్క హక్కులు గురించి వివరించారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలు అందరం చట్టం ముందు సమానులని రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 తెలియచేస్తుందని గ్రామాలలో ఎవరైనా కులవివక్ష చూపినా, అంటరానితనాన్ని ప్రోత్సహించిన సివిల్ రైట్స్ యాక్ట్,1955 లోని ఆర్టికల్ 17 ప్రకారం అది చట్టరీత్యా నేరం మరియు శిక్షార్హం అవుతుందని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని వెంటనే పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. చీమకుర్తి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.ప్రసాద్ మాట్లాడుతూ ఒక పౌరుడిగా గౌరవంగా జీవించే హక్కు అందరికి ఉందని దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలు మరియు వృద్ధులు అందరికీ చట్టం రక్షణ కల్పిస్తుందని ఎవరైనా వారి హక్కులకు భంగం కలిగిస్తే, మీరు ఒంటరిగా లేరు. ప్రభుత్వం, అధికారులు మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని ప్రజలు అధికారుల దృష్టికి పెన్షన్లు, ఇంటి స్థలాలు, డ్రైనేజ్ సమస్యలు మరియు కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉన్నాయని స్థంబాలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ కె.రాఘవేంద్ర, అగ్రికల్చర్ ఏ ఓ భాస్కర్ రావు , మండల విద్యాశాఖ అధికారి1 నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి2 శివాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శాంతిప్రియ, సునీల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏ ఇ చంద్రశేఖర్ , సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లింగయ్య, ప్రసాదరావు , సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్ గ్రామ రెవెన్యూ అధికారి నారాయ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ వెంకట్రావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## రైతు కుటుంబాల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు వెల్లడి

**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



రైతు కుటుంబాల సర్వేను గ్రామాల వ్యవసాయ సహాయకులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు ఆదేశించారు. సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో శనివారం నాడు జరిగిన రైతన్న మీ కోసం 6 ఆరోజుల వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. నీటి ఆధారిత, డిమాండ్ ఆధారిత, పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ఐదు విదానాల కార్యచరణపై జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు రైతులకు వివరించారు. గ్రామాల వ్యవసాయ సహాయకులు అందరూ తమ టీం సభ్యులతో కలిసి అందరి రైతుల వివరాలను ఏపీఏఐఎంఎస్ యాప్ నందు జరతపరచాలన్నారు. చిరుధాన్యాల పంటలను రైతులు సాగు చేయాలని ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌బాబు తన ప్రసంగంలో వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేస్తే భూమిలో కాలుష్యం, మానవ ఆరోగ్యం, దుష్ప్రభావాలను, నివారించవచ్చని, మండల వ్యవసాయాధికారిణి పి.పావని తన ప్రసంగంలో తెలిపారు. పాడి రైతులు గోశాల షెడ్లును ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేనిహరిబాబు ఈ మేరకు రైతులను కోరారు. శనగ పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వాలని, కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న శనగలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని హరిబాబు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి అందించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత 7వేలు నగదుపై ఆయా రైతాంగానికి పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనిఆసరావు, ఎన్ఎస్‌పీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ సంఘ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, మంగమూరు సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, సాగర్ కాలువల నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను, గ్రామ వ్యవసాయ సహాయకులు వేల్పుల అమూల్య, రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేత కిరణ్

**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లో తన గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్నుఉ వైసీపీ రాష్ట్ర ఇంటెలెక్చ్యువల్ ఫోరం జాయింట్ సెక్రటరీ మండవ కిరణ్ కుమార్, మర్యాదపూర్వకంగా కలిశారు.

## రూ.98లక్షలకు సొసైటీ భవన నిర్మాణం చేపడితే కోటి రూపాయలు అవినీతి ఎలా సాధ్యం

**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



వైసీపీ పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో 98 లక్షల రూపాయల వ్యయంతో సంతనూతలపాడులోని సిండికేట్ రైతు సొసైటీకి భారీ స్థాయిలో రెండు అంతస్తుల పెద్ద భవనాన్ని నిర్మిస్తే దీనిలో కోటి రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించడం విడ్డూరంగా ఉందని సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ మాజీ చైర్మన్‌లు మాదాల వెంకటరావు, దుంపా యల్లమందారెడ్డిలు, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి తదితరులు ధ్వజమెత్తారు. గత 48 సంవత్సరాల క్రితం సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ ఏర్పడగా కాంగ్రెస్ పాలనలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మయాంలో సొసైటీకి స్థలాన్ని మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సొసైటీకి 98 లక్షల రూపాయల వ్యయంతో భారీగా రెండు అంతస్తులు భవనాన్ని నిర్మించి జిల్లాలో ఒక రికార్డు సృష్టించినట్లు వారు వెల్లడించారు. దీనిని ఓర్వలేక ఆడిటర్ పర్యవేక్షణలో వారు వెల్లడించారు. దీనిని ఓర్వలేక ఆడిటలర్ పర్యవేక్షణలో వైసీపీపై కావాలని నేటి పాలకులు అవినీతి జరిగిందని ఆరోపించడం మరింత దారుణం అన్నారు. టీడీపీ పాలనలో సంతనూతలపాడులో పెద్ద సొసైటీకి స్థలంను, కానీ భవనాన్ని కడాని నిర్మించిన దాఖలాలు లేదన్నారు. ఇది ప్రతి ఒక్క రైతుకు తెలిసిన విషయమే అన్నారు. ప్రస్తుత ఆడిటర్ కావాలని పాలకుల ప్రోద్భలంతో తమపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ పాలనలో సిండికేట్ రైతు సొసైటీకి పెద్ద భవనాన్ని నిర్మించి ఆస్తిని కూడా పెడితే తమపై అవినీతి ఆరోపణ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. టీడీపీ పాలనలో సొసైటీ అద్దె తెలిసిందేనన్నారు. సొసైటీ భవన నిర్మాణానికి సంబంధించిన నిధులకు ఎం.బుక్ అన్నీ ఉన్నట్టు వారు పేర్కొన్నాఉ. తమ పాలనలో సొసైటీ క్రాప్‌లోన్స్‌కు వడ్డీ తగినంచినట్లు వారు తెలిపారు. అంతే కాకుండా తమ పాలనలో సొసైటీకి భారీ డిపాజిట్లు వివిధ రుణాలు రైతులకు అందించినట్లు వారు వెల్లడించారు. ఇటువంటి తప్పుడు ఆరోపణలు వల్ల డిపాజిట్ దారులు, సొసైటీకి రుణాలు ఇచ్చే బ్యాంకర్స్ ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పుపు ఆరోపణలతో సంతనూతలపాడు నేటి పాలకులు సిండికేట్ రైతు సొసైటీని ఒడ్డును పడేశారని వారు ఆరోపించారు. తాము ఎటువంటి అవినీతికి పాల్పడలేదన్నారు. సొసైటీ ఉద్యోగులే భవన నిర్మాణాన్ని చేపట్టారన్నారు. తమపై చేసిన ఆరోపణలను మాజీ సొసైటీ అధ్యక్షులు వెంకటరావు, యల్లమంద రెడ్డి, వైసీపీ నేత చెంచిరెడ్డిలు ఈ సందర్భంగా ఖండించారు. తాము ఎటువంటి ఎంక్వయిరికైనా సిద్ధమేనని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సొసైటీ మాజీ డైరక్టర్లు తన్నీరు మోహన్‌రావు, కొనికి కోటేశ్వరరావు, కొడవటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి అయ్యప్ప పీఠంలో వైభవంగా అన్నదాన కార్యక్రమం

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీసాయి అయ్యప్ప పీఠం వద్ద శనివారం మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది. 7వేల మంది అయ్యప్ప స్వాములు, భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం అన్నదానం స్వీకరించారు. అయ్యప్ప భక్త బృందం నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి కనిగిరి తాలూకా పరిధిలోని అనేక దాతలు ఉదారంగా సహకరించారు. వారి సహకారంతో మండపారాధన అన్నదానం విజయవంతంగా పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సాయిబాబా దేవస్థానం కమిటీ సభ్యులు, శ్రీ సాయి అయ్యప్ప పఠం శక్తి బృందంకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - బైరెడ్డి, దారపనేని

**పామూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని అనుమునిగిరి ప్రాంతంలో కాశీనాయన అన్నదాన సేవా సత్రంలో శనివారం తెలుగు దేశం పార్టీ నాయకులు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణ కోసం 200 మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాలుష్యం వల్ల ప్రమాదం పొంచి ఉందని ప్రతి ఒక్కరూ పర్యావరణానికి సహకరించి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కాలుష్య ప్రమాదం వల్ల ఎటువంటి విపత్తులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా పచ్చదనాన్ని ప్రతి ఇంటి ముందు విరిసిల్లే విధంగా చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ వాస్తవ్యులు దారపనేని నరసింహనాయుడు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు పరిశీలించి టౌన్ టీడీపీ అధ్యక్షుడు ఫిరోజ్

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి మున్సిపాలిటీ 11వ వార్డు టకారీ పాలెంలో జరుగుతున్న కొత్త డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ పనుల నాణ్యత, పురోగతి, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గురించి వివరాలు తెలుసుకున్నారు. సమస్యలు తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, బూత్ ఇన్‌చార్జ్లు షేక్ ఖాదర్ భాషా, షేక్ లాల్‌భాషా,వార్డు కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



## రైతన్నను రాజును చేయడం టిడిపి లక్ష్యం

### - గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**కొమరోలు, నవంబర్ 29 ప్రభాతవార్త :**



రైతన్నను రాజును చేయాలనే లక్ష్యంతో టిడిపి ప్రభు త్వం 5ప్రధాన విధానాల ద్వారా రైతులకు మేలు చేస్తుం దని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని రాజుపాలెంలో శనివారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రానున్న ఐదేళ్లలో రైతాంగానికి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ సాగుకు సాంకేతికతను చేరవేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సాహం, ప్రభుత్వ పెట్టుబడి సాయం (అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్) లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షలు ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ, జీవన, నానో ఎరువుల వినియోగించాలని రైతులకు సూచించారు. పాడి రైతులకు అండగా నిలిచి, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాల ద్వారా గిద్దలూరు నియోజకవర్గంలోని 37,649 మంది రైతులకు రూ.25.38కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వం నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసి, రైతులను ఆర్థికంగా ఆదుకున్నట్టు తెలిపారు. రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ, 90సబ్సిడీపై డ్రిప్ స్ప్రింక్లర్స్, ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరుశాతం రాయితీపై యంత్ర సామగ్రి పంపిణీ చేసినట్టు తెలియజేశారు. పాడి రైతుల అభివృద్ధి కోసం గోకులాలను ఏర్పాటుచేసి పాడి రంగాన్ని బలపరచడం ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుళరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల పరిషత్ అధికారి సత్యం, ఉద్యానవన శాఖ అధికారి శ్వేత, పశు సంవర్ధక శాఖ అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజుపాలెం కేజీబీవీ కళాశాలను పరిశీలించిన ఎంపీడీవో

**కొమరోలు, నవంబర్ 29 ప్రభాతవార్త :**



కొమరోలు మండలంలోని రాజుపాలెం గ్రామంలోగల కేజీబీవీ పాఠశాల, కళాశాలను ఎంపీడీవో సాని కొమ్ము సత్యం శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలలోని వంటగది, పదవ తరగతి క్లాస్ రూమ్, బ్యూటీషన్ ప్రాక్టికల్ రూమ్, ఇంటర్ విద్యార్థుల స్టడీరూములను ఎంపీడీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంఇఓ కామెడీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపిడిఓ జేసీ చెన్నారావు, కేజీబీవీ ప్రిన్సిపల్ రోజ్ సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తా చాటిన సాయి బాలాజీ స్కూల్ విద్యార్థులు

**మార్కాపురం, నవంబరు 29, ప్రభాతవార్త :**



ఎస్‌జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా సెలక్షన్‌లో శ్రీ సాయి బాలాజీ స్కూల్‌కు చెందిన ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు. కృపావరం, మునేంద్ర, జాయ్ సుశాంత్‌లు అద్భుత ప్రదర్శనతో సెలెక్టర్లను ఆకట్టుకొని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం దక్కించుకున్నారు. ఈ విద్యార్థులు రాబోయే డిసెంబర్ 9 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో జిల్లా తరఫున పాల్గొనబోతున్నారు. గత కొంతకాలంగా స్కూల్ కోచ్ మార్గదర్శకత్వంలో క్రమపద్ధతిగా శిక్షణ పొంది, తమ కృషి, క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్, శిక్షకులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, వారు రాష్ట్ర స్థాయిలోనూ మెరుగైన ప్రదర్శన చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ స్కూల్‌కు, జిల్లా జట్టుకు మంచి పేరు తీసుకురావాలని నిశ్చయంతో ఉన్నారు. శ్రీ సాయి బాలాజీ స్కూల్ నుంచి ఒకేసారి ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం స్కూల్‌కు గర్వకారణమని సాయి బాలాజీ స్కూల్ డైరెక్టర్ పి ప్రకాశరావు, మిగిలిన డైరెక్టర్స్ యాజమాన్య సభ్యులు పేర్కొన్నారు.

## రైతు శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధి - ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, నవంబరు 28, ప్రభాతవార్త :**



మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో శనివారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని, పరిశ్రమల రాకకు ఆటంకాలు ఏర్పడ్డాయని విమర్శించారు. పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లా సాధన కోసం తాము 63రోజుల పాటు నిరాహార దీక్షలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వాడకంతో భూమి, ఆరోగ్యం దెబ్బతింటోందని, ప్రకృతి ఆధారిత ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. పంటలకు గిట్టుబాటు ధరలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ద్వారా రైతులను ఆర్థికంగా బలపరుస్తామని అన్నారు. కరువు లేదా విపత్తులు ఎదురైనపుడు పంట బీమా లభించేందుకు పంటలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలను గ్రామస్థులు తెలుపడంతో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. గ్రామస్తులు మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు.

## మార్కాపురం డివిజన్‌లో స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు

### ఎఫ్‌డిఎస్ఎస్ లేకుండా నడుస్తున్న రెండు బస్సులకు నోటీసులు

### స్కూల్ బస్సు యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను పాటించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు

**మార్కాపురం,నవంబరు 29, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఉప రవాణా శాఖ అధికారి ఆర్ సుశీల పర్యవేక్షణలో మార్కాపురం డివిజన్ పరిధిలోని స్కూల్ బస్సులపై రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కాపురంలో మొత్తం 38 స్కూల్ బస్సులను తనిఖీ చేయగా, వాటిలో (ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టమ్) లేకుండా నడుస్తున్న రెండు బస్సులకు మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు నోటీసులు జారీ చేశారు. నోటీసులో బస్సు యాజమాన్యాలకు 10 రోజుల గడువు ఇవ్వబడింది. ఈ గడువులోగా ఎఫ్‌డిఎస్ఎస్ అమర్చనట్లయితే సంబంధిత బస్సులను సీజ్ చేస్తామని అధికారులు వెల్లడించారు. రవాణాశాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రతి స్కూల్ బస్సులో కింది సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. ఎమర్జెన్సీ ఎగ్జిట్ సక్రమంగా ఉండాలని, ఆ ద్వారం దగ్గర ఉన్న సీట్లు తప్పనిసరిగా తొలగించాలని, ప్రతి సీటు వద్ద సేఫ్టీ హేమర్ ఏర్పాటు చేయాలని, ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ అందుబాటులో ఉండాలని, వెహికల్ ఇంజిన్‌కు తప్పనిసరిగా ఎఫ్‌డిఎస్ఎస్ అమర్చాలని, అదేవిదంగా 2019 అక్టోబర్1 తరువాతి మోడల్ బస్సులకు ఎఫ్‌డిఎస్ఎస్ తప్పనిసరి 2019 అక్టోబరు1 తరువాత తయారైన స్కూల్ బస్సుల్లో ఎఫ్‌డిఎస్ఎస్ ఏర్పాటు చేయడం చట్టబద్ధంగా తప్పనిసరని తెలిపారు. ఈ నిబంధనలను పాటించని పక్షంలో జరిమానాలు విధించడమేకాక బస్సులను సీజ్ చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. స్కూల్ బస్సు యాజమాన్యాలు ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను పాటించాలని, లేని యెడల కఠిన చర్యలు తప్పవని రవాణాశాఖ హెచ్చరించింది.




దిత్వా తుఫాను ప్రభావంతో శనివారం శ్రీలంకలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధానికి గురైన దృశ్యం

# మా కమాండర్ హత్యకు ప్రతీకారం తప్పదు..

## ఇజ్రాయెల్‌కు హెజ్‌బొల్లా చీఫ్ హెచ్చరిక



**బీరూట్, నవంబరు 29:** తమ దళ కమాండర్‌ను చంపినందుకు ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకునే హక్కు తమకు ఉందని హెజ్బొల్లా గ్రూప్ అధినేత నయీమ్ ఖాసెమ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో మరో యుద్ధం వచ్చే అవకాశం ఉందని ఆయన నొక్కిచెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖాసెమ్ టెలివిజన్‌లో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆయుధ కేంద్రాలను వదిలిపెట్టాలనే ఇజ్రాయెల్ డిమాండ్‌ను హెజ్బొల్లా ఇప్పటికే చాలాసార్లు తిరస్కరించింది. ఈనెల 23న బీరుట్ శివారుల్లో జరిగిన దాడిలో హెజ్బొల్లా టాప్ కమాండర్ హైదర్ అలీ తబ్తాబాయ్ మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం తర్వాత హమాస్‌కు మద్దతుగా హెజ్బొల్లా, యెమెన్‌లోని హౌతీలు దాడులు చేసిన విషయం తెలిసిందే. నయీమ్ ఖాసెమ్ మాట్లాడుతూ తమ ప్రతీకార చర్యల సమయాన్ని తామే నిర్ణయిస్తామని చెప్పారు. ఇజ్రాయెల్ విస్తృత వైమానిక దాడులు చేస్తామనే బెదిరింపులకు తాము లొంగబోమనన్న ఆయన కొత్త యుద్ధం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 'యుద్ధాన్ని మీరు ఆశిస్తున్నారా అయితే అది ఎప్పుడైనా సాధ్యమే. అవును, ఈ అవకాశం ఉంది, యుద్ధం రాకపోయే అవకాశం కూడా ఉందని ఖాసెమ్ అన్నారు. ఘర్షణలపై తమ వైఖరి గురించి ఖాసెమ్ స్పష్టంగా చెప్పనప్పటికీ లెబనాన్ తన సైన్యం, ప్రజలపై ఆధారపడి ఇజ్రాయెల్‌ను ఎదుర్కోవడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోప్ లియో రాబోయే లెబనాన్ పర్యటన శాంతిని తీసుకురావడంలో, ఇజ్రాయెల్ దురాక్రమణను ముగించడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అటు, హెజ్బొల్లా సహా దేశంలోని ఇతర మిలిటెంట్ గ్రూపులను త్వరగా నిరాయుధులను చేయాలని లెబనాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో దేశ దక్షిణ ప్రాంతంలో హెజ్బొల్లా ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి లెబనాన్ సైన్యం చేస్తున్న ప్రయత్నాలు సరిపోవని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి అవిచాయ్ అడ్రీ వ్యాఖ్యానించారు. ఖాసెమ్ ప్రసంగం ముగిసిన కాసేపటికే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'హెజ్బొల్లా మోసం చేస్తూ, తమ ఆయుధాలను రహస్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తోంది' అని అడ్రీ ఎక్స్‌లో ఆరోపించారు. అయితే, ఇజ్రాయెల్ తన దాడులు, ఆక్రమణలను కొనసాగిస్తున్నంత కాలం ఆయుధాలను వదులుకోవడానికి తాము సిద్ధంగా లేమని హెజ్బొల్లా స్పష్టం చేసింది.

## 62వ యేట ఆస్ట్రేలియా ప్రధాని వివాహం..



**కాన్‌బెర్రా, నవంబరు 29:** ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ తన ప్రేయసి జోడీ హేడెన్‌ను వివాహం చేసుకున్నారు. 62 ఏళ్ల అల్బనీస్, ఆర్థిక సేవల రంగంలో పనిచేస్తున్న జోడీ హేడెన్‌తో ఒక్కటయ్యారు. ఈ పెళ్లితో ఆయన ఒక అరుదైన రికార్డును కూడా సొంతం చేసుకున్నారు. ఆదేశ చరిత్రలో అధికారంలో ఉండగా వివాహం చేసుకున్న మొట్టమొదటి ప్రధానిగా ఆయన నిలిచారు. కాన్‌బెర్రాలోని ప్రధాని అధికారిక నివాసం ది లాడ్జ్ గార్డెన్‌లో కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఈ వివాహ వేడుక నిరాడంబరంగా జరిగింది. పెళ్లి తర్వాత, వధువు చేతిని పట్టుకుని ఉన్న ఒక వీడియోను మ్యారీడ్ అనే ఒకే ఒక్క పదంతో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మా భవిష్యత్ జీవితాన్ని కలిసి పంచుకోవాలన్న మా ప్రేమను, నిబద్ధతను కుటుంబం, స్నేహితుల ముందు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ జంట ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వేడుకలో అల్బనీస్ పెంపుడు కుక్క టోటో రింగ్ బేరర్‌గా వ్యవహరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2024 వాలెంటైన్స్ డే రోజున అల్బనీస్ ఆమెకు ప్రపోజ్ చేశారు. అల్బనీస్‌కు 2019లో మొదటి భార్యతో విడాకులు కాగా, వారికి నాథన్ అనే కుమారుడు ఉన్నాడు. అయిదేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లో జరిగిన ఒక బిజినెస్ డిన్నర్‌లో అల్బనీస్, హేడెన్‌కు పరిచయం ఏర్పడింది. నూతన దంపతులు సోమవారం నుంచి ఐదు రోజుల పాటు ఆస్ట్రేలియాలోనే హనీమూన్‌కు వెళ్లనున్నారు.

## తండ్రితో గొడవపడి పాక్ సరిహద్దు దాటేసిన భారతీయుడు

### మూడునెలలుగా పాక్ అదుపులోనే ఉన్న పంజాబీ యువకుడు



**గువాహతి, నవంబరు 29:** పాకిస్థాన్‌లోని పంజాబ్ పోలీసులు సరిహద్దులు దాటి వచ్చిన ఒక భారతీయుణ్ణి అదుపులోకి తీసుకున్నారు. పొరపాటున అతడు తమ దేశంలోకి ప్రవేశించాడని తెలిపారు. తండ్రితో జరిగిన వివాదం కారణంగా అతడు ఇంటి నుంచి వెళ్లిపోయి, సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన మూడు నెలల క్రితం చోటు చేసుకున్నప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాక్ భూభాగంలోకి ప్రవేశించిన భారతీయుడిని అరెస్టు చేసినట్లు పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అసోంకు చెందిన 31 ఏళ్ల బీజే సింగ్ ఆగస్టు 16న పంజాబ్ సరిహద్దును దాటి తమ దేశంలోకి ప్రవేశించాడని అక్కడి అధికారులు వెల్లడించారు. సరిహద్దు ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. బీజే సింగ్ దాదాపు 100 రోజులుగా తమ ఆధీనంలో ఉన్నాడని వారు పేర్కొన్నారు. విచారణ సందర్భంగా అతడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో లాహోర్ నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాసూర్ పోలీస్ స్టేషన్‌కు అతడిని అప్పగించినట్లు అధికారులు తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా తండ్రి బర్జన్ సింగ్‌తో గొడవపడి ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు బాధితుడు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. అతడు తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించినందుకు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు: ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 యేళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది. 2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే 2012లో వారు విడిపోయారు. ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను అని ఆమె మాజీ భర్త హయత్ ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు. ఈ క్రమంలోనే హర్యానాలోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారి తీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ మహిళా విభాగం జమాత్ ఉల్ మోమినాత్ సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలంవైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఎఎన్ఎస్ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రటకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

## కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జైస్వాల్ కన్నుమూత




**కాన్పూర్, నవంబరు 29:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శ్రీప్రకాశ్ జైస్వాల్ (81) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో తుదిశ్వాస విడిచారు. నగరంలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉంటున్న ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా విషమించడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి, ఆ తర్వాత రీజెన్సీ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 1944 సెప్టెంబర్ 25న కాన్పూర్‌లో జన్మించిన జైస్వాల్, తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో సొంత నగరంతో విడదీయరాని బంధాన్ని కొనసాగించారు. 1989లో కాన్పూర్ మేయర్‌గా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన ఆయన, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాన్పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై 1999, 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలుపొందారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ2 ప్రభుత్వంలో కీలకమైన బొగ్గు శాఖతో పాటు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. సౌమ్యుడిగా, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా పేరున్న జైస్వాల్‌ను ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ ఓబీసీ నాయకుడుగా గుర్తింపు ఉంది. 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన మృతి పారిశ్రామిక ప్రాంతమైన కాన్పూర్‌లో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయనకు మంచి పేరుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. జైస్వాల్ భౌతికకాయాన్ని శనివారం ఉదయం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచి, మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.

## లక్షలాది ప్రాణాలను కాపాడిన 'మీజిల్స్' టీకా

### ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి



**బెర్న్, నవంబరు 29:** తట్టు (మీజిల్స్)పై పోరాటంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వ్యాక్సిన్ విస్తృత పంపిణీలో గత 24 యేళ్లలో మీజిల్స్ మరణాల్లో 88 శాతం తగ్గుదల కనిపించిందని తాజా నివేదికలో పేర్కొంది. ఈ టీకా ద్వారా రెండున్నర దశాబ్దాల్లో 59 మిలియన్ చిన్నారుల ప్రాణాలు రక్షించినట్లయ్యిందని తెలిపింది. ప్రజారోగ్య చరిత్రలో అత్యంత విజయవంతమైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిందని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. మీజిల్స్ మరణాల సంఖ్య ఇటీవల భారీగా తగ్గింది. 2000లో 7,77,000 మరణాలు నమోదు కాగా, గతేడాది 95,000 మంది చిన్నారులు చనిపోయారు. ప్రపంచ వ్యాప్తంగా మరణాల సంఖ్య తగ్గుతున్నప్పటికీ కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. 2000లో 3.8 కోట్ల కేసులు నమోదు కాగా 2024లో 1.1 కోట్ల కేసులు నమోదయ్యాయి. కరోనాకు ముందు యేడాదిలో (2019)తో పోలిస్తే గతేడాది ఈ కేసులు 8 లక్షలు అదనంగా రికార్డయ్యాయి. తూర్పు మధ్యధరా ప్రాంతంలో అత్యధికంగా 86 శాతం పెరగగా, యురోపియన్ ప్రాంతంలో 47శాతం, ఆగ్నేయాసియాలో 42 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఆఫ్రికాదేశాల్లోకేసులు (40 శాతం), మరణాలు (50 శాతం) తగ్గడం గమనార్హం. ఇక్కడ విస్తృతంగా వ్యాక్సిన్ పంపిణీ చేయడం వల్లే పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల అనేక ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నప్పటికీ, పోషకాహారం, మెరుగైన వైద్యం అందుబాటులో ఉండడంతో మరణాల సంఖ్య తక్కువగానే ఉంటోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. 'ప్రపంచంలో వేగంగావ్యాపించే వైరస్ మీజిల్స్. ఇది సరిహద్దులను లెక్కచేయదు. ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందిస్తే, వ్యాప్తికి అడ్డుకట్ట వేయడంతోపాటు ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. తద్వారా అన్ని దేశాల నుంచి ఈ వ్యాధిని తరిమికొట్టవచ్చు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డా. టెడ్రోస్ అధనోమ్‌పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్ఓ నిబంధనల ప్రకారం రెండు డోసుల్లో ఈ టీకా తీసుకుంటే వైరస్ వ్యాప్తిని 95 శాతం అడ్డుకోవచ్చు.



## భారత్‌తో సైనిక సహకార ఒప్పందం ఆమోదించిన రష్యా పార్లమెంట్

**మాస్కో, నవంబరు 29:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సిద్ధమవుతున్న వేళ మాస్కో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. భారత్‌తో కుదుర్చుకున్న సైనిక సహకార ఒప్పందాన్ని రష్యా పార్లమెంట్‌లో ఆమోదించింది. పుతిన్ పర్యటనకు కొన్ని రోజుల ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో రక్షణ రంగంలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. మాస్కోలో జరిగిన కార్యక్రమంలో రష్యా రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, ఆ దేశంలో భారత రాయబారి వినయ్ కుమార్‌లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఇప్పుడు దీనికి చట్టబద్ధత కల్పిస్తూ రష్యా పార్లమెంట్ ఆమోదముద్ర వేయనుంది. దీంతో ఇరు దేశాల మధ్య సైనిక బంధం మరింత బలోపేతం కానుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు వచ్చేనెల 4, 5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన గౌరవార్థం ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య మరిన్ని కీలకఒప్పందాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# ఇక గందరగోళం లేదు

## డికెతో 'టిఫిన్' మీటింగ్ తర్వాత సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబరు 29:** కర్ణాటక సిఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కెసి వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెర దించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. బిజెపి, జెడిఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డికె ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికలపై దృష్టి సారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పనిచేస్తానని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని హైకమాండ్ ఏం చెప్పినా దానిని అందరం అనుసరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సిఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సిఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదేపదే ఖండిస్తున్నా ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్దూ, డికె నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## నేషనల్ హెరాల్డ్‌కేసులో తీర్పు వచ్చే 16కు వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్న నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ కోర్టు కీలక నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ ఫిర్యాదును (ఛార్జ్‌షీట్) విచారణకు స్వీకరించాలా వద్దా అనే అంశంపై తన నిర్ణయాన్ని వచ్చేనెల16కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే ఈరోజు తీర్పు వెలువరిస్తారని భావించినప్పటికీ, దానిని వాయిదా వేశారు. గతంలో ఈడీ సమర్పించిన అదనపు ఆధారాలు, పత్రాలను కోర్టు పరిశీలించిన నేపథ్యంలో ఈ నెల 7న తీర్పును రిజర్వ్ చేసింది. లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, నిధుల ప్రవాహం, అద్దె రసీదులను మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని కోర్టు భావిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రచురణకర్త అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కేవలం రూ. 50 లక్షల నామ మాత్రపు చెల్లింపుతో కాంగ్రెస్‌నేతలు అక్రమంగా చేజిక్కించుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా ఈ కుట్ర జరిగిందని, అందులో సోనియా, రాహుల్ గాంధీలకు మెజారిటీ వాటాలు ఉన్నాయని ఈడీ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ కేసులో సోనియా, రాహుల్‌తో పాటు కాంగ్రెస్ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దూబే తదితరులను మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద నిందితులుగా చేర్చారు. అయితే, కాంగ్రెస్ నేతలు ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. 2012లో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి చేసిన ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 16న కోర్టు వెలువరించబోయే నిర్ణయంతో ఈకేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

# సంక్షిప్తంగా..

## అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసుకు కేంద్రంగా మారిన అల్ ఫలా యూనివర్సిటీలో ఇటీవల అధికారులు సోదాలు చేశారు. కీలక నిందితురాలైన షాహీన్ షహీద్ ఉన్న గదిలో దాదాపు రూ.18 లక్షల నగదు దొరికినట్లు విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ పలు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ నగదు మొత్తాన్ని వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కార్యకలాపాల కోసం ఉపయోగించేందుకే దాచినట్లు తెలుస్తోందని ఆంగ్ల మీడియా పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎన్ఐఎ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు.

## 90 యేళ్ల వయసులో ఎన్నికల్లో పోటీ!



**తిరువనంతపురం, నవంబరు 29:** కేరళలో వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ప్రధాన రాజకీయపార్టీల మధ్య తీవ్రపోటీ నెలకొంది. ఈ క్రమంలో ఓ 90యేళ్ల వృద్ధుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగడం చర్చనీయాంశంగా మారింది. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన నారాయణ్ నాయర్‌కు 90 యేళ్లు. ఆయన అశమన్నూర్ గ్రామ పంచాయతీ రెండో వార్డు నుంచి ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకిదిగుతున్నారు. తెల్లచొక్కా, ధోతీ ధరించిన నారాయణ్ వణుకుతున్న స్వరం తోనే ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థులు కార్యకర్తలు, మద్దతు దారులతో ప్రచారాలు నిర్వహిస్తుండగా నారాయణ్ ఒంటరిగా ప్రజల నివాసాలకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ వయసులో ఎన్నికల్లో పోటీకి దిగడంపై ఓ విలేకరి ప్రశ్నించగా ఆయన బదులిస్తూ వయసు దేనికీ అడ్డుకాదన్నారు.

## పోలీసులపై పెట్రోలుపోసి నిప్పంటించిన నిరసనకారులు



**చండీగఢ్, నవంబరు 29:** రోడ్‌వేస్ కార్మికుల ఆందోళనలో నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. చేతిలోని బాటిల్స్‌లో ఉన్న పెట్రోల్ పోలీసులపై చల్లారు. ఒక పోలీస్ అధికారికి నిప్పంటించడంతో ఆయనకు కాలిన గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ నిరసనకారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో ఈ సంఘటన జరిగింది. స్థానిక కాంట్రాక్ట్ రోడ్‌వేస్ ఉద్యోగులు తమ డిమాండ్ల కోసం నిరసనకు దిగారు. కొందరు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు. వారి చేతుల్లో పెట్రోల్ ఉన్న బాటిల్స్ ఉన్నాయి. నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు పోలీ సులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఘర్షణ జరిగింది.

## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. వరుసగా 15వ రోజు కూడా గాలి నాణ్యత 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) శనివారం ఉదయం 7 గంటలకు విడుదల చేసిన డేటా ప్రకారం, ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్338గా రికార్డయింది. ముందు రోజు నమోదయిన నమోదైన 385 ఏక్యూఐతో పోలిస్తే ఇది స్వల్పంగా మెరుగుపడినప్పటికీ, పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. నవంబర్ నెలలో దాదాపు ప్రతీరోజూ గాలి నాణ్యత ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు కాలుష్య కారకాలు చెదిరిపోవడానికి అనుకూలంగా లేనందున, రానున్న వారంలో కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని వాతావరణ ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉండగా, కాగా మరోరెండురోజులు పొగమంచు ఉంటుందని, గరిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ తెలిపింది.

## ఇండిగో, ఎయిర్‌ఇండియాలకు సౌర రేడియేషన్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు తీవ్ర అంతరాయం కలగనుంది. ఈ సంస్థలు వినియోగిస్తున్న ఎయిర్‌బస్ ఎ320 ఫ్యామిలీ విమానాల్లోని ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్‌లో ఒక సాంకేతిక సమస్యను గుర్తించడంతో, దానిని సరిదిద్దేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 200 నుంచి 250 విమానాలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. తీవ్రమైన సౌర రేడియేషన్ కారణంగా ఎ320 విమానాల్లోని ముఖ్యమైన ఫ్లైట్ కంట్రోల్ డేటా దెబ్బతినే ప్రమాదం ఉందని విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఈ సమస్యను పరిష్కరించడానికి సాఫ్ట్‌వేర్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అమరిక అవస రమని, దీనివల్ల విమాన సర్వీసులపై ప్రభావం పడుతుందని ఎయిర్‌బస్ ఒక ప్రకటనలో తెలిపింది.

30-11Pg6exHMNWJQE_30-11Pg6exHMNWJQE.qxd 11/30/2025 12:13 AM Page 1



# ఉలిక్కిపడ్డ నెల్లూరు - గంజాయి అమ్మకాలను అడ్డుకున్నందుకు హత్య

### - పట్టుకోబోయిన పోలీసుల పై దాడి - గంజాయి మాఫియా కిరాతకం

**నెల్లూరు క్రైం, నవంబర్ 29, ప్రభాతవార్త:** గత రెండు మూడు నెలలుగా ప్రశాంతంగా ఉన్న నెల్లూరు నగరంలో శుక్రవారం సాయంత్రం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు సమీపంలో జరిగిన హత్య, తదనంతరం నిందితులను పట్టుకు పోయిన పోలీసులపై గంజాయి బ్యాచ్ కత్తితో దాడి, నిందితుల్లో ముఖ్యుడైన వ్యక్తిపై పోలీసుల కాల్పులు.. వెరసి నెల్లూరు నగరం ఒక్కసారిగా ఉలికిపాటుకి గురైంది. జిల్లా ఎస్పీగా అజిత వేజెండ్ల బాధ్యతలు స్వీకరించాక గతంతో పోలిస్తే నెల్లూరులో ప్రశాంత వాతావరణం కనిపించింది. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న పటిష్టమైన చర్యల వలన రౌడీయిజం కాస్త తగ్గిందనే చెప్పాలి. అయితే పట్టబగలు శుక్రవారం జరిగిన పెంచల హత్య పోలీసుల పనితీరును మరోసారి ప్రశ్నించేలా చేసింది. నెల్లూరు గ్రామీణ పరిధిలోని హౌసింగ్ బోర్డు ఆర్డిటి కాలనీలో నివాసముండే కె. పెంచలయ్య అనే వ్యక్తిని గంజాయి బ్యాచ్ కిరాతకంగా హత్య చేసింది. తమ కాలనీలో ఎటువంటి డ్రగ్స్ అమ్మకాలు జరగకుండా పెంచలయ్య అడ్డుకుంటూ పోలీసులకు సమాచారం ఇస్తున్నాడని కారణంతో అక్కడ గంజాయి అమ్మకాలు సాగించే ఓ మహిళ, ఓ రాజకీయ నేత ప్లాన్ ప్రకారం తమ అనుచరులైన గంజాయి బ్యాచ్ చేత ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలోనే నిందితులు మూతబడిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో తలదాచుకున్నారని సమాచారం రావడంతో రూరల్ జి వేణు నేతృత్వంలో సిబ్బంది వారిని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లారు. అక్కడ ఆదినారాయణ అనే హెడ్ కానిస్టేబుల్ పై హత్య కేసులో ప్రధాన నిందితుడైన జేమ్స్ కత్తితో దాడి చేశాడు. వెంటనే కానిస్టేబుల్ కేకలతో అప్రమత్తమైన సీఐ ఆత్మరక్షణ కోసం తొలుత గాల్లోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ జేమ్స్ లో మార్పు కనిపించక పోవటంతో కాల్పులు జరపాల్సి వచ్చిందని రూరల్ డిఎస్పీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, నిందితుడు జేమ్స్ లను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదినారా యణను పోలీసు ఉన్నతాధికారులు పరామర్శించారు.

# కలువాయి ప్రజల కడుపుకోతకు గురికావద్దు

### తిరుపతిలో కలువాయిని కలపవద్దు - నెల్లూరులోనే ఉంచాలంటు ఆందోళన

### - వేలాది మందితో భారీర్యాలీ




**కలువాయి (నెల్లూరు) నవంబర్ 29 ప్రభాతవార్త** కలువాయిని తిరుపతిలో కలిపి మా బిడ్డల గోష్టకు గురికావద్దంటు మండలకేంద్రమైన కలువాయిలో వేలాది మంది ఆందోళనకు దిగారు. కలువాయి తిరుపతికి 140 కిలోమీటర్లు, అదే నెల్లూరు 69 కిలో మీటర్లు, మేమంతా సోమశిల డ్యామ్‌కింద వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగించే ప్రజలం. అసలు మాకు తిరుపతికి సంబంధం ఏమిటని వారు తీవ్రంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వం గూడూరుడివిజన్ తిరుపతిలో కలిసి దిద్దుకోలేని తప్పు చేసింది . అప్పట్లో ప్రతపక్షంలో ఉన్న టిడిపి మా ప్రభుత్వం రాగానే గూడూరును నెల్లూరులో కలుపుతామని మాట ఇచ్చిన చంద్రబాబునాయుడు ఆమాటను మరచిపోయారా అని ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా వద్దు.... నెల్లూరు జిల్లానే ముద్దు అంటు కలువాయిలో అన్ని వర్గాల ప్రజలు నిరసన ర్యాలీలతో హోరెత్తించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని గూడూరు డివిజన్‌లోకి మారుస్తు ప్రభుత్వం నుండి వెలువడిని గెజిట్ వలన మండలంలోని ప్రజలు తీవ్ర ఆందోళన వెళ్ళ బుచ్చారు. ఈక్రమంలో కలువాయి యువత పిలుపు మేరకు శనివారం కలువాయమ్మ దేవస్థానం నుండి తహసిల్దారు కార్యాలయం వరకు వేలాది మంది పాల్గొని ర్యాలీని నిర్వహించి తహసిల్దారు కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ముందుగా బస్టాండ్ కూడలి నందు మానవ హారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. తిరుపతి వద్దు కలువాయి సేవ్ అనే నినాదంతో గ్రామం మారు మ్రోగింది. ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ప్రజలు మాట్లాడుతు ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని వదలి 75 కిలోమీటర్లు దూరంలో ఉన్న గూడూరు డివిజన్‌కు రెవిన్యూ డివిజన్‌కు మార్చడం ఎంత వరకు సమంజసమని వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు డివిజన్ తిరుపతి జిల్లా అవడం వల్ల రెవిన్యూ డివిజన్‌లో పనులు నిమిత్తం పేద,మధ్య తరగతి వారు తిరుపతి జిల్లాకు 140కిలో మీటర్లు దూరం వెళ్లాలంటే ప్రయాణం ,పరిస్థితుల నిమిత్తం పడే కష్టాలు వర్ణతాతీంగా ఉంటుందని వారు వెళ్ళ బుచ్చారు. అదే విధంగా 69 కిలోమీటర్లు దూరంలో ఉన్న నెల్లూరు అయితే అన్ని విధలా మండల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. రాబోయే రోజులలో అవసరం నిమిత్తం జిల్లా హెడ్‌క్యాటర్ తిరుపతికి వెళ్ళాలంటే ఒక్కరోజు పడుతుందని,అదే నెల్లూరుకి అయితే విద్యాపరంగా,హాస్పటల్స్ పరంగా వ్యాపార పరంగా ప్రయాణ పరంగా ఉండే సౌకర్యాన్ని గుర్తు చేశారు.ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ,పలు కార్యాలయాలకు వెళ్ళి సమస్యలు తెలపాలంటే 140 కిలోమీటర్లు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు తో ఎంతో అనుబంధం ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి కలపడం సరికాదని

కలువాయి మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేస్తామని అన్నారు.

# ఎంఆర్‌పై దాడి.. చెక్ పోస్టు బాక్సుల ధ్వంసం - సిబ్బందిపై దాడులు



**అద్దంకి(బల్లికురవ), నవంబర్ 29, ప్రభాతవార్త** ప్రభుత్వం నుండి సీజనరేజ్ వసూళ్ల హక్కులను సొంతం చేసుకుని నిర్దేశిత ప్రాంతాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీనరేజ్ వసూళ్ల చేస్తున్న ఏఎంఆర్ చెకు పోస్టులు, సిబ్బందిపై శనివారం గ్రానైట్ ఫాక్యక్టరీ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య ఆధ్వర్యంలో అక్రమ దందాలు ఎత్తివేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తూ దాడులకు పాల్పడ్డారు. ప్రభుత్వం నుండి హక్కులు పొందిన, ఏఎంఆర్ సీనరీ వసూళ్ల అక్రమదందా ఎలా అవుతుంది అంటూ ప్రశ్నిస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, పరోక్షంగా హెచ్చరికలు చేశామని సంబరపడుతున్నారు. వేమవరం నాలుగు రోడ్ల కూడలిలోని రెండు చెక్ పోస్ట్ బాక్సు లను, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ఏఎంఆర్ ప్రతినిధి అంజయ్యపై పరుష పదజాలం వాడుతూ దూషిస్తూ దాడి చేశారు. చెక్ పోస్టుల ఏర్పాటు సమయంలోను గుర్తు తెలియని వ్యక్తులు బాక్సు లను పలు ప్రాంతాలలో ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో గ్రానైట్, కంకర, ఇసుక, గ్రావెల్ క్వారీల నుండి సీనరీ వసూళ్ల చేసే హక్కులను ఏఎంఆర్ సంస్థ సొంతం చేసుకుంది. ఇందుకుగాను రెండేళ్ల కాలపరిమితిలో రూ.1128 కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఈ సంస్థ చెల్లించనుంది. ఇందులో భాగంగానే బల్లికురవ, అద్దంకి, మార్టూరు ప్రాంతాలలో 54 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసే సమయంలో గత మాసంలో బల్లికురవ, ధర్మవరం, మార్టూరు, రాజుపాలెం తదితర ప్రాంతాలలో బాక్సు లను ధ్వంసం చేశారు. చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా గ్రానైట్, కంకర, ఇసుక అక్రమంగా తరలించే వ్యాపారులకు తమ ఆటలు సాగవని అర్ధం కావడంతో, ఏకంగా సొంత పార్టీ నేతలే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఒక వైపు పోలీసు పర్యవేక్షణ కొనసాగుతూ ఉండగానే ఏఎంఆర్ సిబ్బందిపై దాడులు కొనసాగాయి. తమపై దాడి వ్యవహారాన్ని, ఏఎంఆర్ ప్రతినిధులు బల్లికురవ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# తిరుమలకొండకు పాత డీజిల్ ,పెట్రోల్ వాహనాలు బ్యాన్?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆధ్యాత్మిక నగరం...యాత్రాస్థలం తిరుపతిలో రోజురోజుకూ పెరిగినకాలుష్యశాతాన్ని నియంత్రించడంలో భాగంగా పుణ్యక్షేత్రం తిరుమలకు పాత డీజిల్, పెట్రోల్‌తోనడిచే వాహనాలకు త్వరలోనే చరమగీతం పాడాలనే కార్యాచరణ టిటిడి రూపొందిస్తోంది. ఇందుకోసం యాత్రికులు కూడా వీలైనంత వరకు విద్యుత్ వాహనాలను వినియోగించుకునే దిశగా టిటిడి అవగాహన కల్పించనుంది. తిరుపతినుండి తిరుమలకు ఘాట్‌లో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరిగిపోతోంది. పర్యావరణం కూడా కలుషితమవుతోందని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలకొండపై వాయు, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాలవినియోగంపై టిటిడి అధికారులు ఇప్పటికే దృష్టిపెట్టారు.

# పంచాయతీలో వృద్ధుడిపై జగ్గయ్య పేట పోలీసుల వేధింపులు

### వారి కళ్లెదుటనే అపార్ట్‌మెంట్ నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఓ వృద్ధుడు సివిల్ పంచాయతీలో పోలీసుల జోక్యం చేసుకుని అత్యంత అసభ్య అశ్లీల పదాలతో దూషించారు. దాంతో తీవ్రంగా మనస్తాపం చేందిన ఆ వృదుడ్డు వారి ఎదుటనే అపార్ట్‌మెంట్‌నుంచి దూకి దుర్మర్ణం పాలయ్యారు. పోలీసుల వేధింపులు తాళలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యాకు పాల్పడిన ఈ సంఘటన పట్ల దళిత.బహుజన సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు దున్నా వెంకటేశ్వరరావు కుమారుడు చలనచిత్ర రంగంలో పనిచేస్తున్నట్లు సమాచారం. అతనితో కొందరికి లావాదేవిలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వెంకటేశ్వరరావు కుమారునితో ఆర్దిక పేచీలు ఉన్న వ్యక్తి జగ్గయ్యపేటలో రాజకీయ పలుకుబడిని వినియోగించి అతన్ని పోలీసు స్టేషన్ పిలిపించారు. సివిల్ సెటిల్ మెంట్ లో తలదూర్చారు. తీవ్రంగా బెదిరించారు. దాంతో అతను మనస్తాపానికి గురయి తండ్రికి విషయం చెప్పాడు. ఈ విషయంపై దున్నా వెంకటేశ్వరరావు పోలీసులను సంప్రదించాడు. సివిల్ పంచాయతీలో వారి జోక్యాన్ని ప్రశ్నించారు. ఈ క్రమంలో అతన్ని నీ అంతు చూస్తామంటూ పోలీసులు బెదిరించంతో పాటు నందిగామలో వృద్ధుడి ఇంటికి వెళ్ళి జగ్గయ్యపేట పీఎస్ కు చెందిన భాను అనే కానిస్టేబుల్ బెదిరింపులకు పాల్పడ్డారు. అంతేకాకుండా తీవ్ర దూషణలు చేసారు. కానిస్టేబుల్ బెదిరింపులతో భయాంధోలనకు గురైన వృద్ధుడు వేగంగా పరుగులు తీస్తూ . ఇంటి పై నుండి దూకాడు. తీవ్రగాయాలతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి అతన్ని కుటుంబ సభ్యులు తరలించారు. చికిత్స పొందుతూ వెంకట రావు మృతి పోలీసుల తీరుపై కుటుంబ సభ్యులఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరిగిన కానిస్టేబులు డబ్బులు ఏగవేసి. ఆత్మహత్య చేసుకుంటే అతనిపైనే కేసు నమోదు చేస్తారని. తనకు ఏమీ కాదని తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడని సమాచారం!

# దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షల విరమణకు ఏర్పాట్లు :ఇఒ వికె శీనా నాయక్



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే భవానీ దీక్ష విరమణ మహోత్సవాలను పకడ్బంధీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఏర్పాట్లపై ఇఒ తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రధాన నిర్ణయాలను, ఏర్పాట్లను వివరిస్తూ దీక్ష విరమణలు జరిగే ఐదు రోజుల్లో 7లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అగ్నిప్రతిష్టాపన, శతచండీయాగం, గిరి ప్రదక్షణలు తదితర క్రతువులు, 3 హోమగుండాల ఏర్పాటు చేసి ప్రధాన క్రతువులు నిర్వహిస్తామనా న్నరు. ప్రత్యేక క్యూలయిన్లు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్, ప్రసాదం, అన్నదానం పంపిణీలకు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల భద్రతకు 3వేల మంది పోలీసులతో పటిష్ట ఏర్పాట్లుంటాయన్నారు. ఈ ఐదు రోజులపాటు ఆర్జిత సేవలన్నీ రద్దు చేశామన్నారు. డిసెంబర్4న కలశజ్యోతి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. 30 లక్షల ప్రసాదాలు సిద్ధం చేస్తామన్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్లలో కలిపి 19 ప్రసాదం విక్రయ కేంద్రాలుంటాయన్నారు. కేశఖండన కోసం 950 మంది క్షురకులను నియమించామని దీబీఘాట్ అదనంగా ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురుభవానీలు/ భవానీలకు ప్రత్యేక నమోదు చేస్తామన్నారు. విధుల్లో వుండే సిబ్బందికి, ఇతర శాఖల వారికి ఐడికార్డులు జారీ చేస్తామన్నారు. 9 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గంలో మార్గదర్శన బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. దీక్షలు ప్రారంభానికి ముందుగానే అన్నదానం మెను బోర్డు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ పనులన్నీ వారం ముందుగా పూర్తి చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం భవానీ దీక్ష 2025 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.



# సిఎం సభకు నల్లమాడు ప్రజావేదిక సిద్ధం

**పర్యటన ఏర్పాట్లు ఆదివారం సాయంత్రానికి పూర్తి - గోపీనాథ పట్నంలో పెన్షన్లు పంపిణీ**

**ఏలూరుప్రభాతవార్త** ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శనివారం సాయత్రం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, సంబంధిత అధికారులులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేడరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిసెంబరు 01వ తేదీన (సోమవారం) ఉంగుటూరు మండలం పర్యటన ఖరారు అయిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లును ఆదివారం సాయంత్రానికి పూర్తిచేస్తామని అన్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేడర్ సమావేశ సభాస్థలి, గోపినాథ పట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల పంపిణీ మరియు లబ్ధిదారులు గృహాలు, తదితర ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. ఏక్కడ ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల అధికారులు కేటాయించిన పనులు పూర్తి చెయ్యుటలో నిమగ్నమై ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదివారం సాయంత్రానికి పూర్తి చెయ్యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అసాధారణ భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ గృహాలు, ప్రజావేదిక, తదితర ప్రాంతాలు, ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి జల్లెడ పట్టామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లును కట్టుదిట్టం చేశామని అన్నారు. పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతరం భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణచంద్రరావు, ఆర్.సుస్మిత, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ లు, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారుముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిసెంబర్, 1వ తేదీన ఏలూరు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్, 1 వ తేదీ ఉదయం 10 . 30 ని.లకు తాడేపల్లి మండలం ఉండవల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి, 10. 55 ని.లకు ఉంగుటూరు మండలం గొల్లగూడెం చేరుకొని, ప్రజాప్రనిధులు, అధికారులను కలుసుతారు. 11. 10 ని.లకు గొల్లగూడెం నుండి బయలుదేరి ఉంగుటూరు మండలం గోపినాథపట్నం చేరుకొని,

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి, ఆయా కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసు కుంటారు. 11. 40 ని.లకు గోపీనాథపట్నం నుండి బయలుదేరి, నల్లమాడ చెరుకుని ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

# నిద్రిస్తున్న యువకుడి దారుణ హత్య

### పాత కక్షల నేపథ్యంలో ఘాతుకం - తణుకు మండలం పైడిపర్రులో దారుణం - పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

**తణుకు, ప్రభాత వార్త:** ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ చివరికి హత్యకు దారి తీసింది. పాత కక్షలు నేపథ్యంలో జరిగిన ఈ ఘాతుకంలో తణుకు మండలం పైడిపర్రు డ్రైవర్స్ కాలనీకు చెందిన శిరాళం ప్రభాకర్ (28) మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. తణుకు రూరల్ పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం... తణుకు మండలం పైడిపర్రు డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న శిరాళం ప్రభాకర్, కందుల శ్రీను స్నేహితులు కాగా వీరిద్దరు ఇరుగుపొరుగు ఇంట్లో నివాసం ఉంటున్నారు. ప్రభాకర్ డ్రైవర్‌గా పని చేస్తుండగా శ్రీను ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా వీరిద్ధరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. శ్రీను సమీప బంధువువైన మహిళతో ప్రభాకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని భావించి ఇటీవల అతన్ని హెచ్చరించాడు. ఈ క్రమంలో మూడ్రోజుల క్రితం శ్రీను తలపై ప్రభాకర్ బలంగా కొట్టడంతో గాయమైంది. దీన్ని అవమానంగా భావించిన కందుల శ్రీను తన స్నేహితుడైన పైడిపర్రుకు చెందిన కాపకాయల గణేష్‌తో కలిసి ప్రభాకర్‌పై దాడి చేయాలని ప్రణాళిక చేశారు. దీంతో శుక్రవారం రాత్రి వీరిద్దరూ మద్యం తాగి శుక్రవారం అర్థరాత్రి దాటాక ఇంట్లో నిద్రిస్తున్న శిరాళం ప్రభాకర్‌పై దాడికి పాల్పడ్డారు. తనతో తెచ్చుకున్న చాకుతో ప్రభాకర్‌పై విచక్షణా రహితంగా దాడి చేశారు. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో శ్రీను అక్కడి నుంచి పారిపోయాడు.

గణేష్‌ను స్థానికులు పట్టుకున్నారు. తీవ్రంగా గాయపడిన ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న తణుకు రూరల్ సీఐ బి.కృష్ణకుమార్, ఎస్సై కె.చంద్రశేఖర్‌లు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. విజయవాడ నుంచి ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. మృతుడి తల్లి శిరాళం చిన్నారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

# నెప్పల్లి వద్ద రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర సమీపంలో కంకిపాడు మండలంలోని నెప్పల్లి వద్ద శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కొమటిగుంటలాకు కు చెందిన సందోలు నరశింహులు, ఉయ్యూరు కు చెందిన పచ్చిగళ్ళ దానియేలు కలిసి బైక్ పై కంకిపాడు వైపుకు వస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని సీఐ మురళీ కృష్ణ, ఎస్ఐ సందీప్, అదనపు ఎస్ఐ తాతా చార్యులు పరిశీలించారు. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం

### - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందివ్వాలని అధికారులకు ఆదేశం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతినిధి** :కర్నూలు జిల్లా,ఎమ్మిగ నూరు మండలం కోటేకల్ రెండు కార్లు ఢీకొని జరిగిన ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారరం వ్యక్తం చేశారు. హృదయ విదారక ఘటనపై స్పందించిన సిఎం చంద్రబాబు మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసరమైన వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు,జిల్లా ఎస్పీ,రేంజి ఐజీలు హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్ళారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటక లోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు అధికారులు సిఎంకు తెలియచేశారు.

# ఆంధ్ర, కర్ణాటకలను కలిపేలా తుంగభద్ర పై వంతెన, బ్యారేజి నిర్మించేందుకు సహకరించండి

### - మంత్రి నిమ్మలతో కర్ణాటక మంత్రి బోసురాజు భేటీ



**విజయవాడ,నవంబరు 29,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,కర్ణాటకలను కలిపేలా తుంగభద్ర పై వంతెన,బ్యారేజి నిర్మించేందుకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కర్ణాటక కోరింది. ఈ మేరకు తుంగభద్రపై వంతెన,బ్యారేజి నిర్మాణం విషయమై బోసురాజు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ క్రమంలో ఆయన విజయవాడకు వచ్చి తనను కలిసినట్లు జలవనరుల శాఖ మం త్రి నిమ్మల రామానాయుడి తెలిపారు. ఆ రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి ఎస్ఎస్ బోసురాజు విజయవాడలో నిన్నజలవనరుల శాఖ మం త్రి నిమ్మల రామానాయుడితో భేటీ అయ్యామన్నారు. దీనిపై విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపైనే అమరావతికి వచ్చారు. కర్ణాటక లోని రాయచూర్ జిల్లా మాని వ తాలూకా చిక్కలపర్వి గ్రామం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం కుంబళనూరు వద్ద కలిసేలా ఈ కొత్త బ్యారేజి,వంతెన నిర్మిస్తామని, అనుమతించాలని ఆయన కోరారు. ఇక్కడ నీటి నిల్వ కూడా 0.35 టీఎంసీలు మాత్రమేనని,దాని వల్ల ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు ఎలాంటి అంతరాయం కల్గదని,రెండు రాష్ట్రాల మధ్య రవాణా మెరుగుపడుతుందని బోసురాజు వివరించారు. దీని నిర్మాణ వ్యయాన్ని తామే భరిస్తామని, అవసరమైతే ఆ బ్యారేజి నిర్వహణ కూడా ఆంధ్రప్రదేశ్‌కు అప్పగిస్తామని చెప్పారు. ఈ విషయంపై తాము ఇంకా అధ్యయనం చేయాల్సి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. కర్ణాటక ప్రతిపాదనను పరిశీలించి,వివరాలివ్వాలని అక్కడే జలవరనుల శాఖ అధికారులకు సూచించారు. అధికారుల అధ్యయనం తర్వాత స్థానిక ప్రజాప్రతినిథులు,అధికారులతో మాట్లాడి తదుపరి అభిప్రాయం తెలియచేస్తామని మంత్రి రామానాయుడు బోసురాజుకు చెప్పారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**రాపూరు (నెల్లూరు),నవంబరు29ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో ళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మి నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

### మన్యంలో మహిళపై అనుచితంగా ప్రవర్తించిన కేసులో గిరిజనశాఖ మంత్రి కుమారుడిని విచారించాలి : ఐద్వా

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యంలో ఒంటరి మహిళపై గిరిజనశాఖ మంత్రి పిఎ అనుచితంగా వ్యవహరించడం, దాడి చేయడం, లైంగికంగా వేధించడంపై ఆమె ఫిర్యాదు చేశారని, దీనిలో మంత్రి కుమారుడు పృథ్వీని కూడా విచారించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి, అఖిల భారత నాయకులు డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి పిఎపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌పి ప్రకటించారని, దీనిలో పృథ్వీని విచారించాలని కోరారు. పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి సంబంధించిన మంత్రి, పార్టీ నాయకులు పలుకుబడి కలిగిన నిందితులు ఈ కేసును ప్రభావితం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. బాధిత మహిళతో చేసిన వాట్సాప్ చాటింగ్‌లో ఆమెను లంగదీసుకోవడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ఒత్తిడి చేసి బెదిరించి కేసును రాజీపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల బాధిత మహిళపై అనుచిత ఒత్తిడి రాకుండా రక్షణ కల్పించాలని, ప్రధాన నిందితుడిగా ఉన్న పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సినీనటుడు శుభలేఖ సుధాకర్ భేటీ

## ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రముఖ సినీనటుడు శుభలేఖ సుధాకర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే నెల 15న రవీంద్రభారతి ఆవరణలో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. రవీంద్రభారతి ఆవ ష్కరణలో విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసిద్ధ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ తదితర భాషల్లో సుమారు 40 వేలకుపైగా పాటలు పాడి శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అంతేకాకుండా పలు తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి మెప్పించారు. సినిమాల్లోనే కాకుండా టీవీరంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది వంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీగాయకులను వెలుగులోకి తెచ్చారు. ఆయన 2020 సెప్టెంబరు 25న కన్నుమూశారు.

# 3.1 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), నవంబరు 29, ప్రభాతవార్త:** గంజాయి చాక్లెట్లను తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను ఎస్‌టీఎఫ్‌సీ టీమ్ చాకచక్యంగా పట్టుకున్నారు. ఒరిస్సా నుంచి తెలంగాణకు తరలించి భెల్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో స్థానికంగా అమ్మకాలు సాగిస్తున్న వారిపై ఎస్టీఎఫ్‌సీ టీమ్ దాడులు నిర్వహించారు.సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా ప్రాంతం నుంచి బిహెచ్‌ఈఎల్ ,చందానగర్‌కు వెళ్లే రహదారిలో ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయం గేటు వద్ద ఒక వ్యక్తి గంజాయి,గంజాయి చాక్లెట్లు అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్‌సీ టీమ్ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి దాడులు జరిపారు. ఈ దాడుల్లో దాదాపు 3.1కేజీల గంజాయి చాక్లెట్లు, 850గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో భాగంగా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న నరేంద్రకుమార్ పశెట్టిని పట్టుకున్నారు. కాగా నరేంద్రకుమార్ ఒరిస్సాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఒరిస్సా నుంచి గంజాయి చాక్లెట్లను తీసుకువచ్చి బిహెచ్‌ఈఎల్, చందానగర్ పరిసర ప్రాంతాలల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్‌సీ అధికారులు తెలిపారు. నిందితుడి నుంచి బైక్, సెల్‌ఫోన్, గంజాయి చాక్లెట్లను స్వాదీనం చేసుకుని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



# తెలంగాణ విజన్ డాక్యుమెంట్

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047 కసరత్తు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా 2047 అగ్రిచాప్టర్ నివేదిక ఉండాలన్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో వ్యవసాయరంగం సరిసమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. రైతు కేంద్రీకృత ప్రణాళికలు, రైతు ఆదాయం పెంపు, ఉత్పాదకతలో నాణ్యతా ప్రాముఖ్యత, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలను ప్రధానంగా చేర్చాలని సూచించారు. తెలంగాణలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ కార్యకలాపాలకు అపార అవకాశాలున్నాయని, వాటిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. పంటల ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యకరణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, నీటి వినియోగ సామర్థ్య పెంపు, ఆధునిక పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే రైతులు పండించే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ జోడించే అగ్రి-ప్రాసెసింగ్ వ్యవస్థలను విస్తృతంగా అభివృద్ధి చేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచస్థాయి విత్తనోత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గ్లోబల్ సీడ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, నాణ్యమైన విత్తన ఉత్పత్తులు, సర్టిఫికేషన్ వ్యవస్థలు, ఎగుమతి ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే హార్టికల్చర్ మెగా క్లస్టర్లు ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక ట్రేడింగ్ వింగ్‌ల ఏర్పాటు, డిజిటల్ వాటర్ ఇంటెలిజెన్స్ డేటా బేస్‌లు, బయో-ఇన్ఫర్మేటిక్స్ సెంటర్లు వంటి ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన వివరించారు.

# హైదరాబాద్ పోలీసు విభాగంలో సిఐటి పేరిట మరో దర్యాప్తు సంస్థ?

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో మరో దర్యాప్తు సంస్థ ఏర్పాటుకు సిటీ కొత్వాల్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్న ట్లు తెలిసింది. కీలక కేసులను విచారించడం తో పాటు ఇందులో దోషులుగా వున్న వారిపై వెంటనే ఛార్జిషీట్లు దాఖలు చేసి, త్వరితగతిన కోర్టుల్లో శిక్షలు పడేలా చేసేందుకు సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిఐటి)ను ఏర్పాటు చేసేందుకు సజ్జన్నార్ సంకల్పించినట్లు సమాచారం. సిటీ పోలీసు విభాగంలో ఇప్పటికే పోలీసు స్టేషన్లలో వుండే విచారణ విభాగాలతో పాటు సెంట్రల్ క్రైం స్టేషన్ (సిసిఎస్) సైబర్ నేరాలపై విచారించేందుకు ప్రత్యేకంగా సైబర్ విభాగం వుంది. దీంతో పాటు సిసిఎస్‌కు అనుబంధంగా గతంలో వున్న నార్కోటిక్ విభాగం పేరుమార్చి నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోగా కొత్తగా ఏర్పాటు చేశారు. ముఖ్యమైన కేసుల్లో శాంతి భద్రతల పోలీసులతో పాటు సిసిఎస్, సైబర్ క్రైం పోలీసులకు సహకరించేందుకు టాస్క్ ఫోర్స్ విభాగం కూడా వుంది. అయితే టాస్క్‌ఫోర్స్ విభాగానికి నేరగాళ్ల పట్టివేత, ప్రాథమిక విచారణ వరకే అధికారం వుంది. కేసుల నమోదు అంతా శాంతి భద్రతల పోలీసులతో పాటు సిసిఎస్, సైబర్ క్రైం పోలీసులకు మాత్రమే వుంది. అయితే అనేక సంచలన కేసులు ఏళ్ల తరబడి విచారణ లో వుండడంతో ఈ పరిస్థితిని నివారించేందుకు సిఐటి ఏర్పాటుకు సజ్జన్నార్ సంకల్పించినట్లు తెలిసింది. దేశంలో ఈ తరహా వ్యవస్థ ఇదే తొలిసారిగా చెబుతున్నారు. త్వరలోనే సిఐటి ఏర్పాటుకానుందని, దీనికి డిసిపి స్థాయి అధికారి పర్యవేక్షకుడుగా వుంటారని సమాచారం.

# నిబంధనలు పాటించని స్లీపర్‌కోచ్ బస్సులను పక్కన పెట్టండి

## రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేకచోట్ల స్లీపర్ కోచ్ బస్సులు ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రైవేటు బ స్సుల్లో భద్రతపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) అన్ని రాష్ట్రాలకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధం గా వున్న స్లీపర్ కోచ్ బస్సులను పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి శనివారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో వెంటనే చర్యలు చేబట్టాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశించింది. దూర ప్రాంతాలకు వెళ్లే అనేక మంది కొన్నేళ్లుగా రాత్రి వేళల్లో నిద్రపోయేందుకు వీలుగా స్లీపర్ బస్సుల్లో ప్రయాణిస్తుండడం తెలిసిందే. అయితే వీటిలో చాలా వరకు బస్సులు నిబంధనలకు విరుద్ధంగా వుండడం, కాంట్రాక్ట్ క్యారేజి బస్సులుగా అనుమతులు పొంది స్లీపర్ కోచ్‌లుగా మారుతుం డడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నపుడు మృతుల సంఖ్య భారీగా వుంటోంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళుతున్న వారు రాత్రి వేళల్లో గాఢ నిద్రలో వున్న సమయంలో ప్ర మాదాలు జరుగుతున్న వేళ తప్పించుకునేందుకు వీలులేకుండా మృత్యువాత పడుతున్నారు. దేశ వ్యాప్తంగా స్లీపర్ కోచ్ బస్సులు అనేకం ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో ప్రయాణీకులు దుర్మరణం చెందారు. గత అక్టోబర్ 24వ తేదీన కర్నూలు జిల్లాలో జరి గిన ఇలాంటి ప్రమాదంలో 19 మంది మరణించడం సంచలనం రేపింది. స్లీపర్ కోచ్ బస్సుల్లో ప్రమాదాలు జరగడానికి గల కారణాలపై నిపుణులు అనేకసార్లు నివేదికలు ఇచ్చారు. చాలా వరకు బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం, తనిఖీలు చేబట్టక పోవడం, అత్యవసర ద్వారాలను మూసి వేసి, వాటి దగ్గర సీట్లను ఏర్పాటు చేయడం వల్ల అగ్ని ప్రమాదం సంభవిస్తే మృతుల సంఖ్య భారీగా వుంటుందని నిపుణులు వెల్లడించిన అ ంశాలలో మొదటిది. దీంతో పాటు అగ్ని ప్రమాదాలను నియంత్రించే పరికరాలు చాలా బస్సుల్లో లేకపోవడం, ఇష్టానుసారం బస్సులను మార్పులు చేర్పులు చేస్తుండడం వంటివి అనేకం వున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో స్లీపర్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకుల్లో భయా ందోళన నెలకొంది. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలపై కొన్ని రోజులుగా రవాణా, పోలీసు విభాగాలు కఠిన చర్యలు తీసుకోసాగాయి. ఇదే విషయమై అందిన ఫిర్యాదులపై జాతీయ మానవ హక్కుల సంఘం విచారించి అన్ని రాష్ట్రాలకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.

### స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయంటే..?

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తిరుగుతున్న బస్సుల్లో 50 శాతం పైగా స్లీపర్ ఏసీ బస్సులే వున్నాయి. వీటి లోపలి భాగం అంతా ఇరుకుగా వుంటోం ది. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు బస్సులో వున్న ప్రయాణీకులు బయటకు వచ్చే అవకాశం తక్కువగా వుంటోంది. ప్రతీ బస్సులో కచ్చితంగా అగ్ని ప్రమాదాలను నివారించే రక్షణ వ్యవస్థ వుండాలి. ఇప్పుడు నడుస్తున్న బస్సుల్లో మెజారిటి వాటిలో ఈ వ్యవస్థ లేదు. ఇక ముందు ఇలా వుండడానికి వీల్లేదు. స్లీపర్ కోచ్ బస్సులు నడిపే ట్రావెల్స్ సంస్థలు బస్సుల కండీషన్‌పై ఇకముందు నిరంతరం తనిఖీలు చేబట్టాలి. అత్యవసర ద్వారం వున్నచోట్ల సీ ట్లను ఏర్పాటు చేయరాదు. అదనపు సీట్ల కోసం అత్యవసర ద్వారం వద్ద ఎలాంటి ఏర్పాటు చేయరాదు. ప్రమాదాలు జరిగినపుడు ఇవి ఆటంకంగా మారుతున్నాయి.

స్లీపర్ కోచ్ బస్సుల అడుగు భాగంలో సరకు రవాణాకు ఏర్పాట్లు వుంటాయి. ఇందులో చాలా సం దర్భాలలో మండె స్వభావం కలిగిన వస్తువుల తో పాటు సెల్‌ఫోన్లు వంటివి వుంటున్నాయి. ఏదైనా అనుకోనం ప్రమాదం జరిగితే దీని ప్రభావం బస్సులోని ప్రయాణీకులపై తీవ్రంగా చూపుతు న్నాయి, కర్నూలులో ఇదే తరహాలో బస్సు కింది భాగంలో సెల్‌ఫోన్లు భారీగా వుండడంతో మంటలకు అవన్నీ పేలిపోయి బస్సును మంటలు ఆవహించాయి. కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మరణించడానికి ఇది ఒక కారణంగా తేలింది.కాగా ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశాలను రాష్ట్రాలు ఏ మేరకు పాటిస్తాయనేది చూడాల్సి వుంది.

# టెట్‌కు 70,851 మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల దరఖాస్తులు

## శనివారం సాయంత్రం వరకు 2,26,956 దరఖాస్తులు

## డిసెంబరు 1 వరకు ఎడిట్ సౌకర్యం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి సైతం టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టెట్-2026కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయల నుంచి 70,851 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య డైరక్టర్, టెట్-2026 ఛైర్‌పర్సన్ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారంతో టెట్ దరఖాస్తు గడువు ముగిసింది. శనివారం రాత్రి 12 గంటల లోపు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకు 2,26,956 దరఖాస్తులు వచ్చినట్టు డైరక్టర్ తెలిపారు. అందులో పేపర్-1కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 26,788 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 55,133 దరఖాస్తులు కలిపి మొత్తం పేపర్-1కి 81,921 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-2కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 44,063 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 1,00,972 దరఖాస్తులతో కలిపి మొత్తంగా పేపర్-2కి 1,45,035 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-1, 2కి కలిపి 2,26,956 దరఖాస్తులు వచ్చాయి. టెట్-2026కి దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులో తప్పులు ఉంటే ఎడిట్ చేసుకోవడానికి డిసెంబర్ 1 వరకు ఎడిట్ సౌకర్యానికి అవకాశం కల్పించారు.

టెట్-2026 నోటిఫికేషన్ వెలువడిన మొదటి రోజు(నవంబర్14) నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. టెట్- 2026 పరీక్షలను జనవరి 3 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. టెట్-2026 ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్యలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలతోపాటు ఇతర ఏవైనా సందేహాలు, సమస్యల నివారణ కోసం అభ్యర్థులు 7093708883/ 7093708884/ 7093958881 / 7093468882/ 7032901383/ 9000756178 హెల్ప్‌లైన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.



మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

# 4 లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు

## మంత్రి వివేక్‌కు కార్మిక సంఘాల నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను అమలు చేయరాదని కోరుతూ పలు కార్మిక సంఘాల నేతలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంత్రిని కార్మిక సంఘాల నేతలు నాగన్నగౌడ్, ఎం.డి. యూసఫ్, రెబ్బా రామారావు, పాలడుగు భాస్కర్, జె.వెంకటేశ్, కె.సూర్యం, అనురాధ, భరత్ తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 29 చట్టాల స్థానంలో 4 కార్మిక వ్యతిరేక కోడ్‌లను తీసుకువచ్చి ఈ నెల 21వ తేదీ నుంచి అమలు చేస్తున్నామని ప్రకటించిందన్నారు. ఈ కోడ్‌లను కేంద్రం 2019, 2020 సంవత్సరాల్లోనే తెచ్చినప్పటికి దేశంలో కార్మికులు నిర్వహిస్తున్న పోరాటాలకు భయపడి అమలుచేయకుండా ఆపడం జరిగిందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాష్ట్రంలో ఈ 4 కోడ్‌లను అమలు చేయరాదని మంత్రిని వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డితో, కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి తగు నిర్ణయిం తీసు కుంటామని వారికి హామీ ఇచ్చారు.

# 4 నుంచి హైదరాబాద్‌లో అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశాలు

## ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బిఎస్ మూర్తి వెల్లడి

**హైదరాబాదర్ (నాంపల్లి), నవంబరు 29, ప్రభాతవార్త:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ (మెటలర్జీ మెటీరియల్స్ ఇంజనీరింగ్) ఐఐఎం, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ ఐఐటి, హైదరాబాద్, విశాఖపట్నం, పలోంచ, నాగపూర్‌లలోని ఐఐఎం చాప్టర్లు, మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాంగం ఐఐటి హైదరాబాద్ సహకారంతో ఐఐటి హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బి.ఎస్.మూర్తి తెలిపారు. ఈమేరకు శనివారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంస్థ ఉపాధ్యక్షుడు డా. ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి, డా. సంజయ్ కుమార్ ఝా, వి.విజయకుమార్ తదితర నిర్వాహక సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 4నుండి 6వ తేదీవరకు మూడురోజులపాటు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ 79వ సాంకేతిక సమావేశం (ఐఐఎం ఎటిఎం-2025), శక్తి పరివర్తన కోసం అధునాతన పదార్థాలు, క్లిష్టమైన ఖనిజాలపై అంతర్జాతీయ సమావేశం జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ సంధానంగా, దేశం పూర్తి స్వాలంబన దిశగా మన పరిశోధనలు ముందుకు సాగేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని మిధాని ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సంస్థ ఉపాధ్యక్షుడు డా.



అంతర్జాతీయ లోహ శాస్త్రవేత్తల సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణమూర్తి, సంజయ్‌కుమార్, విజయకుమార్, బి.ఎస్.మూర్తి తదితరులు

సమావేశంలో దేశవిదేశాల నుండి 1400 మంది ప్రతినిధులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ సాంకేతిక సమావేశంలో లోహశాస్త్రంలోని వివిధ విభాగాల గురించి కూలం కశంగా చర్చిస్తారని, ఆధునాతన లోహాలు, క్లిష్టమైన ఖనిజాల గురించి పరిశోధనారంగం ప్రముఖులు, శాస్త్ర వేత్తలు, విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు ఆత్మనిర్భర్ భారత్‌కు అను నారాయణమూర్తి వివరించారు. ఐఐఎం హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ సంజయ్‌కుమార్ ఝా హైదరాబాద్ నగరంలో లోహశాస్త్ర పరిశ్రమలకు, పరిశోధన సంస్థలకు పుట్టినిల్లుగా అభివర్ణించారు. ఈ మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో లోహశాస్త్ర రంగంలో విశేషమైన కృషిచేసిన శాస్త్రవేత్తలకు ప్రతిష్టాకరమైన పురస్కారాలను అందజేస్తామని కన్వీనర్ ఆచార్య భానుశంకరరావు తెలిపారు.

# బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా ఐఇఎల్‌టిఎస్‌కు ఉచిత శిక్షణ

## డిసెంబరు 1 నుంచి 21 వరకు దరఖాస్తుకు అవకాశం

## స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ బిసి స్టడీ సర్కిల్స్‌లో ఐఇఎల్‌టిఎస్‌కి ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్‌లోనూ ఉచిత శిక్షణా తరగతులను అందించనున్నట్టు తెలంగాణ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెయినింగ్ సెంటర్ డైరెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే వారికి అంతర్జాతీయ స్కాలర్‌షిప్‌లు పొందేలా బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణను ఇవ్వనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ, ఇతర విద్యార్థులకు విదేశాలలోని అత్యున్నత విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిం చేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్‌షిప్స్ పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, శిక్షణా కార్యక్రమాలను తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ వారు ప్రారంభించడం జరుగుతుందని డైరెక్టర్ పకటనలో తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్ నందు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలను, ఐఈఎల్‌టిఎస్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగు తుందని వెల్లడించారు. ఐఈఎల్‌టిఎస్ శిక్షణ తరగతులకు హాజరు కావడానికి ఆసక్తి వున్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫిషనల్, నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు డిసెంబర్ 1 నుంచి 21 వరకు టిజిబిసిస్టడీ సర్కిల్ వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 040-24071178 ఫోన్‌నంబర్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చని బీసీ స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో స్పష్టం చేశారు.

# ట్రేడింగ్ ఫ్రాడ్ వ్యవహారం.. ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక మందిని పెట్టుబడుల పేరిట మోస ం చేసి కోట్లాది రూపాయలను దండుకుని జ ల్సా చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై దేశంలోని పలు ప్రాంతాలలో 12 కేసులుండగా తెలంగాణలో రెండు కేసులున్నాయి. ముంబాయిలోని నవీ ముంబాయికి చెందిన రవి కుమార్ (38) ఓ రియల్టర్. ఇతని స్వస్థలం ఢిల్లీ. కొంతకాలంగా నవీ ముంబాయిలో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడు. ఇతని స్నేహితుడు నవీ ముంబాయికే చెందిన శివేంద్ర అశోక్ సింగ్ (32) కూడా సైబర్ నేరాలలో ఆరితేరాడు. మొదటి నేరగాడు నేరాలలో ఘనాపాటిగా వుంటే రెండవ వాడు మ్యూల్ ఖాతాలను సమకూర్చుకోవడంలో పేరొందాడు. అ మాయకులను అత్యాశపరులను ఒక పథకం ప్రకారం ఏమా రుస్తూ వారికి మాయమాటలు చెప్పి లక్షలాది రూపాయలను దండుకోవడం వీరి ప్రత్యేక త. ఇందు కోసం పెట్టుబడుల పేరిట వంచిస్తుంటారు. డబుల్, ట్రిబుల్ లాభాలు వస్తాయని నమ్మిస్తారు. ఈ క్రమంలో బాధితుల వర్చువల్ ఖాతా లలో లాభాలు కనిపించేలా చేస్తారు. ఇందులో కొంత మొత్తం విత్ డ్రా చేసుకునే అవకాశం ఇచ్చి మరింత లాగేస్తారు. హైదరాబాద్‌లో 53 ఏళ్ల ఓ వ్యక్తిని వీరిద్దరు ఇదే విధంగా బోల్తా కొట్టించి గత ఆగస్టు నెలలో 12.30 లక్షల రూపాయలను కాజేశారు. దీనిపై బాధితుడి నుంచి అందిన ఫిర్యా దుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరి వద్ద నుంచి నాలుగు ఫోన్లు, మూడు చెక్ బుక్కులను జప్తు చేశారు. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్ క్రైం డిసిపి అరవింద్ బాబు కోరారు.

# మరో రూ.6 వేల కోట్లకు బాండ్ల వేలం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో 6 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. ఈ నెల 25నే 5 వేల కోట్ల రూపాయలను బాండ్ల విక్రయం ద్వారా సేకరించిగా, తాజాగా మరో 6 వేల కోట్ల రూపాయలకు ఇండెంట్ పెట్టింది. గతంలో అధిక వడ్డీలకు తీసున్న రుణాలకు సంబంధించి కిస్తీలను చెల్లించడం భారంగా తయారయిన నేపథ్యంలో వాటిని తీర్చడానికి తక్కువవడ్డీలకు మళ్లీ రుణాలను తీసుకోవాల్సి వస్తోందని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

## ధర్నాలో పలువురు వక్తల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 29, ప్రభాతవార్త:** 42శాతం బీసీ రిజర్వేషన్ల హామీ అమలుకై తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జస్టిస్ చంద్రకుమార్, బీసీ జేఏసీ నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జకృష్ణలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సర్పంచ్ ఎన్నికలు ఆపి 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తమ స్వవర్గ ప్రయోజనాల పరిరక్షణకై రెండు సంవత్సరాలుగా రిజర్వేషన్లపై ఊరించి, నేడు కేంద్రం మీదకు, కోర్టుల మీదకు తోసి బీసీ వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఇండియా కూటమికి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ సమావేశాలలో లేవనెత్తే వారని, బీహార్ ఎన్నికలపై ఉన్న ఆసక్తి బీసీ రిజర్వేషన్లపై వారికి లేదని, అందుకే పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వే షన్ల ఊసే ఎత్తలేదని ఆరోపించారు. రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లు అమలవుతాయని, దీనికై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లి పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రంపై వత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలయ్యేవరకు తెలంగాణ ఉద్యమ తరహాలో కులాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ యాదవ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్‌కుమార్, సీనియర్ నేత ఏ.సంతోష్‌గౌడ్, బి.వై.శ్రీకాంత్, వేముల రామకృష్ణ, సర్దార్ పుట్టం పురుషోత్తం, నాగుల నగేష్, పద్మారావు, సత్య నారాయణ పటేల్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో అభివాదం చేస్తున్న బిసి నేతలు

## బిసి కమిషన్ సిఫార్సుల ప్రకారం

# స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్‌ల అమలులో అక్రమాలు, అవకతవకలు జరిగాయని బిసి కమిషన్ చేసిన సిఫార్సుల ప్రకారం ఎన్నికలను వాయిదా వేయాలని, జిఒ నం. 9 ప్రకా రం రిజర్వేషన్‌లు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసి నాయకులు, విద్యార్థులు శనివారం బషీర్‌బాగ్‌లో పెద్దఎత్తున బిసిల తిరుగుబాటు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన రాష్ట్ర బిసి జాక్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ప్రారంభమై బాబూజగ్జీవన్‌రామ్ విగ్ర హం వరకు కొనసాగింది. రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సాక్షాత్తు రాష్ట్ర బిసి కమిషన్ తప్పు పట్టినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లడం నియం తృత్వ పోకడ, ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనమని ఆరోపించారు. అలా కాకుండా మొండి వైఖరితో ఎన్నికలు నిర్వహించాలని చూస్తే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రుషి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలకు మేలు చేయాల్సిందిపోయి రహస్య ఏజెండాలతో కిడుచేసే పనులు చేపడుతున్నదని ఆరోపించారు.




## ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో

# బ్లూ కోల్ట్స్‌కు తొలి ఓటమి

### లెబనాన్ 2-0 తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో లెబనాన్ భారత్‌ను 2-0 తేడాతో ఓడించి బ్లూ కోల్ట్స్‌కు తొలి ఓటమిని ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని నిరీతి అరీనాలో జరిగిన గ్రూప్ డి మ్యాచ్‌లో లెబనాన్ చేతిలో ఓటమి చెందిన భారత్ ఎఎఫ్‌సి అండర్ 17 ఆసియా కప్ సౌదీ అరేబియా 2026 క్వాలిఫయర్స్‌లో తొలి ఓటమిని చవిచూసింది. ఆంటోయిన్ అస్సాఫ్ (26వ నిముషం) మరియు పాల్ మాకరోన్ (38) గోల్స్ చేయడంతో లెబనాన్ జట్టుకు అర్హత సాధించిన విజయం లభించింది. ఈ మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థిపై పరాజయం ఉన్నప్పటికీ అర్హత రేసులో సజీవంగా ఉంది. మూడు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో, బ్లూ కోల్ట్స్ ఆదివారం తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉన్న ఐఆర్ ఇరాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా పాలస్తీనాను 3-1 తేడాతో ఓడించిన ఇరాన్ ఏడు పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉంది. నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న లెబనాన్ పోటీ నుండి నిష్క్రమించింది. పాలస్తీనా, చైనీస్ తైపీ రెండూ నిష్క్రమించాయి. చైనీస్ తైపీపై 3-1 తేడాతో విజయం సాధించిన భారత్ ఉత్సాహంగా పోటీలోకి ప్రవేశించింది. కానీ లెబనాన్ ప్రారంభం నుండే నిరంతర ఒత్తిడిని ప్రయోగించింది 26వ నిమిషంలో ఆంథోనీ చాహిన్ బంతిని బాక్స్‌లోకి స్క్వేర్ చేయడంతో ఓపెనర్ వచ్చాడు. గున్లీబా వాంగ్ఖెరక్పామ్ ద్వారా భారత్ కొద్దిసేపు ప్రయత్నించినా లెబనీస్ గోల్ కీపర్ జాసన్ ఫినియానోస్ అడ్డుకోవడంతో ముగిసింది.




## మోడీ ఇంటర్నేషనల్ ఫైనల్లోకి

# ట్రీసా-గాయత్రి జోడీ

### ఉన్నతి, తన్వి ఓటమి

**న్యూఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ ఫైనల్లోకి ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ ప్రవేశించారు. మహిళల డబుల్స్ విభాగంలో భారత జంట మలేషియాకు చెందిన ఓంగ్ జిన్ యీ-కార్మెన్ టింగ్ లపై వరుస గేమ్‌లలో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం లక్నోలో జరిగిన సూపర్ 300 టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్స్ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జంట వరుసగా టైటిళ్ల కోసం ముందుకు సాగడానికి 21-11, 21-15 తేడాతో విజయం సాధించింది. ట్రీసా-గాయత్రి క్రమశిక్షణా ర్యాలీలు మరియు పదునైన ప్లేస్‌మెంట్‌తో ప్రారంభ ఆటను నియంత్రించారు. 8-7 నుండి 11-7తో ప్రవేశించింది. మలేషియన్లు వరుస అనవసర తప్పిదాలతో తడబడ్డారు. రెండవ ఆట మరింత పోటీగా సాగింది. ఆట మధ్య విరామంలో భారత జట్టు 11-10తో ఆధిక్యంలో ఉంది. తరువాత 17-14తో నిర్ణయాత్మక ఆధిపత్యాన్ని సంపాదించింది. మలేషియా తప్పిదం తర్వాత ఐదు మ్యాచ్ పాయింట్లు వచ్చాయి. ఇక భారత సింగిల్స్ సెమీఫైనల్లో ముగిసింది. ఉన్నతి హుడా టర్కీకి చెందిన నెస్లిహాన్ అరిన్ చేతిలో 15-21, 10-21 తేడాతో ఓడిపోగా, మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహారాకు షాకిచ్చిన తన్వి శర్మ జపాన్‌కు చెందిన హినా అకేచి చేతిలో 17-21, 16-21 తేడాతో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో హరిహరన్ అంశకరుణన్, ట్రీసా జోడీ 17-21, 19-21తో ఇండోనేషియాకు చెందిన డెజాన్ ఫెర్డినన్స్యాబెర్నాడిన్ అనింద్య వర్దనా చేతిలో ఓడి నిష్క్రమించారు.

## ప్రపంచ ఛాంపియన్..

# ఆర్చర్ అదితికి టైటిల్




**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్ ఆర్చర్ అదితి స్వామి టైటిల్ గెలుచుకుంది. అలాగే ఈతగాడు శ్రీహరి నటరాజ్ తొమ్మిది స్వర్ణాలతో ముగించాడు. ప్రపంచ ఛాంపియన్ ఆర్చర్ అదితి గోపీచంద్ స్వామి, ఈతగాడు శ్రీహరి నటరాజ్ అందరి దృష్టిని ఆకర్షించారు, యువ ఆర్చర్ పోటీలో తన మొదటి స్వర్ణాన్ని సాధించగా, శ్రీహరి ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్ రాజస్థాన్ 2025 పోటీల ఐదవ రోజు తన తొమ్మిదో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక ఆర్చరీ రేంజ్‌లో జరిగిన కాంపౌండ్ మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో శివాజీ విశ్వవిద్యాలయ ఆర్చర్ స్వర్ణం సాధించడంతో, ఖేలో ఇండియా పోటీలలో అదితి తన అజేయ పరుగును కొనసాగించింది. తాను పాల్గొన్న అన్ని ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లోనూ బంగారు పతకాలు సాధించిన 19 ఏళ్ల అదితి, మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో స్వర్ణం సాధిం చడం ద్వారా ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో అద్భుతమైన అరంగేట్రం చేసింది. వ్యక్తిగత ఫైనల్‌లో, అదితి 147-143 తేడాతో లవ్లీప్రొఫెషనల్ వర్సిటీకిచెందిన తనిపర్తి చికితను ఓడించి పోడియంను అగ్రస్థానంలో నిలిపింది.ఎస్ ఎంఎస్ స్విమ్మింగ్ పూల్‌లో చివరి రోజు ఒలింపియన్ శ్రీహరి స్టార్‌గా నిలిచాడు, 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో 52.30 సెకన్లు మరియు 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ (26.53 సెకన్లు) తో స్వర్ణం గెలుచుకున్నాడు, తరువాత 400 మీటర్ల మెడ్లీ మిక్స్‌డ్ రిలేలో తన సహచరులతో కలిసి తొమ్మిది స్వర్ణాలు, 2 రజత పతకాలతో క్రీడలను ముగించాడు.






# నేడు సౌతాఫ్రికాతో భారత్ వన్డే

### ప్రతీకారం తీర్చుకునేనా?

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్ ఓటమి తర్వాత, ఈ నెల 30 నుండి నుండి ప్రారంభమయ్యేవన్డే (ఒడిఐ) సిరీస్‌లో ప్రతీకారం తీర్చుకోవడానికి టీం ఇండియా ఇప్పుడు సిద్ధమైంది. పాతిక సంవత్సరాల తర్వాత భారత్‌లోటెస్ట్ సిరీస్‌ను గెలుచుకున్న దక్షిణాఫ్రికా ఈ వన్డే లో కూడా తన ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఎదురుచూస్తోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా దారుణమైన ఓటమిని చవిచూసింది. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా భారత జట్టును 30 పరుగుల తేడాతో ఓడించింది. ఇప్పుడు గౌహతిలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌ను కూడా దక్షిణాఫ్రికా గెలుచుకుంది. దీంతో భారత గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా జట్టు ఇప్పుడువన్డే సిరీస్‌పై దృష్టిసారించింది. ఇదిలా ఉండగా, స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన టీంఇండియా వన్డే సిరీస్‌ను గెలుచుకుని టెస్ట్ సిరీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. ఈ జట్టుకు కెఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు, రిషబ్ పంత్ వికెట్‌కీపర్‌గా చేరతాడు. సీనియర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, తిలక్ వర్మలతో కలిసి తిరిగి జట్టులోకి వస్తున్నారు. ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా కూడా ఉన్నారు, కుల్దీప్ యాదవ్ స్పిన్ దాడికి నాయకత్వం వహిస్తాడు. ఫాస్ట్ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా పేస్ బౌలర్లను జోడించగా, ధ్రువ్ జురెల్ బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఉన్నారు. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివరకు భారత్, దక్షిణాఫ్రికా మధ్య 94 వన్డేలు జరిగాయి. వీటిలో టీం ఇండియా 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, దక్షిణాఫ్రికా 51 వన్డేల్లో విజయం సాధించింది. మిగిలిన మూడు మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. ఇక తాజాగా సౌతాఫ్రికా, భారత్ మధ్య జరిగే మొదటి వన్డే ఈ నె 30న రాంచీ లోనూ, రెండవ వన్డే డిసెంబరు 3న రాయ్‌పూర్ లోనూ, మూడో వన్డే డిసెంబరు 6న విశాఖపట్నంలో జరగనున్నాయి.

## సుల్తాన్ అజ్లాన్ షా కప్..

# ఫైనల్‌కు భారత్

### 14-3తో కెనడా చిత్తు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ ఫైనల్‌కు చేరుకుని కెనడాను 14-3 తేడాతో భారత్ ఓడించింది. కెనడాపై ఆధిపత్య దూకుడు ప్రదర్శన ఇచ్చిన భారత్‌పూల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం ఇపోలో కెనడాపై ఘన విజయం సాధించి భారత పురుషుల హాకీ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఈ ఫలితంతో భారత్ పూల్ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఆట ప్రారంభం నుంచి 4 నిమిషంలోనే నీలకంఠ శర్మ ద్వారా భారత్ గోల్ చేయగా, 6 నిమిషాల తర్వాత రాజిందర్ సింగ్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 11వ నిమిషంలో బ్రెండన్ గురాలియుక్ పెనాల్టీ కార్నర్ ద్వారా కెనడా గోల్ చేసింది. భారత్ జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్ వరుసగా గోల్స్ చేసి మొదటి క్వార్టర్‌ను 4-1 ఆధిక్యంతో ముగించారు. 24వ నిమిషంలో రాజిందర్ తన రెండవ గోల్‌ను జోడించాడు. ఆ తర్వాత దిల్‌ప్రీత్ సింగ్, జుగ్‌రాజ్ గోల్స్ చేశారు. వారు హాఫ్ టైం ముందు ఆధిక్యాన్ని 7-1కి పెంచారు. కెనడా వ్యూహాత్మక సర్దుబాట్లు చేసుకుని (35) పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. దానిని మాథ్యూ సర్మెంటో గోల్‌గా మార్చాడు. జుగ్‌రాజ్ (39) తన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. సెల్వం కార్తీ నాలుగు నిమిషాల తర్వాత మరో గోల్ జోడించి ఆధిక్యాన్ని 9-2కి పెంచాడు. చివరి క్వార్టర్‌లో వరుసగా గోల్స్ వచ్చాయి. 46వనిమిషంలో రోహిదాస్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చగా, ఆ తర్వాత జుగ్‌రాజ్ తన నాలుగో స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. భారతదేశం మ్యాచ్‌ను అద్భుతంగా ముగించింది. 56వ నిమిషంలో సంజయ్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చగా, చివరి క్షణాల్లో అభిషేక్ రెండు గోల్స్ చేసి సమగ్ర విజయాన్ని నమోదు చేశాడు.

# నింగిని తాకుతున్న పసిడి వెండి ధరలు



**ముంబయి, నవంబరు 29:** బంగారం, వెండి ధరలు పగ్గాలు లేకుండా పెరిగిపోతున్నాయి. ఈరోజు పసిడి, వెండి ధరలు ఊహించని రీతిలో పెరిగిపోయి ఆల్‌టైమ్ గరిష్ఠాలకు చేరువయ్యాయి. ఈ ధరల పెరుగుదలతో సామాన్యులకు బంగారం, వెండి మరింత భారంగా మారనుంది. అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లు సవరిస్తుందన్న అంచనాలు పెరగడంతో ఆ ప్రభావం పసిడి, వెండి మార్కెట్లపై భారీ స్థాయిలో చూపించింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఈ ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,360 పెరిగింది. దీంతో దాని ధర రూ.1,29,820కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1,250 పెరిగి, దాని తుది ధర రూ.1,19,000గా నమోదైంది. బంగారం ధరలను మించి వెండి ధర కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో కిలో వెండిపై ఒక్కరోజే ఏకంగా రూ.9,000 పెరిగింది. ఈ భారీ పెరుగుదలతో కిలో వెండి ధర రూ.1.92 లక్షలకు చేరింది. ప్రస్తుత ధరల సరళిని బట్టి చూస్తే, త్వరలోనే కిలో వెండి ధర రూ.2 లక్షల మార్కును కూడా దాటే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పండుగలు, శుభకార్యాలకు కొనుగోళ్లు చేయాలనుకునే మధ్యతరగతి వర్గాల్లో ఈ పరిణామం ఆందోళన కలిగిస్తోంది. గడిచిన వారం రోజుల్లో 24 క్యారట్స్ 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1324 పెరిగింది. దాంతో శనివారం 10 గ్రాముల 24 క్యారట్ బంగారం రేటు రూ.1,30లక్షలకి చేరింది. సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,25,342 గా ఉన్న బంగారం ధర, శనివారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,26,666కి పెరిగింది. ది ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోషియేషన్ నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే నెల జరిగే సమావేశంలో వడ్డీ రేట్లలో కోత విధించనుందనే అంచనాల నేపథ్యంలో బంగారం ధరలు బాగా పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. డిసెంబర్ ద్రవ్యపరపతి సమీక్షలో అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 350 నుంచి 375 బేసిస్ పాయింట్ల కోత విధించనున్నట్లు తెలిపింది.



## కమ్యూనికేషన్‌యాప్స్‌కు ఇక సిమ్‌బైండింగ్

# తప్పనిసరి!


**న్యూఢిల్లీ, నవంబరు 29:** వాట్సాప్; టెలిగ్రామ్, అరట్టై వంటి కమ్యూనికేషన్‌యాప్‌లు వినియోగించాలంటే ఆఫోన్‌లో ఉన్న సిమ్ తప్పనిసరి అని కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. సిమ్ బైండింగ్ తప్పనిసరి అని వెల్లడించింది. డాట్ సూచనల ప్రకారం టెలికమ్యూనికేషన్ సైబర్‌సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగాయాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలు అందించే యాప్ సర్వీసులు తాజాగా విడుదలచేసిన డాట్ ఆదేశాలు పాటించాలనిసూచించింది. 90 రోజుల్లోపు ఈ నిబంధనలు అమలుచేయాలని వెల్లడించింది. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలికమ్యూనికేషన్ ఐడెంటిఫైయర్ యూజర్ ఎంటిటీస్ (టిఐయుఇస్)గా చెపుతుంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే ఖాతా రిజిస్టరుచేసారో, ఆ సిమ్ మాత్రమే ఆఫోన్‌లో ఉంటేనే యాప్‌పనిచేస్తుంది. సిమ్ తీసేసినత లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమేటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళయూజర్ వెబ్‌బ్రౌజర్‌లో ఈ సేవలు ఉపయోగిస్తే ఈ ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరుగంటలకు లాగౌట్ కావాలి. మళ్లీసేవలు పొందాలంటేక్యూఆర్ కోడ్‌ద్వారా లాగిన్ కావాలిస ఉంటుంది. కమ్యూనికేషన్స్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్‌కార్డుతో అనుసంధానం అయ్యేలా అమలుచేయడమే ఈ నిబంధన లక్ష్యమని డాట్ వెల్లడించింది. ఇప్పటివరకూ యాప్ ఇన్‌స్టలేషన్‌లోనే సిమ్‌కార్డు ధృవీకరిస్తున్నారు. ఆ డివైజ్‌నుంచి సిమ్‌కార్డు తీసివేసినా,డీయాక్టివేట్‌చేసినా సేవలు కొనసాగుతున్నాయి. ఇతరదేశాల్లో ఉండే సైబర్‌నేరగాళ్లు ఈ యాప్స్ వినియోగించడం సాధ్యం అవుతోంది. సిమ్‌బైండింగ్ నబంధనలవల్ల మోసపూరిత లావాదేవీలు తగ్గుతాయని సైబర్ నిపుణులు చెపుతున్నారు. వీటిని వాట్సాప్, టెలిగ్రామ్‌వ ంటిసంస్థలు ఎలా అమలుచేస్తాయో చూడాలి.

## ఒకటోతేదీ నుంచి అమలులోకి వస్తున్న

# కొత్త నిబంధనలు..




**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రతినెలా ముగుస్తుందనేసరికి ప్రభుత్వపరంగా వచ్చేమార్పులు దర్శనమిస్తాయి. నవంబరు నెలాఖరుతో అనేక ముఖ్యమైన పనులకు గడువులు కూడా సమీపిస్తున్నాయి. 30వ తేదీ లోపే వాటినిపూర్తి చేయడం చాలా ముఖ్యం. కొత్త నెల ప్రారంభం కాగానే నియమ నిబంధనలు మారుతూ ఉంటాయి. డిసెంబర్ 1 నుంచి అమలులోకి వచ్చే ఆర్థిక నిబంధనల ప్రధాన మార్పులు కూడా ఉన్నాయి. నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్)లోకి మారేందుకు గడువు ఆదివారంతోముగియనుంది. ఈ గడువును మొదట సెప్టెంబర్ 30గా నిర్ణయించారు. కానీ తరువాత నవంబర్ 30 వరకు పొడిగించారు. గడువు తేదీలోపే ఏ స్కీమ్‌లో చేరాలనుకుంటున్నామో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇంకో ఒక రోజే గడువు ఉంది. జాతీయ పెన్షన్ వ్యవస్థ నుండి మారాలనుకునే వారు సీఆర్‌ఏ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేయాలి. లేదా గడువుకు ముందే సంబంధిత నోడల్ అధికారులకు అవసరమైన పత్రాలను సమర్పించాలి. పెన్షనర్లందరూ ఈనెల 30వ తేదీలోపు తమ వార్షిక లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి. పెన్షనర్ బతికే ఉన్నారో లేదో ప్రభుత్వం ధృవీకరించుకునేందుకు ఈ సర్టిఫికేట్ వీలు కల్పిస్తుంది. చాలా మంది ఇప్పుడు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఉపయోగిస్తున్నారు. దీనిని బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా కూడా సమర్పించవచ్చు. సకాలంలో ధృవీకరణ పత్రం సమర్పించకపోతే మళ్లీ సర్టిఫికేట్ సమర్పించే వరకు పెన్షన్ నిలిచిపోతుంది. నవంబర్ 30 తేదీ నాటికి పన్ను చెల్లింపుదారులు టీడీఎస్ వివరాలను దాఖలు చేయాలి. ఇందులో అక్టోబర్‌లో చేసినఐటీఆర్ స్టేట్‌మెంట్‌లు,సెక్షన్ 194ఐఏ, సెక్షన్ 194ఐబి, సెక్షన్ 194ఎం, సెక్షన్ 194ఎస్‌వంటివి ఇందులో ఉన్నాయి. సెక్షన్ 92ఇ కింద ట్రాన్స్‌ఫర్ ధరల రిపోర్టులను దాఖలు చేయాల్సిన కంపెనీలు కూడా నవంబర్ 30వ తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. నవంబర్ 30వ తేదీ నాటికి ఫారమ్ 3దినితితిను సమర్పించాలి. ఈ గడువులను దాటితే ఆదాయపు పన్ను శాఖ నుండి జరిమానాలు లేదానోటీసులు రావచ్చు.ఇక వచ్చేనెలలో చమురు కంపెనీలు కొత్త ఎల్పీజీ సిలిండర్ ధరలను విడుదల చేస్తాయి. ఇంటర్నేషనల్ మార్కెట్ డాలర్ రేట్ల ఆధారంగా ధరలు నెలవారీగా సవరిస్తారు. గత ఏడాదిలో కమర్షియల్ సిలిండర్ ధరలు కొద్దిగా తగ్గాయి. డిసెంబర్ 1న దేశీయ గ్యాస్ చౌకగా మారుతుందా లేదా ఖరీదైనదిగా మారుతుందా అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రతి నెలా మొదటి తేదీన ఎటిఎఫ్ (ఏవియేషన్ టర్బైన్ ఇంధనం) ధర కూడా సవరిస్తుంటుంది. అలానే వచ్చే నెలలో కూడా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు మారుతాయి. ఈ ఇంధన ధరల పెంపు లేదా తగ్గింపు విమానయాన సంస్థల ఖర్చులపై ప్రభావితం చేస్తుంది. దాంతో విమాన ఛార్జీలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. ఇది చౌకగా మారితే ప్రయాణికులకు కొంత ఉపశమనం లభించవచ్చు.




వాణిజ్యం

# మీషో సహా మార్కెట్లకు వస్తున్న 11 ఐపిఒలు!

**న్యూఢిల్లీ,నవంబరు 29:** ప్రైమరీ మార్కెట్‌లో డిసెంబరు తొలి వారంలోనే భారీ సంఖ్యలో ఐపిఒలు సందడిచేయనున్నాయి. మీషో, ఎక్వాస్, విద్యావైర్స్ వంటి మూడు మెయిన్‌బోర్డు ఊపిఒలుతోపాటు మొత్తం 11 కంపెనీలు ఇష్యూకు వస్తున్నాయి. వీటిలో మీషో అత్యధికంగా రూ.5421 కోట్లు సమీకరించనున్నది. ఇవికాకుండా ఎస్‌ఎంఇ కేటగిరీలో ఆరుసంస్థలు లిస్టింగ్‌కు రానున్నాయి. మీషో ఐపిఒ ప్రముఖ ఈకామర్స్‌సంస్థ మీషో పబ్లిక్ ఇష్యూ వచ్చేనెల 3న ప్రారంభం అయి ఐదున ముగిస్తారు. 12న షేర్లు లిస్ట్ అవుతాయి. ధరలను రూ.105 నుంచి 111 గా నిర్ణయించింది. ఒక్కోలాట్‌సైజ్ 135 షేర్లు. ఐపిఒలో భాగంగా రూ.4250 కోట్లు విలువైన షేర్లు కంపెనీ తాజా ఇష్యూతో జారీచేస్తుంటే రూ.1171 కోట్లు విలువైన 10.55 కోట్లషేర్లు ఆఫర్‌ఫర్‌సేల్‌లో విక్రయిస్తారు. ఏక్వస్ ఐపిఒలో తొలి ఆఫర్ మూడున ప్రారంభించి ఐదున ముగుస్తుంది. ఐపిఒలో రూ.670 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్‌ఫర్‌సేల్‌లో 2.03 కోట్లషేర్లను విక్రయిస్తుంది. ధరల శ్రేణి రూ.118 నుంచి రూ.124వరకూ ప్రకటించింది. విద్యావైర్స్ సంస్థ రూ.300 కోట్లు సమీకరిస్తోంది. వచ్చేనెల మూడునుంచి ప్రారంభం అయి ఐదుతో ముగుస్తుంద.ఇ ధరలు రూ.48నుంచి 52గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లకు లాట్‌సైజు 288గా నిర్ణయించారు. ఇక ఎస్‌ఎంఇ కేటగిరీలో ఆస్ట్రాన్ మల్టీగ్రెయిన్, ఇన్‌విక్టా డయోగ్నోస్టిక్స్, స్పెబ్ అడ్హెసివ్; క్లియర్ సెక్యూర్డ్ సర్వీసెస్; రావెల్‌కేర్, హెల్లోజీ హాలిడేస్, నియోకెమ్ బయో సొల్యూషన్స్, లగ్జరీ టైమ్స్‌సంస్థలు ఐపిఒలతో మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఐపిఒల్లో కొనుగోళ్లు ఒకటిన ప్రారంభించి మూడున ముగించనున్నారు. ఇదే కేటగిరీలో ఎస్‌ఎస్‌ఎండి ఆగ్రోటెక్ రెండోతేదీ, మదర్ న్యూట్రిఫుడ్స్, కెకెసిల్క్ మిల్స్ మూడోతేదీ, ఎగ్జాటో టెక్నాలజీస్, లాజిసియల్‌సొల్యూషన్స్,పర్పుల్‌వేవ్ ఇన్ఫోకామ్ వచ్చేనెల ఐదు తేదీల్లో పబ్లిక్ ఇష్యూలు వస్తున్నాయి. బిఎస్‌ఇ, ఎస్‌ఎంఇ ఎక్ఛేంజిలో వచ్చేవారి లిస్ట్ అవుతాయి.




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై ఆర్బీఐ రూ.91 లక్షల జరిమానా

**ముంబయి, నవంబరు 29:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తీవ్రస్థాయిలో చర్యలు తీసుకుంది. ఏకంగా రూ. 91 లక్షల జరిమానా విధించింది. బ్యాంకులో అనేక నియంత్రణ, చట్టబద్ధమైన నియమాల ఉల్లంఘన కారణంగా ఆర్బీఐ ఈ జరిమానా విధించింది. నో యువర్ కస్టమర్ (కెవైసి), అడ్వాన్సులపై వడ్డీ రేటు, అవుట్‌సోర్సింగ్ మార్గదర్శకాల వంటి ముఖ్యమైన ప్రక్రియలలో లోపాలు గుర్తించినట్లు ఆర్బీఐ చెబుతోంది. వడ్డీ రేటు మార్గదర్శకాలను పాటించడంలో బ్యాంక్ విఫలమైనందుకు, ఆర్థిక సేవల అవుట్‌సోర్సింగ్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్ నియమాలు, కెవైసి సమ్మతి కోసం ఈ జరిమానా విధించినట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ జరిమానా తన కస్టమర్ సేవలపై ప్రభావం చూపదని బ్యాంక్ పేర్కొంది. ఆర్బీఐ ప్రకారం, చాలా సందర్భాలలో బ్యాంకులో కెవైసి పనిని అవుట్‌సోర్స్ చేశారు. నిబంధనల ప్రకారం కెవైసివంటి సున్నితమైన, కీలకమైన పనులకు బ్యాంకు అంతిమ బాధ్యతను కలిగి ఉంటుంది. కానీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దానిని బయటి ఏజెంట్లకు అవుట్‌సోర్స్ చేసింది. ఆర్బీఐ చట్టబద్ధమైన పర్యవేక్షణ మూల్యాంకన తనిఖీ తర్వాత తీసుంది. అంతేకాకుండా,ఆర్బీఐ దర్యాప్తులో బ్యాంక్ ఒకే రుణ వర్గంలో బహుళ ప్రమాణాలను వర్తింపజేసిందని, ఇది నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించిందని వెల్లడైంది. వారాంతంలో హెచ్‌డిఎఫ్‌షి బ్యాంక్ షేర్లు 0.28శాతం తగ్గి 1,006.70 వద్ద ముగిశాయి. గత సంవత్సరంలో, ఈ స్టాక్ 12.28శాతం లాభపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole › 523001, ph: 2312451, Fax: 08592›236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/3